తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
RNI NO.TELTEL / 2013 /50370
ఆదివారం 09.11.2025 | సంపుటి :12 సంచిక : 109 | పేజీలు :12 వెల : రూ. 4/-
హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV

## జూబ్లీహిల్స్‌లో 144 సెక్షన్

**నియోజకవర్గవ్యాప్తంగా అమల్లోకి..**

- పోలింగ్, కౌంటింగ్ రోజుల్లో నిర్దేశించిన సమయాల్లో మద్యం దుకాణాలు, హెూటళ్లు, రెస్టారెంట్‌లు, క్లబ్బులు మూసివేయాలి
- హైదరాబాద్ సీపీ సజ్జనార్ కీలక ఆదేశాలు



హైదరాబాద్(జనంసాక్షి): జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ దృష్ట్యా హైదరాబాద్ సీపీ సజ్జనార్ కీలక ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గం పరిధిలో 9వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి పోలింగ్ జరగనున్న 11వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు, తిరిగి ఓట్ల లెక్కింపు జరిగే 14న ఉదయం 6 గంటల నుంచి 15 సాయంత్రం 6 గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయన్నారు. నిర్దేశించిన సమయాల్లో మద్యం దుకాణాలన్నీ మూసి వేయాలని, హెూటళ్లు, రెస్టారెంట్‌లు, క్లబ్బు లు మూసివేయాలని శాంతిభద్రతల నేపథ్యంలో నియోజకవర్గం వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల కు 200 మీటర్ల పరిధిలో ఐదుగురు, అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషేధమన్నారు. ఓట్ల లెక్కింపు రోజున రహదారులు, జనావాసాల్లో టపా సులు పేల్చడం నిషేధమని, ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు.




# బీజేపీ గుప్పిట్లో ఈసీ

**దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఎన్డీయే ఖూనీ చేస్తోంది**

**వోట్‌చోరీ పై రాహుల్ గాంధీ ఎనలేని పోరాటం**

- ఇందుకోసం కాంగ్రెస్ చేపట్టిన సంతకాల సేకరణకు 5కోట్ల మందికిపైగా మద్దతు
- బీజేపీ చెప్పు చేతుల్లో ఈసీ
- ఎలక్షన్ కమిషన్ ఏకపక్షంగా వ్యవహరించడం దారుణం
- ఇందిరా గాంధీ ఏనాడు అవకతవకలకు పాల్పడలేదు
- ఓటు హక్కు కాలరాసే హక్కు ఎవరికి లేదు
- బీజేపీ అవకతవకలను కాంగ్రెస్ ఆధారాలతో నిరూపిస్తోంది
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
- స్వతంత్ర సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోంది :మీనాక్షి నటరాజన్

హైదరాబాద్(జనంసాక్షి): దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బ తీసే విధంగా భారతీయ జనతా పార్టీ అవకతవకలకు పాల్పడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. గాంధీ భవన్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఓటు చోరీలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతరం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పోరాటంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి ఇప్పటివరకు 5 కోట్ల మందికిపైగా ప్రజలు మద్దతు తెలిపారని వెల్లడించారు. లోక్‌సభతో పాటు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీ జేపీ చేసిన అవకతవకలను కాంగ్రెస్ పార్టీ ఆధారాలతో సహా నిరూపిస్తోందని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. కర్ణాటకలోని మహదేవ్‌పుర నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో జరిగిన భారీ తప్పిదాలు, బీజేపీ చేసిన మోసాలను రాహుల్ గాంధీ ఆధారాలతో సహా బయటపెట్టినా ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీజేపీ చేసిన కుట్రలను రాహుల్ గాంధీ స్పష్టమైన రుజువులతో నిరూపించారని ప్రస్తావించారు. హర్యానాలో

మిగతా 2లో..

## సీఎం రేవంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

- బర్త్‌డే విషెస్ తెలిపిన ప్రధాని మోదీ
- రాజకీయనేతలు, సినీ, క్రీడా ప్రముఖుల శుభాకాంక్షలు



న్యూఢిల్లీ(జనంసాక్షి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు 56వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు చెబుతున్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ .. తెలంగాణ సీఎం కు బర్త్ డే శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ ఆయు ఆరోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుతూ ట్వీట్ చేశారు. అటు రేవంత్ రెడ్డి రాజకీయ గురువు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు రేవంత్ రెడ్డికి ఎక్స్ వేదికగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అటు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఏపీ మంత్రి నారా లోకేష్ బర్త్ డే విషెస్ తెలియజేసారు. అటు సినీ రంగం నుంచి మాజీ కేంద్ర మంత్రి మెగాస్టార్ చిరంజీవి రేవంత్ రెడ్డికి బర్త్ డే విషెస్ తెలి పారు. అటు సినీ రంగం నుంచి గతంలో లాగా ఎవరు బర్త్ డే విషెస్ ఇప్పటి వరకు చెప్పలేదు. తర్వాత చెబుతారా అనేది చూడాలి. అటు రేవంత్ మంత్రివర్గ సహచరులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అటు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ .. రేవంత్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతారా లేదా అనేది చూడాలి. రేవంత్ రెడ్డి 1969 నవంబర్ 8 ఉమ్మడి పాలమూరు జిల్లాలో జన్మించారు. మహబూబ్ నగర్ వంగూరు మండలం కొండారెడ్డిపల్లి రేవంత్ రెడ్డి స్వగ్రామం.ఎనుముల రేవంత్ రెడ్డి కుటుంబం చాలా పెద్దది. రేవంత్‌కు ఏడుగురు సోదరులు,

మిగతా 2లో..

## ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- సమాజంలోని అన్ని వర్గాల ప్రజలని అభివృద్ధిలోకి తీసుకురావడం కోసం పనిచేస్తోంది
- నవీన్‌యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపిద్దాం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

వార్త 12 లో





## మొదలైన చలి

- రాష్ట్రంలో తగ్గుతున్న ఉష్ణోగ్రతలు
- ఆదిలాబాద్‌లో కనిష్టంగా నమోదు

## మాలీలో ఐదుగురు భారతీయుల కిడ్నాప్

**ఆల్‌ఖైదా అనుబంధ సంస్థ దుశ్చర్య!**

బమకో(జనంసాక్షి):ఆఫ్రికాదేశం మాలీలో ఐదుగురు భారతీయులను ఉగ్రమూకలు కిడ్నాప్ చేశాయి. ఇది అల్‌ఖైదా ఉగ్రవాద సంస్థకు అనుబంధంగా ఉన్న మూకల పనేనని అక్కడి వార్తలు చెబుతున్నాయి. స్థానికంగా ఎలక్ట్రిఫికేషన్ ప్రాజెక్టు

మిగతా 2లో..



## న్యూస్‌పేపర్‌లో చిన్నారులకు మధ్యాహ్న భోజనం పెడతారా?

- పిల్లలపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంది
- కానీ, వారికి కనీస గౌరవం దక్కడం లేదు:రాహుల్

న్యూఢిల్లీ(జనంసాక్షి):మధ్యప్రదేశ్‌లో కొంతమంది చిన్నారులకు న్యూస్‌పేపర్‌లో మధ్యాహ్న భోజనం వడ్డించినట్లు కనిపిస్తున్న దృశ్యాలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. ఇది చూసి తన హృదయం తల్లడిల్లిందన్నారు. ఇంత దయనీయ స్థితిలో దేశ భవిష్యత్తును తీర్చిదిద్దు తున్నందుకు అధికార నేతలు సిగ్గుపడాలని

మిగతా 2లో..

## రాష్ట్రంలో రహదారుల నిర్మాణానికి రూ.60,799 వేల కోట్లు

**రూ.10,400 కోట్లతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని 8 లైన్లకు విస్తరణ**

**తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా రికార్డు స్థాయిలో నిధులు కేటాయింపు**

- ప్రతిపాదనలో మరో రూ. 28 వేల కోట్లు విలువచేసే పనులు
- రహదారుల నిర్మాణంతో బహుళ జాతి సంస్థలకు కేంద్రంగా తెలంగాణ రాష్ట్రం మారబోతోంది
- లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షలాదిమంది యువతకు ఉపాధి
- సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టికి ధన్యవాదాలు
- రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం, జిడిపి పెరుగుదల లక్ష్యంగా, ప్రధానంగా మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి రాష్ట్ర చరిత్రలోనే కనీ విని ఎరగని రీతిలో ఒకేసారి60,799 వేల కోట్లతో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం చేపడుతున్నట్టు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. వీటితోపాటు మరో 28 వేల కోట్ల తో చేపట్టనున్న మన్ననూరు నుంచి శ్రీ శ్రీశైలం వరకు, ఫ్యూచర్ సిటీ నుంచి బందరు పోర్ట్ వరకు చేపట్టనున్న గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు ప్రతిపాదనలో ఉన్నాయని తెలిపారు. శనివారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మౌలిక సదుపాయాల కల్పనతో బహుళ జాతి సంస్థలకు తెలంగాణ కేంద్రంగా మారబోతోంది. లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయి, లక్షలాదిమంది గ్రామీణ యువతకు ఉపాధి కలగనుంది అని తెలిపారు. ప్రపంచంలోని పెట్టు బడిదారులు అంతా తెలంగాణ రాష్ట్రానికి తరలివచ్చేలా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం అవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులు రహదారుల నిర్మాణంతో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోకి పెద్ద సంఖ్యలో పరిశ్రమలు రానున్నాయి అని ఆ ప్రకటనలో వివరించారు. ఫలితంగా లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షలాదిమంది రాష్ట్ర యువతకు ఉపాధి లభించనుందనీ తెలిపారు.అబ్దుల్లాపూర్ ఇండస్ట్రియల్ పార్కు నుంచి విజయవాడ వరకు ఉన్న హైదరాబాద్-విజయవాడ జాతీయ

మిగతా 2లో..

## మహారాష్ట్రలో భూ కుంభకోణాల కలకలం

**ఫడణవీస్ సర్కార్‌పై కాంగ్రెస్ ఫైర్**

ముంబై(జనంసాక్షి): మహారాష్ట్రలో వరుసగా భూ కుంభకోణాలు వెలుగులోకి రావడం రాజకీయంగా కలకలం రేపుతోంది. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ తనయుడు పార్థ పవార్‌కు చెందిన సంస్థకు రూ.1800 కోట్ల విలువైన భూమిని కేవలం రూ.300 కోట్లకే కేటాయించినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్న సమయంలోనే మరో భూ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. రాష్ట్ర మంత్రి ప్రతాప్ సర్ నాయక్ రూ.200 కోట్ల విలువైన భూమిని రూ.3 కోట్లకే దక్కించుకున్నట్లు కాంగ్రెస్ ఆరోపించింది.

మిగతా 2లో..

## ఆరు గ్యారెంటీలపై నోరుమెదపరెందుకు?

**ప్రజల దృష్టి మళ్లించేందుకే సీఎం తప్పుడు ప్రచారం : కిషన్ రెడ్డి**



హైదరాబాద్(జనంసాక్షి):ఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడరని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు. హామీల అమలులో సీఎం రేవంత్ వైఫల్యం చెందారని ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు."ప్రజల దృష్టి మళ్లించేందుకు నాపై, భాజపాపై రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. భారత రాష్ట్ర సమితి, భాజపా కలిసిపోయాయని తప్పుడు ప్రచారం చేశారు. గతంలోనూ

మిగతా 2లో..

## శాంతి చర్చలు విఫలం


**పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్‌ల మధ్య మళ్లీ మొదలైన ఘర్షణలు**

**సైనికులు, పౌరులతో సహా వందల మంది మృతి**

ఇస్లామాబాద్(జనంసాక్షి): పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య నెలకొన్న సరిహద్దు ఉద్రిక్తతలను తగ్గించేందుకు జరిగిన శాంతి చర్చలు విఫలమయ్యాయి. ఖతార్, టర్కీ దేశాల మధ్యవర్తిత్వంలో ఇస్తాంబుల్‌లో రెండు రోజుల పాటు జరిగిన ఈ సమావేశాలు ఎటువంటి ఫలితం

మిగతా 9లో..






## జీ-20 సదస్సును బహిష్కరిస్తున్నాం

**డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం**

**ఆ గ్రూప్ నుంచి దక్షిణాఫ్రికాను తొలగించాలి**

- ఆ దేశంలో తెల్లజాతి రైతులపై దారుణాలు జరుగుతున్నాయి
- అవి ప్రపంచానికి తెలియాలి.. అందుకే మేం అక్కడికి వెళ్లబోం
- మా దేశంలో తెల్లజాతి ప్రజలు అత్యున్నత జీవన ప్రమాణాలతో జీవిస్తున్నారు
- అమెరికా అధ్యక్షుడి ఆరోపణలను తీవ్రంగా ఖండించిన దక్షిణాఫ్రికా

వాషింగ్టన్(జనంసాక్షి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది దక్షిణాఫ్రికాలో జరగనున్న జీ-20 సదస్సును అమెరికా బాయ్‌కాట్ చేస్తున్నట్టు ట్రంప్ తాజాగా ఓ ప్రకటనలో తెలిపారు.ఇదే సమయంలో జీ-20 గ్రూప్ నుంచి దక్షిణాఫ్రికాను తొలగించాలని డిమాండ్ చేశారు. అయితే, ఇందుకు గల కారణాలను ట్రంప్ వెల్లడించారు.అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా..'జీ-20 సదస్సు దక్షిణాఫ్రికాలో జరగడం పూర్తిగా అవమానకరం. ఆ దేశంలో మైనార్టీలు అయిన తెల్లజాతి రైతులపై హింస, ఆస్తుల స్వాధీనం, హత్యలు జరుగుతున్నాయి. అక్కడ జరుగుతున్న దారుణాలు ప్రపంచానికి తెలియాలి. అందుకే అమెరికా జీ-20 సదస్సుల్లో అమెరికా పాల్గొనడం లేదు. జీ-20 దేశాల అధినేతల సదస్సుకు అమెరికా నుంచి ఎవరూ

మిగతా 2లో..



## ట్రంప్ రాడా?.. అయితే మోదీ కచ్చితంగా జీ-20కి వెళ్తారు

**ప్రధానిపై కాంగ్రెస్ విమర్శలు**

2లో..

## అక్రమ వలసదారులు దేశం వీడాల్సిందే..

**అందరినీ గుర్తించి బహిష్కరిస్తాం:అమిత్ షా**



పాట్నా(జనంసాక్షి):కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌లు 'సీమాంచల్'ను చొరబాటుదారుల అడ్డాగా మార్చేందుకు కంకణం కట్టుకున్నారని కేంద్ర మంత్రి అమిత్ షా ఆరోపిం చారు. పూర్ణియాలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ.. ప్రతి అక్రమ వలసదారుడిని గుర్తించి దేశం నుంచి బహిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా తేజస్వీ ఇటీవల చేసిన వ్యాఖ్యలకు బదులిస్తూ.. ఏడు జన్మలెత్తినా లాలూ మాదిరిగా మోదీ కుంభకోణాలు చేయలేరని చురకలంటిం చారు."బిహార్‌లో 160 స్థానాల్లో విజయం సాధించి ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. ఇప్పటికే సగం రాష్ట్రం కాంగ్రెస్-ఆర్జేడీ కూటమికి తలుపులు మూసివేసింది. రాహుల్, తేజస్వీలు కలిసి సీమాంచల్ ప్రాంతాన్ని చొరబాటుదారుల

మిగతా 2లో..

## యూపీఏ హయాంలో 88 వేలమంది చొరబాటుదారులు వెనక్కి

- ఎన్డీయే సర్కారు గత 11 ఏళ్లలో కేవలం 2400 మందిని మాత్రమే గుర్తించింది
- మోదీ విమర్శలపై దిగ్విజయ్ కౌంటర్



బోపాల్(జనంసాక్షి):అక్రమ వలసదారులను ప్రతిపక్షాలు కాపాడుతున్నాయంటూ భాజపా ఆరోపిస్తోంది. బిహార్ ఎన్నికల వేళ దీన్ని ప్రచారాస్త్రంగా వినియోగిస్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. యూపీఏ పదేళ్ల పాలనలో 88 వేల మంది చొరబాటుదారులను వెనక్కి పంపినట్లు వెల్లడించారు. కానీ, గత 11 ఏళ్లలో ఎన్డీయే సర్కారు కేవలం 2,400 మందిని మాత్రమే గుర్తించినట్లు విమర్శించారు."బిహార్ ఎన్నికల్లో చొరబాటుదారుల అంశాన్ని భాజపా పదేపదే

మిగతా 2లో..

## బీహార్ పిల్లలు డాక్టర్లు అవ్వాలా.. దోపిడీదారులు కావాలా?.

- మేం ల్యాప్‌టాప్స్ ఇస్తే.. వాళ్లు రివాల్వర్లు ఇస్తున్నారు..!
- ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ



పాట్నా(జనంసాక్షి):రెండో దశ ఎన్నికల పోలింగ్‌కు బిహార్ సిద్ధమవుతోంది. ఈ క్రమంలో సీతామర్హిలో ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్జేడీపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బిహార్ ప్రజలకు తాము ల్యాప్‌టాప్‌లు ఇస్తే, వాళ్లు రివాల్వర్లు ఇస్తున్నారంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.'బిహార్ విద్యార్థుల కోసం మేం కంప్యూటర్లు, ఫుట్‌బాల్, హాకీ స్టిక్‌లు అందిస్తున్నాం. కానీ ఆర్జేడీ ప్రజలకు తుపాకులు ఇవ్వడం గురించి మాట్లాడుతుంది. బిహార్ ప్రజలు తుపాకుల ప్రభుత్వాన్ని కోరుకోవడం లేదు. వారు ప్రతిపక్ష నాయకులకు నిద్ర లేని రాత్రులను ఇస్తున్నారు. రాష్ట్రంలోని పిల్లల కోసం ఆర్జేడీ ఏం చేయాలనుకుంటుందో వారి ఎన్నికల ప్రచారంలో స్పష్టంగా కన్పిస్తోంది. జంగిల్‌రాజ్‌ల పాటలు, నినాదాలు వినండి. మీరు షాక్ అవుతారు. వారి వేదికలపై అమాయక పిల్లలతో దోపిడీదారులుగా మారాలనుకుంటున్నామని చెప్పాలంటూ బలవంతం చేస్తున్నారు. బిహార్‌లో పిల్లలు డాక్టర్లు అవ్వాలా.. దోపిడీదారులు కావాలా?. మన పిల్లలను చెడ్డవారిగా మారాలని కోరుకునే వారిని మనం గెలిపిస్తామా' అని మోదీ ప్రశ్నించారు.ఆర్జేడీ,

మిగతా 2లో..



# సీఎం రేవంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

ఒక సోదరి ఉన్నారు. రేవంత్ రెడ్డికి భార్య, కుమార్తె, అల్లుడు మనవడు రియాన్ష్ రెడ్డి ఉన్నారు. రేవంత్‌కు రాజకీయంగా, వ్యాపారపరంగా సోదరులు అండగా నిలుస్తుండడం విశేషం. తొలి దశలో రేవంత్ రెడ్డి పెయింటింగ్ పని చేశారని అక్కడి గ్రామస్తులు, అతడి సన్నిహితులు చెబుతున్నారు. అనంతరం వ్యాపారం చేస్తూ రాజకీయాల్లోకి వచ్చి విజయవంతమయ్యారు. ఏబీవీపీ కార్యకర్తగా పనిచేసిన రేవంత్ రెడ్డి.. ఆర్ఎస్ఎస్‌కు చెందిన 'జాగృతి' అనే వార పత్రికలో పని చేశారు. ఆ క్రమంలో సంఘ్ పరివార్ తో రేవంత్‌కు మంచి అనుబంధం ఉంది. తదనంతరం అప్పటి టీఆర్ఎస్ పార్టీ (బీఆర్ఎస్)లో చేరి కార్యకర్తగా పని చేశారు. బీఆర్ఎస్ పార్టీలో రేవంత్ గులాబీ కార్యకర్తగా చురుగ్గా పాల్గొన్నారు. ఆ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రస్తుత మాజీమంత్రి హరీశ్ రావు వెంట రేవంత్ రెడ్డి తిరిగాడు. స్వతంత్ర అభ్యర్థిగా జెడ్పీటీసీగా పోటీచేసిన రేవంత్ రెడ్డి అప్పటి టీఆర్ఎస్ పార్టీ మద్దతుగా గెలిచారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీ నుంచి కొడంగల్ ఎమ్మెల్యేగా గెలిచారు. ఎమ్మెల్సీ ఓటు విషయంలో ఓటుకు నోటుకు పాల్పడుతూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. ఈ కేసులో అరెస్ట్ కావడం రేవంత్ జీవితాన్ని కీలక మలుపు తిప్పింది. ఇప్పటికీ ఈ కేసులో కోర్టులో పెండింగ్ లో ఉంది. అదృష్టం వెన్నంటి ఉండి చిన్న వయసులో పీసీసీ అధ్యక్షుడిగా ఉంటూ తెలంగాణ రాష్ట్రంలో తొలిసారి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురాగలిగారు. దీంతో ఆయన తెలంగాణ రెండో ముఖ్యమంత్రి అయ్యారు. రేవంత్ రెడ్డి దూకుడుగా వ్యవహరించడం.. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం.. దురుసు ప్రవర్తన, భాష అనేది రేవంత్ రెడ్డికి చెడ్డపేరు తీసుకొస్తున్నాయి.

# అక్రమ వలసదారులు దేశం వీడాల్సిందే...

అడ్డాగా మార్చేందుకు కంకణం కట్టుకున్నారు. ప్రతి చొరబాటుదారుడిని గుర్తించి, ఎన్నికల జాబితా నుంచి వారి పేర్లను తొలగిస్తాం. వారి దేశానికి పంపిస్తాం" అని అమిత్ షా పేర్కొన్నారు. రైల్వేలో లాలూ ప్రసాద్ యాదవ్ తీసుకొచ్చిన లాభాలను ప్రధాని మోదీ ఏడు జన్మలెత్తినా తీసుకురాలేరంటూ ఇటీవల తేజస్వీ యాదవ్ చేసిన విమర్శలకు గట్టిగా బదులిచ్చారు. ఏడు జన్మలెత్తినా లాలూ మాదిరిగా మోదీ కుంభకోణాలు చేయలేరంటూ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఓట్ల చోరీ జరిగిందంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేస్తున్న వ్యాఖ్యలు నిరాధారమైనవని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఉద్ఘాటించారు. వాటికి సంబంధించి ఏమైనా ఆధారాలు ఉంటే ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించాలని సూచించారు. రోహ్‌తాస్‌లో ఎన్నికల ప్రచార సభలో రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగిస్తూ.. కాంగ్రెస్ పార్టీ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, అందుకే ఆ పార్టీ నేత అలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కులం, మతం పేరుతో కాంగ్రెస్ పార్టీ విభజన రాజకీయాలు చేస్తోందని దుయ్యబట్టారు. సాయుధ బలగాలను రాజకీయాల్లోకి లాగొద్దని ఈ సందర్భంగా రాహుల్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

# యూపీఏ హయాంలో 88 వేలమంది చొరబాటుదారులు వెనక్కి

లేవనెత్తుతోంది. కానీ, వాస్తవం ఏంటంటే.. యూపీఏ తన పదేళ్ల పాలనలో 88 వేలమంది అక్రమ వలసదారులను తిప్పిపంపింది. కానీ, భాజపా మాత్రం 11 ఏళ్లలో కేవలం 2,400 మంది చొరబాటుదారులను మాత్రమే గుర్తించింది. యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు గుర్తించిన సంఖ్యలో ఇది మూడు శాతం కూడా లేదు. అయినప్పటికీ.. భాజపా ఎల్లప్పుడూ ఇదే అంశాన్ని ప్రస్తావిస్తోంది" అని దిగ్విజయ్ విమర్శించారు. "గతంలో ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉండేలా ఎన్నికల సంఘం చూసుకునేది. కానీ, ఇప్పుడు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కింద పౌరసత్వాన్ని నిరూపించుకునే బాధ్యతను ప్రజలపైకి నెట్టేసింది. ఒకవేళ ఎవరైనా తమ పౌరసత్వాన్ని నిరూపించుకోలేకపోతే దాని పర్యవసానం ఏంటి?" అని ప్రశ్నించారు. 2003లో జనన ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, స్కూల్ సర్టిఫికేట్ల వంటివి సరిపోయాయని, ఇప్పుడు 99 శాతం భారతీయుల వద్ద లేని పత్రాలను డిమాండ్ చేస్తున్నారని విమర్శించారు. "ఓటర్ల జాబితాల్లో అవకతవకలు చోటుచేసుకుంటున్నాయి. అభ్యర్థులకు ఇచ్చే ఓటర్ లిస్ట్, పోలింగ్ రోజున ప్రిసైడింగ్ అధికారుల వద్ద ఉండే జాబితాలు భిన్నంగా ఉంటున్నాయి. దీనివల్ల అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోతున్నారు. ఎన్నికలు ప్రకటించిన వెంటనే ఓటర్ల జాబితాను స్తంభింపజేయాలి. తద్వారా ఓటర్లను చేర్చడం, తొలగించడం వంటిని అడ్డుకోవచ్చు" అని దిగ్విజయ్ సింగ్ పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ సహా ఆయా రాష్ట్రాల్లో ఇటీవల 'ఎస్ఐఆర్' ప్రక్రియ ప్రారంభమైన వేళ ఆయన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# బీజేపీ గుప్పిట్లో ఈసీ

25 లక్షలకుపైగా నకిలీ ఓటర్లు, 5 లక్షల డూప్లికేట్ ఓటర్లు, వందలాది తప్పుడు చిరునామాలు, వేలాది తప్పు ఫోటో వివరాలు ఉన్నాయని మహేష్ గౌడ్ వెల్లడించారు. ఒకే మహిళ ఫోటోతో 22 ఎంట్రీలు, 100 ఓటరు కార్డులు ఉన్నట్టుగా రాహుల్ గాంధీ నిర్ధారించారని ఆయన వివరించారు. ఇదే తరహాలో బీహార్‌లో కూడా బీజేపీ సహకారంతో "సర్" పేరుతో సంబంధం లేని ఓట్లను తొలగించిందని ఆయన విమర్శించారు. ఓటు చోరీ ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రస్తుత ఎన్నికల సంఘం బీజేపీ చెప్పుచేతుల్లో ఉందని, ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాహుల్ గాంధీ బిహార్‌లో ప్రారంభించిన 'ఓటు అధికార్ ర్యాలీ' బీజేపీలో వణుకు పుట్టించిందని మహేష్ గౌడ్ అన్నారు. హర్యానాలో అనుసరించిన ఫార్ములాను ఉపయోగించి బీజేపీ ఇప్పుడు బీహార్‌లో గెలవాలని ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు. గతంలో జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో పక్క జిల్లాల ఓటర్లను నమోదు చేసి, బీజేపీ సహకారంతో బీఆర్ఎస్ గెలిచిన ఉదాహరణను ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. హర్యానా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో జరిగిన ఓటు చోరీలను ప్రజలు అర్థం చేసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. "ఇందిరా గాంధీ ఏనాడు అవకతవకలకు పాల్పడలేదు. ఓటు హక్కును కాలరాసే హక్కు ఎవరికీ లేదు" అని స్పష్టం చేశారు. ఈ





సమావేశంలో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, అల్లం భాస్కర్, హనుమంతు రావు, లింగం యాదవ్, గజ్జి భాస్కర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను పెద్ద మెజారిటీతో గెలిపించవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. నవీన్ యాదవ్ గెలుపు కోసం మీ ప్రార్థనా మందిరాలలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఈ క్యాబినెట్ మొత్తం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ సమాజ హితం కోసం ప్రజా ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని, ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. మొత్తం సమాజం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత, అరచేతుల్లో పెట్టి రక్షించుకోవాల్సిన కర్తవ్యం ప్రజలపై ఉందన్నారు. నవీన్ యాదవును గెలిపించి ఈ ప్రభుత్వాన్ని దీవించి ముందుకు నడిపించాల్సిన బాధ్యత ఓటర్లపైనే ఉందన్నారు.

**స్వతంత్ర సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోంది: మీనాక్షి నటరాజన్**

హైదరాబాద్: స్వతంత్ర సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ ఆరోపించారు. మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో జనాభిప్రాయం ప్రకారం ఫలితం రాలేదన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి గాంధీభవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. ఓట్ల చోరీపై ఇటీవల రాహుల్ గాంధీ మీడియాకు వివరాలు వెల్లడించారని, కొన్ని ప్రాంతాల్లో ఒకే చిరునామాతో ఎక్కువ ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు. హరియాణాలో 8 సీట్లలో 400 ఓట్ల వ్యత్యాసంతో కాంగ్రెస్ ఓడిపోయిందని చెప్పారు. ఓట్ల చోరీపై సంతకాల సేకరణ కొనసాగుతోందని తెలిపారు.

# మాలీలో ఐదుగురు భారతీయుల కిడ్నాప్

చేపడుతున్న సంస్థలో ఆ ఐదుగురు పనిచేస్తున్నారు. వారు కిడ్నాప్‌కు గురైన విషయాన్ని సంస్థ ధ్రువీకరించింది. రాజధాని బొమాకోలోని మిగతా భారతీయులను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు సంస్థ ప్రతినిధి తెలిపారు. అయితే, ఈ విషయంపై అక్కడి ఉగ్రవాద సంస్థలు ఏవీ ఇంకా స్పందించలేదు. మాలీలో ప్రస్తుతం మిలటరీ జుంటా పాలన సాగుతోంది. మరోవైపు అల్ ఖైదా, ఇస్లామిక్ స్టేట్ ఉగ్రసంస్థలకు అనుబంధంగా పనిచేస్తున్న ఉగ్రమూకలు దేశంలో రణరంగం సృష్టిస్తున్నాయి. వారికి అడ్డుకట్ట వేయలేక సైన్యం నానా కష్టాలు పడుతోంది. అసలే ఆర్థికకష్టాల్లో ఉన్న దేశంలో అంతర్గత కుమ్ములాటలు పరిస్థితిని నానాటికీ దిగజారుస్తున్నాయి. అల్ ఖైదా అనుబంధ జేఎన్ఐఎమ్ ఉగ్రసంస్థ దేశంలోకి ఇంధనం రాకుండా అడ్డుకోవడంతో అవస్థలు తీవ్రమయ్యాయి. మాలీలో విదేశీయుల అపహరణలు నిత్యకృత్యంగా మారాయి. వర్గాల మధ్య కుమ్ములాటలతో మాలీ 2012 నుంచి అల్లకల్లోలంగా మారింది. సెప్టెంబర్‌లో కూడా జేఎన్ఐఎమ్ ఉగ్రవాదులు విదేశీయులను కిడ్నాప్ చేశారు. యూఏఈకి చెందిన ఇద్దరిని, ఒక ఇరాన్ దేశస్థుడిని బొమాకోకు సమీపంలో కిడ్నాప్ చేశారు. 50 మిలియన్ డాలర్లు ఇచ్చాక వారిని విడిచిపెట్టారు.

# బీహార్ పిల్లలు డాక్టర్లు అవ్వాలా.. దోపిడీదారులు కావాలా?.

కాంగ్రెస్‌లకు ఇండస్ట్రీలో ఏ,బీ,సీ,డీలు కూడా తెలియవని మోదీ ఎద్దేవా చేశారు. పరిశ్రమలు ఎలా మూసేయాలో మాత్రమే వారికి తెలుసని విమర్శించారు. జంగిల్ రాజా 15 ఏళ్ల పాలనలో బిహార్‌లో ఓ పెద్ద ఆస్పత్రి గాని.. వైద్య కళాశాల కానీ ఏర్పాటుచేయలేదన్నారు. సీఎం నీతీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి వచ్చాకే.. బిహార్ ప్రజలకు కోల్పోయిన నమ్మకం తిరిగి వచ్చిందన్నారు. పెట్టుబడిదారులు రాష్ట్రానికి వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నారని తెలిపారు.

# రాష్ట్రంలో రహదారుల నిర్మాణానికి రూ.60,799 వేల కోట్లు

రహదారిని 8 లైన్ల రహదారిగా విస్తరించనున్నాం అని ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం నాలుగు లైన్లుగా ఉన్న జాతీయ రహదారిని ఎనిమిది లైన్లుగా విస్తరిస్తున్నాం అన్నారు, ఇందులో ఆరు లైన్ల ప్రధాన రహదారి కాగా రెండు సర్వీసు రోడ్ల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. రహదారి వెంట ఉన్న గ్రామీణ ప్రాంత ప్రజల సౌకర్యార్థం, రోడ్డు ప్రమాదాలు నివారించడమే లక్ష్యంగా సర్వీస్ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణానికి 10,400 ఖర్చు చేయనున్నట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గతిని మార్చే రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి 36,000 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఆరు లైన్లుగా నిర్మించబోతున్న రీజినల్ రింగ్ రోడ్డు అన్ని జిల్లాలను కలుపుతుందని వివరించారు. ఈ రహదారి నిర్మాణానికి 50 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని వివరించారు. రహదారులు లేని గ్రామీణ ప్రాంతాల్లో కొత్త రోడ్ల నిర్మాణం. సింగిల్ రోడ్డు ఉన్నచోట డబుల్ రోడ్ల నిర్మాణం. %నావీ% ప్రాజెక్టుకు 11,399 కోట్లు.. కొద్ది రోజుల్లో టెండర్లు పిలుస్తున్నాం అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని రహదారుల నిర్మాణానికి అనుమతులు ఇస్తామన్నారు. వీటితో పాటుగా అదనంగా మరో 28 వేల కోట్లతో చేపట్టనున్న పనులు ప్రతిపాదనలో ఉన్నాయని మంత్రి వెంకటరెడ్డి తెలిపారు. 8,000 వేల కోట్లతో మన్ననూరు నుంచి శ్రీశైలం వరకు 52 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ప్రతిపాదనలు తుది దశకు చేరాయి అన్నారు. దేశానికే తలమానికంగా మారనున్న ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్ట్ వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే. 20 వేల కోట్లతో నిర్మించనున్న ఈ రహదారి నిర్మాణంతో రాష్ట్ర ముఖచిత్రమే మారుతుందనీ తెలిపారు. భవిష్యత్తులో రహదారులపై ప్రమాదాలు జరగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. న భూతో న భవిష్యత్తు అన్న రీతిలో రహదారుల నిర్మాణానికి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నల్గొండ నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు. ఈ పనులకు సంబంధించి ప్రతి 15 రోజులకు ఒకసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు అని తెలిపారు.

# న్యూస్‌పేపర్‌లో చిన్నారులకు మధ్యాహ్న భోజనం పెడతారా?

వ్యాఖ్యానించారు. "మధ్యప్రదేశ్‌లో కొంతమంది చిన్నారులకు మధ్యాహ్న భోజనాన్ని న్యూస్‌పేపర్‌లో వడ్డిస్తున్నట్లు తెలుసుకుని నా హృదయం ముక్కలైంది. ఈ పిల్లలపైనే మన దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంది. కానీ, వారికి కనీస గౌరవం దక్కడం లేదు. అక్కడ అభివృద్ధి అంతా భ్రమే. వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకొని అధికారంలోకి వస్తున్నారు. ఇటువంటి దుర్భర స్థితిలో పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నందుకు అధికార నేతలు సిగ్గుపడాలి" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. శ్యోపుర్ జిల్లాలోని ఓ పాఠశాలలో ఈ వీడియో తీసినట్లు సమాచారం. ఈ వ్యవహారం కాస్త నెట్టింట వైరల్‌గా మారడంతో.. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌పై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేసినట్లు తెలుస్తోంది. స్వయం సహాయక సిబ్బంది సేవలను నిలిపివేశారు. నెటిజన్లు దీన్ని ఖండించారు. మధ్యాహ్న భోజనం అనేది పిల్లల హక్కు అని పేర్కొన్నారు. పోషకాహారం పేరిట అనారోగ్యాన్ని వడ్డిస్తున్నారంటూ విమర్శించారు.

# మొదలైన చలి

**హైదరాబాద్(జనంసాక్షి):** రాష్ట్రంలో చలి తీవ్రత మొదలైంది. గత రెండు రోజులుగా అన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతున్నాయి. రాత్రిపూట చలిగాలుల తీవ్రత ఎక్కువైంది. దీంతో చాలాచోట్ల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లా బేలలో అతితక్కువగా 14.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవగా, రంగారెడ్డి జిల్లాలోని షాబాద్‌లో 14.7 డిగ్రీలు నమోదయింది. సంగారెడ్డిలోని జహీరాబాద్‌లో 14.8, శంకర్‌పల్లి 14.9, మొయినాబాద్ 15 డిగ్రీలు, ఆదిలాబాద్‌లోని భీమ్‌పూర్ 15, సంగారెడ్డిలోని జిన్నారంలో 15.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. ఇక, కొమురంభీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, మెదక్, సిద్ధిపేట, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్?నగర్?, నారాయణపేట, నాగర్ ?కర్నూల్?, యాదాద్రి భువనగిరి, జనగామ, పెద్దపల్లి జిల్లాల్లో చలి తీవ్రత ఎక్కువైంది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రాజేంద్రనగర్‌లో 15.3, హెచ్‌సీయూలో 15.3, బీహెచ్ఈఎల్ 15.5, మల్కాజిగిరి 15.7, కుత్బుల్లాపూర్ 15.7, గచ్చిబౌలి 15.9, మారేడ్‌పల్లి 16, ఆర్సీపురం 16.1, బేగంపేట 16.4, నేరేడ్‌మెట్ 17.1, అల్వాల్ 17.1, కార్వాన్ 17.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. కాగా, ఈ నెల 9న మరింత తకువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నది.

# జీ-20 సదస్సును బహిష్కరిస్తున్నాం

హాజరు కావడం లేదు. ఈ సదస్సును బహిష్కరిస్తున్నాం' అని చెప్పుకొచ్చారు. అయితే, ఇటీవల మియామిలో చేసిన ప్రసంగంలో దక్షిణాఫ్రికాను జీ-20 గ్రూప్ నుంచి తొలగించాలని డిమాండ్ చేసిన ట్రంప్, తాజాగా అక్కడ జరిగే సదస్సును బహిష్కరించాలని నిర్ణయించారు. కాగా, తెల్లజాతి ఆఫ్రికన్ రైతులు దక్షిణాఫ్రికాలో దాడులకు గురవుతున్నారని, అక్కడి సర్కారు వారిని రక్షించడంలో విఫలమైందంటూ ఆరోపించారు. ఈ క్రమంలో దక్షిణాఫ్రికాకు చెందిన తెల్లజాతీయుల కోసం ట్రంప్ ప్రభుత్వం చర్యలు కూడా చేపట్టింది. వలసదారులకు ఆశ్రయం ఇస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది. అధ్యక్షుడు ట్రంప్ ఆరోపణలను దక్షిణాఫ్రికా ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. తమ దేశంలో తెల్లజాతి ప్రజలు ఇప్పటికీ నల్లజాతి ప్రజల కంటే ఎక్కువ స్థాయి జీవన ప్రమాణాలతో జీవిస్తున్నారని స్పష్టం చేసింది. తెల్లజాతి రైతులపై వివక్ష, హింస జరుగుతున్నట్టు అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు తప్పుడు సమాచారం అందినట్లు తెలిపింది. ఇక, జీ-20 సదస్సు ఈ ఏడాది నవంబర్ 22-23 తేదీల్లో దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో జరగనుంది. ఈ సదస్సు ఆఫ్రికా ఖండంలో జరగడం ఇదే మొదటిసారి. వాస్తవానికి ట్రంప్ ఇప్పటికే తాను జీ-20 సదస్సుకు హాజరు కావట్లేదని ఇప్పటికే ప్రకటించారు. ఈ క్రమంలో ఆయన స్థానంలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ హాజరవుతారని అందరూ అనుకున్నారు. కానీ, ఇప్పుడు వాన్స్ కూడా తన ప్రయాణాన్ని రద్దు చేసినట్టు అధికార వర్గాలు వెల్లడించాయి. ఇదిలా ఉండగా, ఈ ఏడాది ప్రారంభంలో జీ-20 విదేశాంగ మంత్రుల సమావేశం జరిగింది. ఆ సమావేశాన్ని కూడా అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో బహిష్కరించారు.

## ట్రంప్ రాడా?.. అయితే మోదీ కచ్చితంగా వెళ్తారు

### కాంగ్రెస్ విమర్శలు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** దక్షిణాఫ్రికాలో జరగబోయే టీ20 సదస్సును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బహిష్కరించారు. తాను మాత్రమే కాదు.. అమెరికా తరఫున ప్రతినిధులెవరూ ఆ సదస్సుకు హాజరు కాబోరని స్పష్టం చేశారాయన. ఈ నేపథ్యంలో భారత ప్రధాని మోదీని కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా చేసుకుని వ్యంగ్యాస్త్రాలు సంధించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాను నవంబర్ 22-23 తేదీల్లో సౌతాఫ్రికాలో జరగబోయే జీ20 సదస్సును బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. కాబట్టి తనను తాను విశ్వగురుగా ప్రకటించుకున్న వ్యక్తి కచ్చితంగా ఆ సదస్సుకు వెళ్లి తీరతారు అంటూ మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ శనివారం ఓ ట్వీట్ చేశారు. ఇక.. 2014లో మోదీ ప్రధానిగా తొలిసారి ఎన్నికైనప్పటి నుంచి ఇప్పటిదాకా జీ20 సదస్సుల న్నింటికీ హాజరవుతూ వస్తున్నారు మోదీ. బ్రిస్బేన్, అంటాల్యా, హాంగ్‌జౌ, హాంబర్గ్, బ్యూనస్ ఎయిర్స్, ఓసాకా, రియాద్ (కరోనా కారణంగా వర్చువల్), రోమ్, బాలి, న్యూఢిల్లీల్లో జరిగిన జీ20 సదస్సుల్లో పాల్గొన్నారు. అయితే.. ట్రంప్ నేపథ్యంతో మోదీని ఇలా జైరాం టార్గెట్ చేయడం తొలిసారేం కాదు. భారత్‌పై ట్రంప్ సుంకాల మోత మోగించాక.. ఈ ఇరు దేశాధినేతలు ఎదురుపడింది లేదు. మొన్నీమధ్యే కౌలాలంపూర్(మలేషియా)లో జరిగిన ఏషియన్ సదస్సు మోదీ గైర్హాజరు కావడాన్ని తీవ్రంగా తప్పుబట్టారాయన. రష్యా చమురు వాణిజ్యంపై ట్రంప్ అభ్యంతరాలు, అమెరికాతో వాణిజ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ.. ట్రంప్‌కు ఎదురు పడడం ఇష్టం లేకనే మోదీ హాజరు కాలేదంటూ కాంగ్రెస్ సీనియర్ నేత ఎద్దేవా చేశారు. అయితే..దీపావళి పండుగ నేపథ్యంతో ఈ సదస్సుకు మోదీ హాజరు కాలేకపోయారు. వర్చువల్‌గా హాజరై ప్రసంగించారు. ఈ సదస్సుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రత్యక్షంగా హాజరయ్యారు. అయితే.. ఏషియన్ సదస్సుకు అనుబంధంగా జరిగిన ఈస్ట్ ఏషియా సదస్సుకు మాత్రం భారత్ తరఫున విదేశాంగ మంత్రి జైశంకర్ హాజరై ప్రసంగించారు. అంతకు ముందు..అక్టోబర్ 13వ తేదీన ఈజిప్ట్ నగరం శర్మ ఎల్ షేక్‌లో జరిగిన గాజా శాంతి సదస్సుకు కూడా మోదీ గైర్హాజరయ్యారు. చివరి నిమిషంలో ఆహ్వానం అందినందువల్ల రాలేకపోతున్నాంటూ వివరణ ఇచ్చారు. అంతేకాదు.. తన తరఫున ప్రత్యేక ప్రతినిధిగా విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్‌తో సందేశాన్ని పంపించారు. ఈ సదస్సు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా అల్-సిసీ ఆధ్వర్యంలో జరిగిందన్నది తెలిసే ఉంటుంది. ఇదే వేదికగా ట్రంప్‌పై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రశంసలు గుప్పిస్తూ.. భారత్-పాక్ యుద్ధాన్ని ఆపారంటూ ప్రకటించారు కూడా. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దక్షిణాఫ్రికాపై చాలాకాలంగానే సంచలన ఆరోపణలు చేస్తున్నారు. రెండోసారి అధ్యక్షుడైన కొన్నిరోజులకు.. ఆ దేశ అధ్యక్షుడు సిరిల్ రామఫోసాను వైట్‌హౌజ్‌కు రప్పించుకుని మరీ శ్వేత జాతీయుల్ని ఊచకోత కోస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక ఇప్పుడేమో.. ఆ దేశంలో ఉన్న తెల్లజాతీయుల్ని నల్లజాతీయుల్ని హత్యలు చేస్తూ.. వాళ్ల భూములు, పొలాలు లాక్కుంటున్నారని మండిపడ్డారు.

# మహారాష్ట్రలో భూకుంభకోణాల కలవరం

ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. ప్రతాప్ సర్‌నాయక్ మీరా భయందర్‌లో దాదాపు రూ.200 కోట్ల విలువైన నాలుగు ఎకరాల భూమిని రూ.3 కోట్లకు కొనుగోలు చేశారని కాంగ్రెస్ పార్టీ నాయకుడు విజయ్ వడెట్టివార్ ఆరోపించారు. ఆ భూమిని ఓ విద్యాసంస్థను ఏర్పాటు చేయండ కోసం కొనుగోలు చేశారని అన్నారు. ఒక మంత్రి తన సొంత విద్యా సంస్థ కోసం అలాంటి భూవిని సేకరించగలరా అని ప్రశ్నించారు. మహారాష్ట్ర ప్రస్తుత పరిస్థితిని వచ్చి చూడండి అంటూ వ్యాఖ్యలుచేశారు. అయితే ఈ ఆరోపణలపై మహారాష్ట్ర రెవెన్యూమంత్రి చంద్రశేఖర్ బవాంకులే స్పందించారు. దీని గురించి తాను కూడా విన్నానని కానీ, దీనిపై ఇప్పటివరకు ఎవరినుంచి ఫిర్యాదులు అందలేదని పేర్కొన్నారు. ఆరోపణలను రుజువు చేసే పత్రాలను ఉంటే చూపించాలని తెలిపారు. ప్రతిపక్షాలు తమకు ఫిర్యాదు చేయడం కాకుండా, మీడియా ముందుకొచ్చి ఆరోపణలు చేసేందుకు సమయం కేటాయిస్తున్నారని అన్నారు. దీనికి సంబంధించి ఏదైనా ఫిర్యాదు అందితే తాము తప్పక చర్యలు తీసుకుంటామని చెప్పారు. పుణెలోని ముద్వా ప్రాంతంలో ఉన్న 40 ఎకరాల 'మహర్ వతన్' భూమిని, నిరభ్యంతర (ఎన్‌వోసీ) పత్రం లేకుండానే అమేడియా ఎంటర్‌ప్రైజెస్‌కు విక్రయించినట్లు అధికారులు తెలిపారు. అది ప్రభుత్వ భూమి అని, దాన్ని ప్రభుత్వేతర సంస్థలకు అమ్మడానికి వీల్లేదని వివరించారు. అది ప్రభుత్వ భూమి అని, దాన్ని ప్రభుత్వేతర సంస్థలకు అమ్మడానికి వీల్లేదని వివరించారు. అజిత్ పవార్ కుమారుడు పార్థ్ పవార్‌కు చెందిన అమెడియా ఎంటర్‌ప్రైజెస్‌కు రూ.18,000 కోట్ల విలువైన ఈ ప్రభుత్వ భూమిని రూ.300 కోట్లకే విక్రయించినట్లు ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఈ కేసును తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తునకు ఓ బృందాన్ని ఏర్పాటు చేసింది. ఇందులో దోషులుగా తేలినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఇప్పటికే స్పష్టం చేశారు.

**ప్రభుత్వ భూమి అని నా కుమారుడికి తెలియదు : అజిత్ పవార్**

దీనిపై అజిత్ పవార్ స్పందిస్తూ అది ప్రభుత్వానికి చెందిన భూమి అని తన కుమారుడికి తెలియదని చెప్పారు. ఆ భూ కేటాయింపులను రద్దు చేసినట్లు ప్రకటించారు. దీనిపై దర్యాప్తు చేసేందుకు ప్రభుత్వం నియమించిన కమిటీ ఓ నెలలోపు దానిపై నివేదికను సమర్పిస్తుందన్నారు. ఈ భూ కేటాయింపులకు సంబంధించి ఒక్క రూపాయి కూడా చేతులు మారలేదని అన్నారు. ఈ భూమి ప్రభుత్వానికి చెందినదని, పార్థ్, అతడి భాగస్వామి దిగ్విజయ్ పాటిల్‌లకు ఈ విషయం తెలియదని అన్నారు. ఈ ఒప్పందం కేవలం భూమి కొనుగోళ్లకు సంబంధించినది మాత్రమే కాదనే స్పష్టమైన సమాచారం ఉందని చెప్పారు. భూమి కొనుగోలుకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరగలేదని తెలిపారు. భూమిని పార్థ్ కంపెనీకి బదిలీ చేయమని అధికారులపై ఎలాంటి ఒత్తిడి చేయలేదన్నారు. ఈ భూ కుంభకోణంపై నమోదైన ఎఫ్ఐఆర్‌లో పార్థ్ పేరు లేదని పవార్ తెలిపారు. పార్థ్ భాగస్వామి పాటిల్‌తో సహా మరో ముగ్గురి పేర్లు అందులో ఉన్నాయన్నారు.

**స్వయంగా సీఎం దర్యాప్తు జరపాలి : శరద్ పవార్**

మరోవైపు ఈ ఆరోపణలపై ఎన్?సీపీ అధ్యక్షుడు శరద్ పవార్ స్పందించారు. తన మనవడు పార్థ్ పవార్ కంపెనీకి సంబంధించి వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు చేయాలని అన్నారు. 'ముఖ్యమంత్రి ఈ విషయం తీవ్రంగా ఉందని స్వయంగా అన్నారు. అందుకే దీనిపై ఆయన సమగ్ర విచారణ జరిపి, నిజాలను ప్రజల ముందుకు తేవాలి. కుటుంబంగా మేమంతా ఒక్కటే, కానీ సిద్ధాంతపరంగా విభిన్నంగా ఉన్నాం. నా మనవళ్లలో ఒకరు అజిత్ పవార్‌కు వ్యతిరేకంగా పోటీ చేశారు. అలాగే అజిత్ భార్య నా కుమార్తెకు వ్యతిరేకంగా పోటీ చేశారు' అజిత్ పవార్‌పై మహాయుతి భాగస్వాములు రాజకీయంగా దాడి చేస్తున్నారా అని విలేకర్లు అడగగా, అది తనకు తెలియదు అని సమాధానమిచ్చారు.

# ఆరు గ్యారెంటీలపై నోరుమెదపరెందుకు?

ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి ఇలానే చేశారు. నాపై వ్యక్తిగత విమర్శలకు దిగినా.. నేను భయపడను. తెలంగాణ అభివృద్ధి విషయంలో రేవంత్ సర్టిఫికెట్ నాకు అవసరం లేదు. ఈ రాష్ట్ర అభివృద్ధికి భాజపా ఏం చేసిందో ప్రజలకు తెలుసు. ఆ రెండు పార్టీల మాదిరి భాజపా అవినీతి, కుటుంబ పార్టీ కాదు. ఇచ్చిన హామీలు అమలు చేయడమే భాజపాకు తెలుసు. మా పాలనపై చిన్న అవినీతి ఆరోపణ కూడా రాలేదు. ఫేక్ వీడియోలతో మా పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ అభివృద్ధిపై నా వివరణ వినే ధైర్యం కేసీఆర్, రేవంత్‌రెడ్డికి ఉందా? కాంగ్రెస్ హైకమాండ్‌కు భయపడి రేవంత్‌రెడ్డి.. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవడం లేదు. సీఎం రేవంత్ రెడ్డిది ఫెయిల్యూర్ ప్రభుత్వం" అని కిషన్ రెడ్డి మండిపడ్డారు.

**సీఎం రేవంత్‌రెడ్డి మాటల్లో కాంగ్రెస్ ఓటమి భయం కనిపిస్తోందని: ఎంపీ లక్ష్మణ్**

సీఎం రేవంత్‌రెడ్డి మాటల్లో కాంగ్రెస్ ఓటమి భయం స్పష్టంగా కనిపిస్తోందని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. ఫ్రస్టేషన్‌లో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి.. భాజపాపై నిందలు వేస్తూ అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లక్ష్మణ్ మాట్లాడారు. కాంగ్రెస్ వైఫల్యాల నుంచి తప్పించుకునేందుకు భాజపాపై నిందలు వేస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటికొక ఉద్యోగం అంటూ.. మీ మిత్రుడు బిహార్‌లో హామీ ఇచ్చారు. 7 కోట్ల మంది ఉన్న బిహార్‌లో ఇంటికొక ఉద్యోగం సాధ్యమేనా? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రజలకు మీరిచ్చే గిఫ్ట్ ఏంటో చెప్పాలన్నారు. గతంలో కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి చెట్టాపట్టాలు వేసుకొని అధికారాన్ని పంచుకున్నారని ఆరోపించారు. 20 శాతం ఓట్ల కోసం ఇంకా దిగజారి మాట్లాడితే 80 శాతం ఉన్న ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం అని హెచ్చరించారు.

# ఆఫ్రికా పర్యటనకు రాష్ట్రపతి ముర్ము



**హైదరాబాద్(జనంసాక్షి):** రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి ఆఫ్రికాలో జరిపే అధికారిక పర్యటనలో మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ పాల్గొననున్నారు. భారత ప్రతినిధి బృందంలో సభ్యురాలిగా ఆమె ఈ పర్యటనకు ఎంపికయ్యారు. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై తెలంగాణకు ప్రాతినిధ్యం వహించే ఈ కీలక పర్యటన ద్వారా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా వాణిజ్యం, వ్యవసాయం, సాంకేతికత, సాంస్కృతిక మార్పిడి వంటి కీలక రంగాల్లో భారత్, ఆఫ్రికా దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించడంపై ప్రధానంగా చర్చలు జరపనున్నారు. తెలంగాణ మహిళా నాయకత్వాన్ని ప్రపంచ వేదికపై నిలబెట్టేందుకు ఇదొక గొప్ప అవకాశంగా డీకే అరుణ భావిస్తున్నారు. గ్రామీణాభివృద్ధి, మహిళల పురోగతి, రైతుల సంక్షేమం కోసం ఆమె చేసిన సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిన నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ, "ప్రపంచ ప్రగతిలో తెలంగాణ పాత్రను మరింత బలంగా నిలబెట్టడమే నా లక్ష్యం. ఈ పర్యటన ద్వారా మహిళలు, రైతులు, యువతకు ఉపయోగపడే అవకాశాలను మన రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తాను" అని తెలిపారు. ఈ పర్యటనతో భారత్-ఆఫ్రికా సంబంధాలు కొత్త దిశగా పయనిస్తాయని, అదే సమయంలో తెలంగాణ ప్రతిష్ఠ అంతర్జాతీయంగా ఇనుమడిస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# నగర భవిష్యత్తే లక్ష్యంగా హైడ్రా

- అండగా నిలిచిన నగర ప్రజలకు ధన్యవాదాలు
- మీరిచ్చిన స్ఫూర్తి మాకెంతో ఊతమన్న హైడ్రా కమిషనర్



హైదరాబాద్, నవంబర్ 08 (జనంసాక్షి) : హైడ్రాకు మద్ధతు పలికిన నగర ప్రజలకు హైడ్రా కృతజ్ఞతలు తెలిపింది. సామాజిక మాధ్యమాలు వేదికగా.. వేల ఇళ్లను హైడ్రా కూల్చిందంటూ కొంతమంది చేస్తున్న దుష్ప్రచారాన్ని ర్యాలీలు, ప్రదర్శనల ద్వారా తిప్పి కొట్టిన వారికి హైడ్రా ధన్యవాదాలు తెలిపింది. ప్రజల నుంచి వచ్చిన మద్దతు హైడ్రాకు మరింత స్ఫూర్తినిచ్చింది అని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని.. పర్యావరణ హితమైన నగరంలో ప్రజలు మెరుగైన జీవనాన్ని కొనసాగించాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు హైడ్రా పని చేస్తోందని స్పష్టం చేశారు. హైడ్రా వల్ల జరిగిన మేలును వివరిస్తూ..పెద్దలు, పిల్లలు, మహిళలు, యువకులు ర్యాలీలు నిర్వహించి హైడ్రాకు మద్ధతు తెలపడంపట్ల హైడ్రా హర్షం వ్యక్తం చేసింది. హైడ్రా వల్ల లక్షల మందికి లాభం చేకూరిందంటూ.. నగరవ్యాప్తంగా జరిగిన మేలును వివరిస్తూ ప్లకార్డులు ప్రదర్శించి తీరు మాలో స్ఫూర్తిని నింపిందన్నారు. మీడియా సంస్థలతో పాటు.. చాలా వరకు సామాజిక మాధ్యమాలు కూడా హైడ్రా కార్యక్రమాలను ప్రజలవద్దకు చేరవేసిన తీరును అభినందిస్తున్నామన్నారు. చట్టంలో ఉన్న అక్షరాల వెనుక ఉన్న అసలు ఉద్దేశ్యం, ఆంతర్యం, లక్ష్యం తెలుసుకుని హైడ్రా పని చేస్తోందని రంగనాథ్ తెలిపారు. ధనదాహంతో ఇష్టానుసారం కబ్జాలు చేసి ప్రభుత్వ, ప్రజల ఆస్తులను కొల్లగొడుతున్నవారు హైడ్రాపై దాదాపు 700ల వరకూ కేసులు పెట్టారని.. వ్యక్తిగతంగా తనపై కూడా 31 వరకూ కంటెంప్ట్ కేసులు వేశారని గుర్తు చేశారు. 2024 జూలైకి ముందు నుంచే నివాసం ఉన్నవారి ఇళ్ళ జోలికి హైడ్రా వెళ్ళదని స్పష్టం చేశారు. తప్పనిసరి అయి తొలగించాల్సివస్తే వారికి ప్రత్యామ్నాయం, పరిహారం అందేలా ప్రభుత్వానికి నివేదిస్తామని హైడ్రా కమిషనర్ తెలిపారు. హైడ్రా ఏర్పాటయిన నాటి నుంచి నేటి వరకు మొత్తం 181 డ్రైవ్స్ నిర్వహించి 954 కబ్జాలను తొలగించామని తెలిపారు. మొత్తం 1,045.12 ఎకరాల భూమిని హైడ్రా కాపాడిందని.. వీటి విలువ సుమారు రూ.50,000 కోట్ల నుండి రూ55,000 కోట్ల వరకు ఉంటుందని అంచనా. ఇందులో ప్రభుత్వ భూములు 531.82 ఎకరాలు కాగా.. రహదారుల కబ్జాలు 222.30 ఎకరాల వరకూ ఉన్నాయి. చెరువుల కబ్జా 233.00 ఎకరాలు, పార్కుల కబ్జాలు 35 ఎకరాలు ఇలా.. మొత్తం 1045.12 ఎకరాలను హైడ్రా స్వాధీనం చేసుకుంది. అంబేద్కర్ నగర్ బస్తీ, శ్రీనివాసనగర్, కృష్ణానగర్, యూసుఫ్‌గూడ ప్రాంతాలకు వరద ముప్పు తప్పిందని ఇదే పరిస్థితి ప్యాట్నీ నాలా వద్ద కూడా నెలకొందని తెలిపారు. ఈ నాలా వాస్తవ విస్తీర్ణం 70 అడుగులు కాగా.. ప్యాట్నీ వద్దకు వచ్చేసరికి 15 అడుగులకు వెడల్పు తగ్గిపోయిందని తెలిపారు. నగరంలో చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాన్ని హైడ్రా చేపట్టిందని మొదటివిడతగా చేపట్టిన 6 చెరువుల్లో ఇప్పటికే బతుకమ్మకుంట ప్రారంభమవ్వగా.. తమ్మిడికుంట (మాధాపూర్), కూకట్‌పల్లి నల్ల చెరువు, పాతబస్తీలోని బమ్‌రుక్ ఉద్ దౌలా చెరువులు ఈ నెలాఖరుకు సిద్ధం చేస్తున్నామని హైడ్రా కమిషనర్ తెలిపారు. సున్నం చెరువు (మాధాపూర్), నల్లచెరువు (ఉప్పల్) చెరువుల పునరుద్ధరణతో వరద ముప్పును తగ్గించాం. అంతేకాదు.. పై చెరువుల ఆక్రమణలను తొలగించి 105 ఎకరాల నుండి 180 ఎకరాలకు పెంచాం. 75 ఎకరాల భూమి తిరిగి ప్రజలసొంతమయింది. బతుకమ్మకుంట పునరుద్ధరణతో అక్కడ లోతట్టు ప్రాంతాలను, కూకట్‌పల్లి నల్లచెరువుతో చుట్టూ ఉన్న బస్తీలు, తమ్మిడికుంటతో శిల్పారామం ప్రధాన రహదారిపై వరద లేకుండా చేశామని కమిషనర్ తెలిపారు. ప్రాధాన్య క్రమంలో మరిన్నిచెరువులు అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో హైడ్రా పని చేస్తోందని చెప్పారు.

# నేడు చివరి విడత అభ్యర్థుల రిజిష్టర్ల తనిఖీ

- అభ్యర్థులు తప్పకుండా తమ రిజిస్టర్లను తనిఖీ చేసుకోవాలి
- ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజీవ్ కుమార్ లాల్

హైదరాబాద్, నవంబర్ 08 (జనంసాక్షి) : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో పోటీ చేస్తున్న 58 మంది అభ్యర్థులు తమ రోజువారీ ఖర్చులను నమోదు చేసే రిజిష్ట ర్ల తనిఖీని తుది విడతగా ఈ నెల 9 వ తేదీన ఎన్నికల వ్యయ పరిశీలకుల ఎదుట తనిఖీ చేయించుకోవాలని జూబ్లీహిల్స్ ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజీవ్ కుమార్ లాల్, వ్యయ మానిటరింగ్ నోడల్ అధికారి వెంకటేశ్వర రెడ్డి, సహాయ వ్యయ పరిశీలకులు జి.రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేసారు. షేక్ పేట తహసీల్దార్ కార్యాలయంలోనీ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 05.00 వరకూ తనిఖీ ఉంటుందన్నారు. అభ్యర్థులు తప్పకుండా తమ రిజిస్టర్లను తనిఖీ చేసుకోవాలనీ చేయించుకోవాలని తెలిపారు. అభ్యర్థి నామినే షన్ వేసినప్పటి నుంచి ఓట్ల లెక్కింపు వరకు రూ.10 వేలకు మించి వ్యక్తికి గానీ, సంస్థకు గానీ నగదు లావాదేవీలు జరపవద్దని, చెక్కుల రూపంలోనే ఉండాలని సూచించారు. ఇప్పటికే అక్టోబర్ 28 వ తేదీన మొదటి విడత, నవంబర్ 3 వ తేదీన రెండో విడత అభ్యర్థుల రిజిస్టర్ల తనిఖీని వ్యయ పరిశీలకులు నిర్వహించారు.

# దాశరథిని బంధించిన జైలును సందర్శించిన కవి బృందం



నిజామాబాద్, నవంబర్8 (జనంసాక్షి) : నిజాబాద్‌లో కవి దాశరథిని బందించిన జైలును కవి బృందం సందర్శించింది. ఇక్కడ ఆనాటి జైలు జీవితం అనుభవించిన కవి దాశఃరథి గురించి తెలుసుకోవడం మరచిపోలేనిదని బృందం సభ్యులు అన్నారు. ప్రముఖ పద్య కవి, నాటక కర్త దూరవేటి మాట్లాడుతూ దాశరథిని బంధించిన జైలును సందర్శించడం తమ పూర్వజన్మ పుణ్యమన్నారు. ఇక్కడ అగ్నిధారలో కురిపించిన దాశరథి పద్యాలను గుర్తు చేసుకుంటూ పాడుకుంటూ పులకించిపోయారు. వికారాబాద్ కేంద్రంగా సాహిత్య వికాసానికై కృషి చేస్తున్న అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక రాష్ట్రస్థాయి కవి బృందం శనివారం నిజామాబాద్ ఖిల్లా జైలు, రఘునాథ ఆలయాన్ని సందర్శించింది. అంతకుముందు బాసర కవి యాత్ర జిల్లా కేంద్రానికి చేరుకుంది. అందులోని సుమారు 40 మంది కవులు ఖిల్లా రామాలయాన్ని సందర్శించారు. అక్కడ దాశరథిని బంధించి ఉన్న జైల్లోకి వెళ్లి.. వారిని దర్శించుకున్నారు.

# ఆరబెట్టిన పత్తి మంటలకు ఆహుతి

**300 క్వింటాళ్ల పత్తి దగ్ధంతో రైతు లబోదిబో**

సిద్ధిపేట, నవంబర్8 (జనంసాక్షి) : ఇటీవలి వర్షాలతో పంటలరు కాపడుకున్న రైతుపై అగ్నిహోత్రుడు ఆగ్రహం చెందాడు. ప్రమాదవశాత్తూ మంటలు అంటుకొని 300 క్వింటాళ్ల పత్తి దగ్ధమైంది. ఈ ఘటన సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. బెజ్జంకికి చెందిన రైతు బండి ఐలయ్య తన పది ఎకరాలతో పాటు మరికొంత భూమిని కౌలుకు తీసుకొని పత్తి సాగు చేశాడు. కొద్దిరోజులుగా పత్తి తీత పనులు కొనసాగుతుండగా.. ఇంటికి తెచ్చిన పత్తిలో తడి ఆరేందుకు ఖాళీ స్థలంలో టార్పాలిన్లు వేసి ఆరబెట్టారు. మధ్యాహ్నం ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని క్షణాల్లో పత్తి మొత్తం కాలి బూడిదైంది. రైతు ఐలయ్యతో పాటు కుమారులు రమేష్, అనిల్, ఇతర కుటుంబ సభ్యులు గమనించి మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా సాధ్యం కాలేదు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. సుమారు 300 క్వింటాళ్ల మేర పత్తి కాలిపోయినట్లు బాధితులు తెలిపారు. ఇన్ని రోజుల కష్టం బూడిద పాలు కావడంతో బోరున విలపించారు. ఘటనా స్థలాన్ని సిద్ధిపేట పోలీసులు పరిశీలించారు.

# హోటల్ మేనేజిమెంట్ అకాడమీలో మత్తు

**గంజా సేవించిన ఆరుగురు విద్యార్థుల అరెస్ట్**

హైదరాబాద్, నవంబర్8 (జనంసాక్షి) : డ్రగ్స్ మత్తులో యువత తమ జీవితాలను చిత్తు చేసుకుంటున్నాయి. డ్రగ్స్ ను పూర్తిగా రూపుమాపేందుకు ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకొచ్చి అమలు చేస్తున్నప్పటికీ అడ్డుకట్టపడడం లేదు. తాజాగా హైదరాబాద్ లో మరోసారి డ్రగ్స్ కలకలం రేపింది. బేగంపేట్ క్యులినరీ హోటల్ మేనేజ్‌మెంట్ అకాడమిలో డ్రగ్స్ కలకలం సృష్టించింది. సమాచారం అందుకున్న పోలీసులు దాడులు నిర్వహించారు. ఆరుగురు విద్యార్థులు గంజా సేవించినట్లు పోలీసులు గుర్తించారు. ఆరు మంది విద్యార్థులకు డ్రగ్ టెస్టు నిర్వహించగా పాజిటివ్ వచ్చినట్లు తెలిపారు. ఈగల్, నార్కోటిక్స్ పోలీసులు సంయుక్తంగా విద్యార్థులకు పరీక్షలు చేశారు. పట్టుబడిన వారు చివరి సంవత్సరం చదువుతున్న హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థులుగా గుర్తించారు. వారిని తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చి.. డి-అడిక్షన్ సెంటర్‌కు తరిలించినట్లు తెలిపారు. విద్యార్థుల స్నేహితుడే డ్రగ్స్ సరఫరా చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ఒలంపిక్స్‌లో పథకాలు పట్టాలి

- ఇంటర్ డిస్టిక్ సాఫ్ట్ బాల్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే




జగిత్యాల, నవంబర్8 (జనంసాక్షి) : క్రీడాకారులు ఒలింపిక్స్‌లో పతకాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి గొప్ప పేరు తెచ్చే విధంగా లక్ష్యాన్ని నిర్దేశిరచుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. పట్టణంలోని గీతా విద్యాలయం మైదానంలో శనివారం తెలంగాణ మహిళల ఇంటర్ డిస్టిక్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు, ఫైన్ ఆర్ట్స్ ముఖ్యమన్నారు. క్రీడలు ప్రోత్సహించడం ద్వారానే అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో స్పోర్ట్స్ పాలసీ తీసుకురావడం వల్ల విద్య, ఉద్యోగాల్లో 2 శాతం రిజర్వేషన్ కల్పనతో క్రీడలకు ప్రోత్సాహం కలుగుతుందని అన్నారు. తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని వెల్లడించారు. జగిత్యాల నియోజకవర్గంలో క్రీడా మైదానాల అభివృద్ధికి కృషి చేస్తానని వెల్లడించారు.ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి చేశారు. క్రీడాకారులకు పండ్లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి శోభన్ బాబు, జగిత్యాల సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సభ్యులు సుధాకర్ , డీవైఎస్‌వో రవి బాబు తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ కులాల మద్దతు నవీన్ యాదవ్‌కే..

- బీసీల రాజకీయ ఐక్యతను చాటాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి



హైదరాబాద్ (జనంసాక్షి) : ప్రస్తుతం జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన నవీన్ యాదవ్ కు సబ్బండ కులాల మద్దతు ఉంటుందని, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు ఈ ఎన్నికల్లో ఓట్ల సునామీ సృష్టించి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించి బడుగుల రాజకీయ ఐక్యతను చాటాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని బడుగు బలహీన వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని బీసీ భవన్‌కు జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతు ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నేతలు మైనింగ్ కార్పోరేషన్ చైర్మన్ ఇరావతి అనిల్ కుమార్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, సీనియర్ నేత డాక్టర్ వినయ్ కుమార్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ లు బిసి భవన్ కు వచ్చి బీసీ సంఘాల నేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఎన్నికలలో బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు బీసీలకు టికెట్ లు ఇవ్వలేదని, కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే బీసీ అభ్యర్థి కి టికెట్ ఇచ్చామని, ఈ విషయంలో బీసీ సంఘాలు, కుల సంఘాలు, మేధావులు, విద్యావంతులు సమస్త బీసీ ప్రజలు నవీన్ యాదవ్ కు మద్దతిచ్చి బీసీ బిడ్డ గెలుపు కోసం బీసీ సంఘాలు మద్దతు తెలుపాలని,బిసి అబ్యర్ధి గెలుపు కు కలిసి రావాలని వారు విజ్ఞప్తి చేశారు సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యాము కురుమ, గంగపుత్ర సంఘం అధ్యక్షులు ధీటీ మల్లయ్య, బీసీ జాగృతి అధ్యక్షులు కేపీ మురళీకృష్ణ, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కవుల జగన్నాథం, సంచార జాతుల సంఘం అధ్యక్షులు కోల శ్రీనివాస్ పూసల, గంగిరెద్దుల సంఘం అధ్యక్షులు జిల్లెల నరసింహ, అరెకటిక సంఘం అధ్యక్షులు అఖిల్ కాలి సురేందర్ జి, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రాచమల్ల బాలకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్పల మధు, బలహీన వర్గాల ఐక్యవేదిక అధ్యక్షులు లచ్చ గౌడ్, ఓయూ జేఏసీ అధ్యక్షులు బొల్లెపల్లి స్వామి, బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మాదేశి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు

# బీహార్‌లో ఎన్నికల ఫలితాల తర్వాతే నిర్ణయం

- హంగ్ అసెంబ్లీ ఏర్పడితేనే పొత్తుపై ఆలోచిస్తా
- ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ వెల్లడి



హైదరాబాద్, నవంబర్ 8 (జనంసాక్షి) : బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత, ఒకవేళ హంగ్ అసెంబ్లీ ఏర్పడితేనే మహాకూటమితో కలిసే విషయంపై నిర్ణయం తీసుకుంటామని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ స్పష్టం చేశారు. ప్రస్తుతం తమ పూర్తి దృష్టి తమ అభ్యర్థులను గరిష్ఠ సంఖ్యలో గెలిపించడంపైనే ఉందని ఆయన తెలిపారు. ఎన్డీటీవీకి ఇచ్చిన 'వాక్ ది టాక్' ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "నవంబర్ 14న ఏం జరుగుతుందో నాకు తెలియదు. ఒకవేళ హంగ్ ఏర్పడితే, అప్పుడు కచ్చితంగా స్పందిస్తాం. మా కూటమి అభ్యర్థులు వీలైనన్ని ఎక్కువ స్థానాల్లో గెలిచేలా చూడటమే మా ప్రయత్నం. ఫలితాలు వచ్చినప్పుడు బీహార్ ప్రజల తీర్పు ఎలా ఉందో చూస్తాం" అని ఒవైసీ వివరించారు. బీహార్‌లోని ప్రతిపక్ష కూటమిలో ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలు ప్రధాన భాగస్వాములుగా ఉండగా, ఎన్డీఏలో బీజేపీ, జేడీయూ, లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్), హిందుస్థానీ అవామ్ మోర్చా, రాష్ట్రీయ లోక్ మోర్చా పార్టీలు ఉన్నాయి. 2020 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం 19 స్థానాల్లో పోటీ చేసి, ముస్లిం జనాభా అధికంగా ఉండే సీమాంచల్ ప్రాంతంలో ఐదు స్థానాలు గెలుచుకుంది. అయితే, ఆ తర్వాత నలుగురు ఎమ్మెల్యేలు ఆర్జేడీలో చేరిపోయారు. ఈసారి ఎంఐఎం 25 మంది అభ్యర్థులను బరిలోకి దించింది. తమ పార్టీ బీజేపీకి 'బీ-టీమ్' అని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా ఖండించారు. ఆ పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. "వారు నన్ను ఓట్లు చీల్చేవాడినని, బీ-టీమ్ అని అనడంలో అలసిపోరు. కానీ నరేంద్ర మోదీ మూడుసార్లు ప్రధాని అయ్యారనే విషయాన్ని ఎవరూ మాట్లాడరు. దానికి బాధ్యులెవరు? 450-500 స్థానాల్లో పోటీ చేసి మూడుసార్లు ఓడిపోయినప్పుడు ఇతరులను నిందించడం ఎందుకు? వారు ఆత్మవిమర్శ చేసుకోవాలి" అని ఒవైసీ ఘాటుగా స్పందించారు. బీహార్‌లో తొలి దశ పోలింగ్ రికార్డు స్థాయిలో 64.66 శాతంగా నమోదైంది. రెండో దశ పోలింగ్ నవంబర్ 11న జరగనుండగా, ఓట్ల లెక్కింపు నవంబర్ 14న చేపడతారు.




# నల్గొండ జిల్లాలో ఘోరప్రమాదం

- పూర్తిగా దగ్ధమైన ఇన్నోవా కారు!

నల్గొండ, నవంబర్8 (జనంసాక్షి) : తెలంగాణలోని నల్గొండ జిల్లాలో ఈ ఉదయం పెను ప్రమాదం తప్పింది. వేగంగా వెళ్తున్న ఓ ఇన్నోవా కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. క్షణాల్లోనే కారులో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. అయితే, అదృష్టవశాత్తు కారులో ప్రయాణిస్తున్న ఎనిమిది మంది సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే.. చిట్యాల మండలం గుండ్రాంపల్లి వద్ద హైదరాబాద్-విజయవాడ 65వ జాతీయ రహదారిపై ఈ ఘటన చోటుచేసుకుంది. ఓ ఇన్నోవా కారు యూటర్న్ తీసుకునే క్రమంలో అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ఆ వేగానికి కారు రోడ్డుపైనే పల్టీలు కొట్టింది. వెంటనే ఇంజిన్‌లో మంటలు చెలరేగి కారు మొత్తానికి వ్యాపించాయి. ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే ప్రయాణికులు అప్రమత్తమై కారులో నుంచి బయటకు దూకేశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. కానీ, అప్పటికే కారు పూర్తిగా కాలి బూడిదైంది. ఈ ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. కారును రోడ్డుపై నుంచి తొలగించే వరకు భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఈ ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# జూబ్లీ హిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయం : బల్మూరి



హైదరాబాద్ (జనంసాక్షి) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా రెహమత్ నగర్ డివిజన్, కార్మికనగర్ లో బీఆర్ఎస్, బీజేపీ, నుంచి 150 యువ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. రెహమత్ నగర్ డివిజన్ బీజేవైఎం జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, 180వ బూత్ నుంచి 80 మంది యువకులు, రెహమత్ నగర్ బీఆర్ఎస్ నాయకులు ఇబ్రహీం, 180వ బూత్ నుంచి 70 మంది అనుచరులు, యువ నాయకులతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని తెలిపారు. ఓటమి భయంతోనే బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ నేతలపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు.

# రేవంత్‌లో జూబ్లీహిల్స్ భయం

- ఓడితే పది ఊడడం ఖాయం
- ఇక్కడ గెలిపించేది హైదరాబాద్ అభివృద్దే
- మీడియా సమావేశంలో మాజీమంత్రి జగదీశ్ రెడ్డి



హైదరాబాద్, నవంబర్8 (జనంసాక్షి) : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలో భయం మొదలైందని.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల తర్వాత పదవీగండం పొంచి ఉందని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి అజెండాపైనే జూబ్లీహిల్స్ ప్రజలు ఓటు వేయబోతున్నారని జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన బీఆర్ఎస్ నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాగంటి గోపీనాథ్ తల్లితో ఎవరు మాట్లాడిస్తున్నారో అందరికీ తెలుసునన్నారు. రేవంత్ రెడ్డి ఓటమి భయంతో చేసే పనుల్లో ఇది ఒకటని.. రేవంత్ రెడ్డి డ్రగ్స్ మత్తులో మాట్లాడుతున్నట్లుగా ఉందన్నారు. రేవంత్ రెడ్డి సీఎంగా వచ్చాక డ్రగ్స్ సంబంధ నేరాలు ఎక్కువయ్యాయని.. పోలీస్ కమిషనర్లే నేరాల రేటు పెరిగిందని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపారన్నారు. సీఎం మానసిక స్థితి దెబ్బతిన్నట్లుందని.. సందర్భం లేకుండా మాట్లాడుతున్నారని.. ఆయనను చూసి సిగ్గు సిగ్గుపడేలా ఉందని విమర్శించారు. నిఘా పెట్టేందుకు కేసీఆర్ కమాండ్ కంట్రోల్ కడితే.. రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్‌లో కూర్చొని తమపై నిఘా పెడుతున్నాడని ఆయన ప్రశ్నించారు. ప్రగతిభవన్‌లో బుల్లెట్ ప్రూఫ్ కిటికీలు ఉంటే చూపించాలని సవాల్ విసిరారు. బుల్లెట్ ప్రూఫ్ కిటికీలు, కమాండ్ కంట్రోల్, సెక్రటేరియట్‌పై కమిషన్ వేయవచ్చు కదా.. బుల్లెట్ ప్రూఫ్ కిటికీలు చూపిస్తావా ప్రగతి భవన్‌ల ఎన్ని రూములున్నాయో చూపిస్తావా అంటూ ప్రశ్నించారు. దేశంలో ఎవరూ తిట్టని విధంగా వైఎస్సార్‌ను, సోనియా గాంధీని తిట్టింది రేవంత్‌రెడ్డియేనన్నారు. ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలను ఎన్ని రోజులు భయపెడుతావంటూ నిలదీశారు. ఏం చేసినా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవదని, రేవంత్ రెడ్డి చేసే తప్పులకు చరిత్ర క్షమించదన్నారు. రేవంత్ రెడ్డి నోటి దూలతో బీహార్ నుంచి వెల్లగొట్టే పరిస్థితి వచ్చిందని.. బిహార్ ఎన్నికల ప్రచారానికి రేవంత్ రెడ్డిని వద్దని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని పిలిపించుకున్నారన్నారు. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి పదవుల్లో ఉన్నారు కాబట్టి.. ఇద్దరు బ్యాడ్ బ్రదర్స్ అన్నారు.

# కాకినాడ జిల్లాలో కారు బీభత్సం

- ముగ్గురు మృతి, చిన్నారులకు గాయాలు

కాకినాడ, నవంబర్8 (జనంసాక్షి) : కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం సోమవరం వద్ద 216 నెంబర్ జాతీయ రహదారిపై శనివారం ఉదయం కారు బీభత్సాన్ని సృష్టించింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, ఏడుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అన్నవరం వైపు నుంచి రాజమహేంద్రవరం వైపునకు వెళ్తున్న పెళ్లి బృందం కారు టైరు ఫంక్చర్ అయ్యింది. దీంతో అదుపుతప్పిన ఆ కారు హైవే బస్టాప్ వద్ద బస్సు కోసం చూస్తున్న వారిపైకి దూసుకు పోయింది. అంతటితో ఆగకుండా హైవే పక్కన బైకును, మూడు చక్రాల రిక్షాను ఢీకొట్టింది. దీంతో సోమవరం గ్రామానికి చెందిన మోర్త ఆనందరావు (60) మోర్త కొండయ్య (30), ఏలేశ్వరం గ్రామానికి చెందిన బొప్పాయి కాయలు అమ్ముకునే కాకాడ రాజు (60) మృతి చెందారు. అలాగే బస్సు కోసం వేచి చూస్తున్న కొండ్రపు చైతన్య, చీపురుపల్లి స్రవంతి, బత్తిన భద్రరావు తీవ్రగాయాలు కాగా, మరో నలుగురుకి గాయాలయ్యాయి. ఘటన స్థలానికి ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ చేరుకుని క్షతగాత్రులను ప్రత్తిపాడు ఆసుపత్రికి పంపించారు. మెరుగైన వైద్యం అందించాలని ఎంఎల్ఎ అధికారులను ఆదేశించారు.

# యూరేషియా ఆర్థిక సమాఖ్య తూర్పు సహకారానికి కొత్త దారి

**సోవియట్ యుగం ముగిసిన తరువాత తూర్పు యూరోపా, మధ్య ఆసియా దేశాలు తమ ఆర్థిక సంబంధాలను పునర్నిర్మించుకోవాలన్న ప్రయత్నంలో పుట్టుకొచ్చిన గొప్ప ఆలోచన యూరేషియా ఆర్థిక సమాఖ్య. 2015లో ఏర్పడిన ఈ సమాఖ్యలో రష్యా, బెలారస్, ఆర్మేనియా, ఖజాఖస్తాన్, కిర్గిజిస్తాన్ దేశాలు ఉన్నాయి. ఈ దేశాలు వస్తువులు, సేవలు, మూలధనం, శ్రామికశక్తి స్వేచ్ఛాయుతంగా సంచరించడానికి అనుకూల వాతావరణాన్ని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. సభ్య దేశాల మధ్య ఆర్థిక విధానాలను సమన్వయం చేయడం, సామూహిక అభివృద్ధి దిశగా అడుగులు వేయడం ఈ సమాఖ్య ప్రధాన ధ్యేయం.**



జనంసాక్షి

యూరేషియా ప్రాంతంలో సహకార భావన కొత్తది కాదు. 1990ల ప్రారంభంలోనే స్వతంత్ర దేశాలుగా మారిన మాజీ సోవియట్ గణరాజ్యాలు పరస్పర ఆధారిత ఆర్థిక వ్యవస్థను మళ్లీ కట్టిపడేయాలనే ప్రయత్నం చేశాయి. 1995లో రష్యా, బెలారస్, ఖజాఖస్తాన్ కస్టమ్స్ ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా మొదటి అడుగు వేసాయి. తరువాత 2000లో కిర్గిజిస్తాన్, తజికిస్తాన్‌లను చేర్చుకుని యూరేషియన్ ఆర్థిక సమాజం ఏర్పడింది. ఇది భవిష్యత్తులో మరింత విస్తృతమైన ఆర్థిక బంధానికి పునాది వేసింది.

కాలక్రమేణా సహకారం మరింతగా పెరిగింది. రష్యా, బెలారస్, ఖజాఖస్తాన్ దేశాలు ఒకే విధమైన కస్టమ్స్ విధానాలు, సుంకాలు అమలు చేయడం ప్రారంభించాయి. 2015లో ఆర్మేనియా, కిర్గిజిస్తాన్ చేరడంతో యూరేషియా ఆర్థిక సమాఖ్య పూర్తి రూపాన్ని సంతరించుకుంది. ఈ సమాఖ్యలో అత్యున్నత స్థాయిలో సుప్రీం కౌన్సిల్, ప్రభుత్వాధినేతల మండలి, ఆర్థిక కమిషన్, న్యాయస్థానం వంటి నాలుగు కీలక సంస్థలు పని చేస్తున్నాయి. ఇవి విధానాలు, నియంత్రణ, న్యాయపరమైన పర్యవేక్షణ వంటి అంశాలను సమన్వయం చేస్తున్నాయి.

రష్యా ఈ సమాఖ్యలో ప్రధాన శక్తిగా నిలిచి ఉంది. మొత్తం వాణిజ్యంలో దాదాపు డెబ్బై శాతం వాటా రష్యాదే. ఆర్థిక పరంగా మాత్రమే కాకుండా వ్యూహాత్మకంగా కూడా రష్యా ఈ సమాఖ్యను పాశ్చాత్య ప్రభావానికి ప్రత్యామ్నాయ వేదికగా ఉపయోగిస్తోంది. ఈ సమాఖ్య చైనా ప్రారంభించిన బెల్ట్ అండ్ రోడ్ ప్రణాళికతోనూ, ఉత్తర%-%దక్షిణ రవాణా మార్గ ప్రాజెక్టుతోనూ అనుసంధానమైంది. ఇది తూర్పు ఆసియా, యూరప్ మధ్య వ్యూహాత్మక సేతగా మారుతోంది.

2018లో చైనాతో ఈ సమాఖ్యకు సంబంధం ఏర్పడటం రష్యా-చైనా మధ్య పరస్పర ప్రయోజనాలను ప్రతిబింబించింది. అదే సంవత్సరం దక్షిణ ఆసియా దేశాల సంఘంతో అవగాహన పత్రం కుదుర్చుకోవడం ద్వారా రష్యా పాశ్చాత్య ఒత్తిడులనుంచి దూరంగా తూర్పు దిశగా దృష్టి మలిచింది.

సభ్య దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు క్రమంగా పెరిగాయి. 2015లో నలభై ఐదు బిలియన్ డాలర్లుగా ఉన్న అంతర్గత వాణిజ్యం 2021 నాటికి డెబ్బై బిలియన్ డాలర్లకు చేరింది. ఏకీకృత కస్టమ్స్ విధానాలు, పన్ను సంస్కరణలు, శ్రామిక మార్కెట్ స్వేచ్ఛ వంటి చర్యలు దీనికి దోహదపడ్డాయి. కార్మికులు దేశాల మధ్య స్వేచ్ఛగా సంచరించగలగడం, కొరత ఉన్న ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరగడం వంటి మార్పులు ఈ సమాఖ్యకు కొత్త ఊపును ఇచ్చాయి. ఖజాఖస్తాన్ తన మార్కెట్‌లను విస్తరించుకోగా, ఆర్మేనియా, కిర్గిజిస్తాన్ వ్యవసాయం, ఖనిజాలు, తేలికపాటి పరిశ్రమల్లో ఎగుమతులను పెంచాయి.

అయితే 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఈ సమాఖ్య కార్యకలాపాలపై గాఢ ప్రభావం చూపింది. సభ్య దేశాలు రష్యా చర్యలను బహిరంగంగా ఖండించకపోయినా, జాగ్రత్త వైఖరిని పాటించాయి. బెలారస్ మాత్రమే రష్యాకు స్పష్టమైన మద్దతు ప్రకటించగా, మిగిలిన దేశాలు రాజకీయ సమతుల్యతను కాపాడేందుకు తటస్థతను అవలంబించాయి.

**ఈ పరిస్థితుల్లో యూరేషియా ఆర్థిక సమాఖ్య భవిష్యత్తు ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంది. పాశ్చాత్య ఆంక్షలు రష్యా ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తున్నప్పటికీ, ఈ సమాఖ్య సభ్య దేశాల మధ్య పరస్పర సహకారం కొనసాగడం తూర్పు ప్రాంతీయ సమతుల్యతకు బలాన్ని ఇస్తోంది. సామూహిక అభివృద్ధి, సాంకేతిక మార్పిడి, వాణిజ్య విస్తరణ లక్ష్యాలను నిలబెట్టుకుంటూ యూరేషియా సమాఖ్య తూర్పు ప్రపంచ ఆర్థిక పటంలో ఒక కొత్త అధ్యాయం రాయడానికి సిద్ధమవుతోంది.**



డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

# జోహ్రాన్ మమ్దానీ గెలుపు - నవచరిత్రకు మలుపు

అమెరికాలో ఇటీవల జరిగిన మేయర్ మరియు గవర్నర్ ఎన్నికల్లో డెమొక్రాట్స్ విజయ దుందుంభి మోగించారు. ఈ విజయాలను ట్రంప్ పాలనా విధానాలకు పెద్ద ఎదురుదెబ్బగా భావించవచ్చు. ముఖ్యంగా డోనాల్డ్ ట్రంప్ అమెరికాకు రెండవసారి అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత జరిగిన ఈ మొదటి ప్రధాన ఎన్నికల ప్రక్రియ ద్వారా ప్రజానీకం ఆయన విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని చాలా స్పష్టంగా విదితమవుతూనే ఉంది అని చెప్పవచ్చు.

అమెరికాలో అతిపెద్ద నగరం, ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ రాజధాని అయిన న్యూయార్క్ నగర మేయర్ ఎన్నికలలో డెమొక్రట్ పార్టీ తరపున డెమొక్రటిక్ సోషలిస్టుగా పరిగణించబడే మొదటి దక్షిణాసియా, మొదటి భారతీయ సంతతి, మొదటి ముస్లిం అభ్యర్థి మరియు క్వీన్స్ అసెంబ్లీ సభ్యుడు అయిన 34 ఏళ్ల జోహ్రాన్ మమ్దానీ తొలి సోషలిస్టు మేయర్‌గా విజయం సాధించి నవ చరిత్రకు మలుపుగా నిలిచారు. ఆయన అమెరికాలో సరికొత్త రాజకీయాలకు నాంది పలికాడు అని నిర్దిష్టంగా చెప్పవచ్చు. 1892 తరువాత ఎన్నికైన ఒక యువ మేయర్‌గా కూడా జోహ్రాన్ మమ్దానీ సరికొత్త చరిత్ర సృష్టించి యువతకు ఆదర్శంగా నిలిచారు అని సగర్వంగా చెప్పవచ్చు. న్యూయార్క్ రాష్ట్ర మాజీ గవర్నర్ ఆండ్రూ క్యూమో మరియు రిపబ్లికన్ అభ్యర్థి కర్టిస్ స్లివాను ఓడించి జోహ్రాన్ మమ్దానీ విజయం సాధించడం యావత్ అమెరికా చరిత్రలోనే విశిష్ట ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.



జనంసాక్షి

*'అమెరికాలో సామ్రాజ్యవాద శక్తులు విజృంభిస్తున్న వేళ న్యూయార్క్ మేయర్ గాను జోహ్రాన్ మమ్దానీ గెలుపు ప్రపంచవ్యాప్తంగా వామపక్ష శక్తులకు ఎడారిలో ఒయాసిస్సుల నూతన ఉత్సాహాన్ని అందించింది' అని నిర్దిష్టంగా చెప్పవచ్చు. అంతిమంగా 'న్యూయార్క్ మేయర్ గాను జోహ్రాన్ మమ్దానీ గెలుపు ప్రపంచవ్యాప్తంగా సోషలిస్ట్ శక్తుల ప్రాముఖ్యతను ప్రపంచ వేదిక మీదికి తీసుకువచ్చి నవచరిత్రకు మలుపుగా నిలిచింది' అని ఘంటాపథంగా చెప్పవచ్చు.*

జోహ్రాన్ మమ్దానీ 1991 అక్టోబర్ 18 నాడు మహమూద్ మమ్దానీ, మీరా నాయర్ దంపతులకు ఉగాండాలోని కంపాలాలో జన్మించారు. ఆయన తల్లి మీరా నాయర్ ప్రముఖ భారతీయ అమెరికన్ దర్శకురాలుగా ప్రసిద్ధి పొందారు. జోహ్రాన్ మమ్దానీ ఏడేళ్ల వయసులో తల్లిదండ్రులతో కలిసి న్యూయార్క్‌కు వెళ్లి 2018 లో అమెరికా పౌరసత్వం పొందాడు. ఆయన బౌడోయిన్ కళాశాల నుండి ఆఫ్రికన్ స్టడీస్‌లో డిగ్రీతో పట్టభద్రులయ్యారు. 2020లో తొలిసారిగా న్యూయార్క్ రాష్ట్ర అసెంబ్లీ సభ్యుడిగా ఆయన ఎన్నికయ్యాడు.

జోహ్రాన్ మమ్దానీ సామ్రాజ్యవాద దేశంలో తనకు తాను 'డెమొక్రటిక్ సోషలిస్ట్' అని సగర్వంగా చెప్పుకున్నారు. అయితే డెమొక్రాటిక్ పార్టీ తరపున న్యూయార్క్ మేయర్ అభ్యర్థిత్వానికి పోటీపడిన పదకొండు మందిని వెనక్కునెట్టి జూన్ 24 నాడు మమ్దానీ ఎన్నిక కావడం నుండి మేయర్ ఎన్నికల చివరి నాటి వరకు అధ్యక్షుడు ట్రంప్ ఆయనను లక్ష్యంగా చేసుకుని 'జ్యూ హేటర్' గాను, 'కమ్యూనిస్ట్' గాను, రాడికల్ డెమొక్రటిక్ గాను, యూదు వ్యతిరేకుడు గాను రకరకాలుగా గాఢమైన విమర్శలతో అభివర్ణించాడు. 'జోహ్రాన్ మమ్దానీ గెలిస్తే అమెరికన్ సమాజంలో ఆర్థిక, సామాజిక విపత్తు సంభవిస్తుంది అని, భయోత్పాతాలు సృష్టించబడతాయి' అని అధ్యక్షుడు ట్రంప్ ప్రజలను ఆందోళనలకు గురి చేసిన తీరు అహేతుకతకు అద్దం పట్టింది అని స్పష్టీకరించవచ్చు. అంతిమంగా న్యూయార్క్‌కు చట్టబద్ధంగా రావాల్సినవి తప్ప ఫెడరల్ ఫండింగ్ ఇవ్వకుండా ఆపివేస్తాను అని ట్రంప్ బెదిరించినను ఆ బెదిరింపులను ఖాతరు చేయని న్యూయార్క్ ప్రజలు జోహ్రాన్ మమ్దానీకే పట్టం కట్టడం పట్ల ప్రజలకు ఆయన పట్ల ఉన్న విశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తుంది అని ఘంటాపథంగా చెప్పవచ్చు.

న్యూయార్క్ నగరంలో 'ప్రజా సంక్షేమమే ధ్యేయం' అని జోహ్రాన్ మమ్దానీ ప్రకటించారు. విద్య, వైద్యం, గృహ వసతి వంటి మౌలిక రంగాలు ప్రైవేటీకరించ బడడం మూలంగా ముఖ్యంగా శ్రామిక ప్రజానీకం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై దృష్టి సారించి ఆరోగ్యం, పబ్లిక్ స్కూళ్ల బలోపేతం, ఇంటి అద్దెల నియంత్రణ, కనీసవేతన అమలు, ఉచిత ప్రజా రవాణా, కార్మిక హక్కుల అమలు మరియు వలస కుటుంబాల వారికి రక్షణ కల్పించడం మొదలైన హామీలు ఆయన ప్రకటించారు. ధనికులపై పన్నులు పెంచి, ఆ నిధులతో ప్రభుత్వ కార్యక్రమాలకు నిధులు సమకూరుస్తానని ఆయన వాగ్దానం చేయడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. ఆ రకంగా ఆయన ప్రకటించిన ప్రజా సంక్షేమ హామీలు ప్రజలను విశేషంగా ఆకట్టుకోవడం మూలంగా ఆయనను విజయం సులువుగానే వరించింది అని చెప్పవచ్చు. ఉదారవాద పురోగామి ఎజెండాతో ప్రచారం నిర్వహించిన జోహ్రాన్ మమ్దానీకి ప్రజలు పట్టం కట్టడం 'డెమొక్రటిక్ పార్టీకి నూతన ఉత్సాహాన్ని ఇచ్చింది' అని నిస్సందేహంగా చెప్పవచ్చు.

జోహ్రాన్ మమ్దానీ మేయర్ గాను ఎన్నిక కాగానే భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ మాటలను గుర్తు చేసుకున్నారు. ముఖ్యంగా 'ఎన్నికల్లో విజయం ఓ చారిత్రాత్మక క్షణం. అణచివేతకు గురైన దేశ ఆత్మ జాగృతమై తన గొంతుక వినిపించిన అద్భుత క్షణం ఇది. ఈ కొత్త శకంలో న్యూయార్క్ ప్రజలు స్పష్టత, దార్శనికత, ధీరత్వంతో కూడిన నాయకత్వాన్ని చూస్తారు. పాత శకాన్ని వదిలి కొత్త శకాన్ని అనుసరించినప్పుడు సుదీర్ఘంగా అణచివేతకు గురైన జాతి గళం విప్పినప్పుడు ఇలాంటి క్షణాలు చాలా అరుదుగా మాత్రమే సంభవిస్తాయి. ఇప్పుడు మనం ఒక నవ శకంలోకి అడుగుపెడుతున్నాం. ఈ కొత్త శకంలో న్యూయార్క్ ప్రజలు స్పష్టత, దార్శనికత, ధీరత్వంతో కూడిన నాయకత్వాన్ని చూస్తారు' అనే నెహ్రూ వ్యాఖ్యలను ఆయన ఉటంకించడం తద్వారా నవచరిత్రకు మలుపుగా నిలిచారు అని చెప్పవచ్చు. ఆ క్రమంలోనే 'న్యూయార్క్ నగర మేయర్ ఎన్నిక రాజకీయ రాజవంశాన్ని కూల్చివేసింది. ఇకపై మా పోరు మరింతగా పెరుగుతుంది. ఈ తీర్పు మార్పుకు సంకేతంగా నిలిచింది. మా భవిష్యత్తు మా చేతుల్లోనే ఉంది' అని జోహ్రాన్ మమ్దానీ వ్యాఖ్యానించడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు.

అమెరికాలో సంప్రదాయ వాద భావజాలం వేళ్లూనుకుంటున్న తరుణంలో వామపక్ష సమర్థకులు డెమొక్రటిక్ పార్టీ వైపుగా పయనించడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు. 'డెమొక్రటిక్ పార్టీలో ఉన్న పురోగామి శక్తులు నీరుగారిపోకుండా మరింతగా తమ స్థానాన్ని పటిష్టపరుచుకొనేందుకు జోహ్రాన్ మమ్దానీ సాధించిన విజయం ఎంతగానో స్ఫూర్తినిస్తుంది' అని చెప్పవచ్చు. పెట్టుబడిదారి మరియు సామ్రాజ్యవాద విధానాలకు 'ప్రత్యామ్నాయ సంకేతం'గా జోహ్రాన్ మమ్దానీని భావించవచ్చు. అయితే ఆయన గెలుపుని స్వల్ప విజయంగానే భావించవచ్చు. ఏది ఏమైననూ డెమొక్రటిక్ పార్టీలోనే అనేక సవాళ్లను అధిగమించి ఆయనే సాధించిన విజయం ప్రపంచవ్యాప్తంగా 'కమ్యూనిస్టులకు కాంతిరేఖ'గా కనిపించడం మూలంగా హర్షాతిరేకాలు మిన్నంటాయి. మొత్తంగా న్యూయార్క్ మేయర్ ఎన్నిక అమెరికా చరిత్రలోనే విశిష్ట ప్రాధాన్యతని సంతరించుకుంది. నేడు అమెరికాలోని ప్రజానీకం ముఖ్యంగా యువతి కమ్యూనిజంపై ఆసక్తిని కనబరచడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. ఈ క్రమంలోనే 'అమెరికాలో సామ్రాజ్యవాద శక్తులు విజృంభిస్తున్న వేళ న్యూయార్క్ మేయర్ గాను జోహ్రాన్ మమ్దానీ గెలుపు ప్రపంచవ్యాప్తంగా వామపక్ష శక్తులకు ఎడారిలో ఒయాసిస్సుల నూతన ఉత్సాహాన్ని అందించింది' అని నిర్దిష్టంగా చెప్పవచ్చు. అంతిమంగా 'న్యూయార్క్ మేయర్ గాను జోహ్రాన్ మమ్దానీ గెలుపు ప్రపంచవ్యాప్తంగా సోషలిస్ట్ శక్తుల ప్రాముఖ్యతను ప్రపంచ వేదిక మీదికి తీసుకువచ్చి నవచరిత్రకు మలుపుగా నిలిచింది' అని ఘంటాపథంగా చెప్పవచ్చు.



జె.జె.సి.పి బాబూరావు
రీసెర్చ్ స్కాలర్,
సెల్: 94933 19690

## పక్షులు

కాయితాలకొమ్మల మీద నా అక్షరాలపక్షులు
సమరవీరుల అమరయోధుల సిద్ధాంతాల్ని
పాటలుగా పాడుకుంటూ
నిశ్శబ్దాన్ని నరుక్కుంటూ
మాయదారివ్యవస్థకి అదేం పోయేరోగమో కానీ
నా పక్షుల చుట్టూ ఊచల్ని ఉంచింది
ఆంక్షల్ని విధించింది
నోళ్ళు తెరవకండని శాసించింది
నా పక్షులకు భయం లేదు
ఒకటే ఆలోచన
ఊచల ఊపిరి ఆర్పుదామని
ఉక్కుముక్కుల్తో ఎదిరిద్దామని
దిక్కుల్లోకి ఎగురుదామని

**కోటం చంద్రశేఖర్**
**9492043348**

జనంసాక్షి

## అంతా నీ ఇష్టం

చీకట్లో మగ్గుతావో, వెలుగుల్లో మెరుస్తావో..
ఓటమితో కృంగిపోతావో, గెలుపుకోసం కృషిచేస్తావో..

అజ్ఞానంలో కునారిల్లుతావో.. విజ్ఞానంతో వర్ధిల్లుతావో
పాపాలు మూటకట్టుకుంటావో, పుణ్యాలు
ప్రాప్తించుకుంటావో..

పరువు పోగొట్టుకుంటావో, పేరు తెచ్చుకుంటావో..
గుడ్డిగా అనుసరిస్తావో, పారజూచి ప్రవర్తిస్తావో..
మనుజులను బాధపెడతావో, మనసులను
దోచుకుంటావో..
పిచ్చిగా జీవితం గడుపుతావో, తెలివితో మనుగడ
సాగిస్తావో..

అబద్ధాలు చెబుతావో, నిజాలు వెల్లడిస్తావో
చేదును పంచుతావో, తీపిని తినిపిస్తావో
ద్వేషము రగిలిస్తావో, ప్రేమను పంచుతావో
చిగురించి పచ్చబడతావో, పండిపోయి రాలిపోతావో

లేనివాటికి వెంపర్లాడుతావో, ఉన్నవాటితో ఆనందిస్తావో
ఉత్తమాటలు చెబుతావో, గట్టి మార్గము ఎన్నుకుంటావో
ముళ్ళబాటలో నడుస్తావో..
పూలపథంలో పయనిస్తావో..
సొంతలాభము కోరుకుంటావో..
సమాజశ్రేయస్సు ఆశిస్తావో.. నీ ఇష్టం.

నీ మనసే నీ అదృష్టం, నీ చేతలే నీ ఐశ్వర్యం –
అంతా నీ ఇష్టం... కానీ..
నీ ఇష్టమే నీ భవిష్యత్తు –గుర్తించుకో.
నీ భవితవ్యం నీ చేతుల్లోనే నిక్షిప్తం
నీ జీవితం నీ నిర్ణయాల ప్రతిబింబం..
గుర్తించుకో..

**గుండ్లపల్లి, రాజేంద్రప్రసాద్**

జనంసాక్షి

# ఓటు దోపిడీ నుంచి యువత మౌనం వరకు..

భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పేరొందింది. కానీ ఇటీవల కాలంలో ఎన్నికల వ్యవస్థపై వస్తున్న ఆరోపణలు ఆ గొప్పతనాన్ని ప్రశ్నిస్తున్నాయి. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నవంబర్ 5, 2025న ఢిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశం దేశ రాజకీయాల్లో ఒక హైడ్రోజన్ బాంబు పేల్చినట్టు సంచలనం సృష్టించింది. "హెచ్ ఫైల్స్" పేరుతో హర్యానా ఎన్నికల్లో 25 లక్షల నకిలీ ఓటర్లు ఉన్నట్టు ఆయన ఆధారాలతో సహా రుజువులు చూపుతూ విస్పష్టమైన ఆరోపణలు చేశారు. ఇది కేవలం ఒక రాష్ట్ర సమస్య మాత్రమే కాదు, మొత్తం భారత ఎన్నికల వ్యవస్థ ఎదుర్కొంటున్న సంక్షోభానికి అద్దం పడుతోంది. సామాజిక మాధ్యమాల్లో ఈ ఆరోపణలు విస్తృతంగా చర్చనీయాంశమయ్యాయి, కానీ ప్రధాన స్రవంతి మీడియాలో మాత్రం ఆశ్చర్యకరమైన మౌనం నెలకొంది. ఈ నేపథ్యంలో ఎన్నికల మోసం, యువత నిర్లక్ష్యం, మీడియా పాత్ర, ఎన్నికల కమిషన్ తటస్థత వంటి అంశాలు దేశ భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ వ్యాసంలో ఈ సమస్యలను సునిశితంగా, లోతుగా పరిశీలిస్తూ, పరిష్కార మార్గాలను కూడా సూచిస్తుంది.

**రాహుల్ గాంధీ ఆరోపణలు**

**ఒక రాష్ట్రం నుంచి దేశవ్యాప్త ఆందోళన దిశగా**

రాహుల్ గాంధీ చూపిన ఆధారాలు అసాధారణం. హర్యానాలో మొత్తం 2 కోట్ల ఓటర్లలో దాదాపు 12.5 శాతం అంటే 25 లక్షల ఓట్లు నకిలీవని ఆయన రుజువులతో చెప్పారు. అందులో 5.21 లక్షల డూప్లికేట్ ఓట్లు, 1.24 లక్షల ఫేక్ ఫోటోలు, ఒకే చిరునామాకు వందల మంది ఓటర్లు జత చేయబడినట్టు స్పష్టమైన డాక్యుమెంట్లు చూపించారు. ఉదాహరణకు, రాయ్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక బ్రెజిలియన్ మోడల్ ఫోటోను 22 సార్లు వేర్వేరు పేర్లతో ఉపయోగించారని ఆధారాలు బయటపెట్టాయి. ఇది కాంగ్రెస్ పార్టీకి గెలుపు దక్కాల్సిన చోట ఓటమిని తెచ్చిన "సెంట్రలైజ్డ్ ఆపరేషన్" అని ఆయన వివరించారు.

### భారత ప్రజాస్వామ్యంపై దాడి

కానీ ఇది హర్యానాకు మాత్రమే పరిమితం కాదు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, బిహార్ రాష్ట్రాల్లోనూ ఇదే




జనంసాక్షి

తరహా డిజిటల్ దోపిడీ జరుగుతోందని రాహుల్ గాంధీ హెచ్చరించారు. ఈ ఆరోపణలు గతంలో కూడా వచ్చాయి %-% 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలోనూ ఇలాంటి ఫిర్యాదులు ఉన్నాయి. ఎన్నికల కమిషన్ వాటిని "ఆధారరహితం" అంటూ కొట్టిపారేసింది. అయితే ప్రజల్లో మాత్రం అపనమ్మకం పెరిగిపోతోంది. సర్వేలు చూస్తే, దాదాపు 40 శాతం మంది ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై (ఈవీఎం)ల పైన నమ్మకం కోల్పోయారు. ఇలాంటి ఆరోపణలు రాజకీయ పార్టీల మధ్య విభేదాలను మాత్రమే పెంచుతున్నాయా లేక నిజంగా వ్యవస్థలో లోపాలున్నాయా అనేది పెద్ద ప్రశ్న.

**ఈవీఎంలు విశ్వసనీయమా? :**

**అభివృద్ధి చెందిన దేశాలు బ్యాలెట్ పేపర్ వైపు కు ఎందుకు మళ్లాయి?**

రాహుల్ గాంధీ ఈవీఎంలు అవిశ్వసనీయమని, అభివృద్ధి చెందిన దేశాలు బ్యాలెట్ పేపర్‌కు తిరిగాయని గట్టిగా వాదించారు. ఇది కేవలం ఆరోపణ మాత్రమే కాదు, వాస్తవం కూడా. జర్మనీ 2009లో ఈవీఎం లను అసాధారణమని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. నెదర్లాండ్స్, యూకే, ఫ్రాన్స్, అమెరికా చాలా రాష్ట్రాలు పూర్తిగా బ్యాలెట్ పేపర్‌కు మళ్లాయి. హ్యాకింగ్ ల ప్రమాదం వల్ల. భారత్‌లో వోటర్ వెరిఫైడ్ పేపర్ ఆడిట్ ట్రైల్ (వీవీపీఏటీ) ఉన్నా, పూర్తి వెరిఫికేషన్ జరగడం లేదు. ఈవీఎంలు ఖర్చులు తగ్గిస్తాయి, త్వరగా ఫలితాలను ఇస్తాయి. అందులో సందేహం లేదు. కానీ ఈవీఎంలలో పారదర్శకత (ట్రాన్స్పరెన్సీ) లోపిస్తోంది. యూరప్‌లో 90 శాతం దేశాలు ఇప్పటికీ పేపర్ బ్యాలెట్‌నే వాడుతున్నాయి. మనం పేపర్‌కు మళ్లితే లాజిస్టిక్ సమస్యలు వస్తాయి. కానీ, ప్రజల నమ్మకం మాత్రం బలపడుతుంది. ఇది ఒక ఆలోచనాత్మక చర్చకు తెరలేపాల్సిన అంశం.

**యువత మౌనం:**

ప్రజాస్వామ్యానికి అతి పెద్ద ముప్పు భారత జనాభాలో 60 శాతం మంది 35 ఏళ్ల లోపు యువత ఉన్నారు. అయినా వారి రాజకీయ అవగాహన ఆందోళనకరంగా తక్కువ స్థాయిలో ఉంది. నిరుద్యోగం రేటు 16-18 శాతం దాటింది. చదువుకున్న యువకుల్లో 66 శాతం మందికి ఉద్యోగాలు లేవు. వీరు సినిమా హీరోల ఫ్యాన్ పేజీలు, మొబైల్ రీల్స్, క్రికెట్, జూదం, సెల్ ఫోన్ లో వీడియో గేమ్స్,ఇతర వినోద కార్యక్రమాలు చూడటం, మాదక ద్రవ్యాల మత్తులో మునిగిపోతున్నారు. ఓటు హక్కు గురించి ఆలోచించడానికి వారికి సమయం లేదు.ఆసక్తి అంతకన్నా లేదు . కానీ ఎవరు కాదన్నా, అవునన్నా రేపటి దేశ భవిష్యత్తు వారి చేతిలోనే ఉంది.2019లో 67 శాతం యువత ఓటు వేసింది. కానీ 2024 తర్వాత ఆ సంఖ్య స్తబ్దుగా ఉంది. క్రిందికి దిగజారుతోంది.

ఈ మౌనం వ్యక్తిగతంగా వారికి, వారి కుటుంబాలకు, వారు నివసించే సమాజానికి మెత్తగా దేశానికే ప్రమాదకరం. ఎందుకంటే అన్యాయం మౌనాన్నే కోరుకుంటుంది. యువత సెల్ఫీలు, రీల్స్‌తో సంతృప్తి పడుతుంటే దేశ భవిష్యత్తును కొందరు స్వార్థ పరులు వివిధ పేర్లతో, విభిన్న పద్ధతుల్లో దోచుకుంటున్నారు. నిరుద్యోగం, అసమానతలు వారిని రాజకీయంగా నిర్లిప్తుల్ని చేస్తున్నాయి. యువత మేల్కొంటేనే ప్రజాస్వామ్యం బలపడుతుంది. లేకపోతే ఈ మౌనం దేశాన్ని నియంతృత్వం వైపు నెట్టే ప్రమాదం ఉంది.

**ఎన్నికల కమిషన్-తటస్థత ముసుగులో భాగస్వామ్యం:**

ఒకప్పుడు ప్రజాస్వామ్య ప్రతీకగా ఉన్న ఎన్నికల కమిషన్ ఇప్పుడు పాలకపార్టీకి నిశ్శబ్ద భాగస్వామిగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.సీసీటీవీ ఫుటేజ్ 45 రోజుల్లో డిలీట్ అవుతుంది, ఫేక్ ఫోటోలు మాత్రం ఒక్క రోజుల్లోనే తొలగించబడుతున్నాయి. ఇది సిస్టమాటిక్ దోపిడీలా కనిపిస్తోంది.

**తిరుగుబాటు ఎందుకు లేదు? మార్గాలు ఏమిటి?**

ప్రజలు భయం, నిర్లక్ష్యం, మీడియా ప్రచారం, కోర్టు ఆలస్యాలు, పేదరికం వల్ల అన్ని రకాల అవమానాలు, నిందలు, బాధలు భరిస్తూ మౌనంగా ఉంటున్నారు.ఇప్పుడం పరిష్కారం కోసం మూడు మార్గాలు మాత్రమే మిగిలాయి:

**1. యువతలో చైతన్యం:**
రాజ్యాంగ అవగాహన, ఓటు హక్కు క్యాంపెయిన్లు నిర్వహించాలి. యువకులు రీల్స్ మానేసి రాజకీయ చర్చల్లో పాల్గొనాలి.
2.విపక్షాల ఐక్యత: అన్ని వర్గాలు స్వార్థాలు పక్కనపెట్టి ప్రజాస్వామ్య రక్షణ కోసం ఒక్కటవ్వాలి.
3. న్యాయవ్యవస్థ చొరవ: సుప్రీం కోర్టు స్వయంగా ఈవీఎం లకు 100 శాతం వీవీపీఏటీ వెరిఫికేషన్ కు ఆదేశించాలి.


భారత ప్రజాస్వామ్యం కేవలం పుస్తకాల్లో మాత్రమే కాదు, ప్రజల జీవనాడుల్లో ఉండాలి. యువత మేల్కొంటేనే దేశం నియంతృత్వం నుంచి బయటపడుతుంది. ఇది మన భవిష్యత్తు. మనం కలిసికట్టుగా ఎదురునిలబడాలి. రాజకీయ చైతన్యం, ప్రశ్నించే ధైర్యం, తోటి మనుషుల పట్ల ప్రేమ ఉన్నప్పుడే భారత్ నిజమైన గౌరవప్రదమైన ప్రజాస్వామ్య దేశంగా నిలుస్తుంది.



**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**
**9849328496**

**రాజకీయ పార్టీల ఎన్నికల ఆటలు**

బిర్యానీ నుంచి మద్యం వరకు ప్రతి ఎన్నికల్లో ఒకే నాటకం. ఓటర్లను ఆదర్శాలతో కాకుండా బిర్యానీ ప్యాకెట్లు, మద్యం సీసాలు, డబ్బు నోట్లతో ఆకర్షిస్తారు. ఇది యువతను నైతికంగా బానిసలుగా మారుస్తోంది. ఉద్యమాలు కూడా ఇప్పుడు "పెట్టుబడి"తో నడిచే ప్రదర్శనా రూలుగా మారాయి. ఎన్నికల కమిషన్ నివేదికలను చూస్తే 2024లో ఇలాంటివి వేల కేసులు పట్టుబడ్డాయి కానీ శిక్షలు మాత్రం చాలా తక్కువ. ఇది ఆదర్శ రాజకీయాలకు గొడ్డలిపెట్టు.




### మీడియా మౌనం:




సత్యం కంటే పార్టీ లాయల్టీ ప్రధానమై... కొన్ని ప్రముఖ మీడియా చానెళ్లు రాహుల్ గాంధీ ఆరోపణలను పూర్తిగా నిర్లక్ష్యం చేశాయి. సత్యాన్ని చూపించకుండా కేవలం పేయిడ్ వార్తలు, ప్రాపగాండా ప్రచారాలకు మాత్రమే ప్రసారం చేస్తున్నాయి. ఇప్పుడు వార్త స్వేచ్ఛాయుతంగా లేదు, "పార్టీ స్వేచ్ఛ" మాత్రమే మిగిలింది. మీడియా ప్రజాస్వామ్యానికి ఆక్సిజన్ ఇవ్వాల్సింది, కానీ తప్పుడు వార్తలు, అసత్య ప్రచారాలకు, వ్యాపార , వాణిజ్య ప్రకటనలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ నిజాన్ని తొలగిస్తోంది.

# లైంగిక దాడి కేసును ఛేదించిన పోలీసులు

- నిందితుడి సెల్‌ఫోన్‌లో మరిన్ని దారుణాలు
- లోతుగా విచారణ జరుపుతున్న పోలీసు ఉన్నత అధికారులు
- మోమిన్‌పేట పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదు

**వికారాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 8 (జనం సాక్షి) :** పోలీసులపై అనేక అవినీతి ఆరోపణలు ఉన్న ఈ రోజుల్లో ఆ పడ్డ మచ్చను తుడిచి వేస్తూ అంకిత భావంతో నీతి నిజాయితీగా పనిచేస్తు న్యాయాన్ని బతికిస్తూ బాధితులకు భరోసా ఇస్తున్న పోలీసులు కొందరున్నారు. ఇలాంటి కోవకు చెందిన కేసును చేదించిన సంఘటన వికారాబాద్ జిల్లా మోమిన్ పేటలో జరిగింది. వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా ఒక మండలం ఒక గ్రామానికి చెందిన మైనర్ బాలికను వంచించడానికి ఇద్దరు వ్యక్తులు పతక రచన చేశారు. పథకం ప్రకారం ఒక ఆటలో ఎక్కించుకొని మోమిన్ పేట మీదుగా ప్రయాణించారు. అంకిత భావం చిత్తశుద్ధి కలిగిన పెట్రోలింగ్ పోలీసులు అనుమానస్పదంగా వెళుతున్న ఆటోను గమనించి కొద్దిసేపటి తర్వాత వారిని ముందుకు వెల్లనించి వెంబడించారు. అప్పటికే ఆటోవాలా మైనర్ బాలికను తీసుకొని దేవరంపల్లి అటవీ ప్రాంతంలోనికి వెళ్లిపోయాడు. రోడ్డు పక్కన ఉన్న ఆటోను గమనించిన పెట్రోలింగ్ పోలీసులు ఆటోలో ఉన్న నర్సింలు అనే వ్యక్తిని ప్రశ్నించారు. వాడి నుంచి డొంక తిరుగుడు సమాధానం రావడంతో తనదైన శాలిలో ప్రశ్నించడంతో దారుణం వెలుగులోకి వచ్చింది. ఒక మండలంలోని ఒక గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ వాహెదు అదే గ్రామానికి చెందిన మైనర్



బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు తేలింది. దేవరంపల్లి అడవిలో నుంచి డ్రైవర్ వాహెద్ మైనర్ బాలిక మాసిన బట్టలతో రావడంతో అనుమానం వచ్చి పోలీసులు తనదైన శైలిలో ప్రశ్నించడంతో దారుణం వెలుగు చేస్తుంది. మోమిన్ పేట పోలీసులు ఫోక్స్ కో కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. వారి విచారణలో దారుణ విషయాలు వెలుగులోకి వచ్చాయి. మైనర్ బాలిక హాస్టల్లో ఉంటూ రంగారెడ్డి జిల్లాలోని ఒక పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతుంది. మైనర్ బాలిక తండ్రి ఒక మండల కేంద్రానికి వచ్చి ఆటోలో కూర్చోబెట్టి పాఠశాలలో వదిలివేయాలని ఆటో వాళ్లకు చెప్పి ఇంటికి వెళ్ళిపోయాడు. మైనర్ బాలిక తండ్రికి నమ్మబలికిన ఆటోవాలా మార్గమధ్యంలోని దేవరంపల్లి అటవీ ప్రాంతంలో బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ దారుణ సంఘటన ను చిత్తశుద్ధితో అంకితభావంతో పనిచేసిన పోలీసులు ఆటోను వెంబడించి చేదించడంతో వెలుగులోకి వచ్చింది. లేకపోతే నిందితులు మైనర్ బాలికపై లైంగిక దాడి అనంతరం హాస్టల్లో వదిలివేసి వెళ్లేవారు.

ఈ విషయమై విచారణ జరిపిన పోలీసు అధికారుల విచారణలో బిత్తరపోయే నిజాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. నిందితుడి సెల్ ఫోన్ ఓపెన్ చేసి చూస్తే ఇలాంటి దారుణా ఘటనలు మరిన్ని జరిగినట్లు గుర్తించినట్లు తెలుస్తుంది. నిందితుడు పథకం ప్రకారం మైనర్ బాలికలను వంచించి లైంగిక దాడి అనంతరం వీడియో చిత్రీకరణ ఫోటోలు తీసి తన మొబైల్ ఫోన్ లో భద్రపరిచి మైనర్ బాలికలను బ్లాక్ మెయిల్ చేసి అవసరం ఉన్నప్పుడు వారిపై అనేక సార్లు లైంగిక దాడికి పాల్పడేవాడని తెలుస్తోంది. దేవరంపల్లి దగ్గర మైనర్ బాలికపై లైంగిక దాడి అనంతరం జరిగిన పరిణామాలపై పోలీసు అధికారులు విచారణ జరిపి మైనర్ బాలిక ఇచ్చిన సమాచారంతో పోలీసు అధికారులు నిందితుడి మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకొని ఓపెన్ చేసి చూశారు. ప్రస్తుతం లైంగిక దాడికి పాల్పడిన మైనర్ బాలిక ఫొటోస్ తో పాటు ఇతర మైనర్ బాలికల ఫొటోస్ ఉన్నట్లు గుర్తించారు. లైంగిక దాడికి గురి అయిన బాలికలందరు మైనర్లు అయినందున పోలీసు ఉన్నత అధికారులు గోప్యంగా విచారణ జరుపుతున్నట్లు తెలుస్తుంది. విచారణలో మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. దేవరంపల్లి దగ్గర లైంగిక దాడికి గురైన మైనర్ బాలికకు వైద్య పరీక్షల అనంతరం సఖి కేంద్రానికి తరలించినట్లు తెలుస్తుంది. విధి నిర్వహణలో అశ్రద్ధ వహించకుండా చురకుగా ఉండి అనుమానితులను వెంబడించి మిస్టరీగా మిగిలిపోయే లైంగిక దాడి కేసును చేదించడం పట్ల ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతుంది. పోలీసు శాఖలో ఇలాంటి వారు ఉన్నందున ఆరోపణలు ఉన్న పోలీస్ శాఖ పై పడ్డ మచ్చ జరిగిపోతుంది. ఇలాంటి పోలీసులకు లాల్ సలాం...

## రాష్ట్రస్థాయికి సీఆర్‌పీఎఫ్ విద్యార్థి వసంత్ ఎంపిక



**జవహర్‌నగర్, నవంబర్ 8 (జనంసాక్షి) :** ఇటీవలే సరూర్నగర్ అథ్లెటిక్ స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లాస్థాయి అండర్ 17 అథ్లెటిక్స్ క్రీడా పోటీలలో సిఆర్పిఎఫ్ పాఠశాల నుంచి కూరపాటి వసంత్ పాల్గొని డిస్కస్ త్రో, జావలిన్ త్రో లలో ప్రథమ బహుమతి సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డి అపర్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు, విద్యార్థి ఎంపిక పట్ల పాఠశాల ఆవరణంలో అభినందన సభ నిర్వహించి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడా నియమాలు పాటిస్తూ ముమ్మందు రాష్ట్ర జాతీయ స్థాయిలలో పాఠశాలకు తమ ప్రాంతానికి గుర్తింపు తీసుకురాటానికి తమ పాఠశాల తర్ఫీదునిస్తూ ప్రోత్సహిస్తుందని తెలియజేశారు. పాఠశాలలో ఎంతోమంది విద్యార్థులకు క్రీడలలో తగిన శిక్షణ ఇస్తూ వారిని అన్ని రంగాలలో ముందుండే విధంగా ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు, ఈనెల 15 16 తారీకులలో హైదరాబాదు నగరంలో జరిగే 56వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ క్రీడా పోటీలలో వసంత్ పాల్గొంటారని క్రీడా శిక్షకులు, కోచ్ రాజశేఖర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ హరి శంకర్, హెచ్ఎం ఆశాజికుమార్, అడ్మినిస్టిట్యూ ఆఫీసర్ చంద్రశేఖర్, సీనియర్ ఉపాధ్యాయులు పాల్గొని ఎంపిక కాబడిన విద్యార్థిని అభినందించి ముమ్మందు జాతీయస్థాయిలో మంచి ప్రతిభ సాధించాలని కోరారు.

## ముగిసిన హైదరాబాద్ జిల్లా స్థాయి గురుకుల పాఠశాల క్రీడోత్సవాలు



**శామీర్‌పేట్, నవంబర్ 8 (జనంసాక్షి) :** అండర్ 17 మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల హైదరాబాద్ జిల్లా స్థాయి క్రీడోత్సవాలు ఘనంగా ముగిసాయి. గత రెండు రోజులుగా హైదరాబాద్ జిల్లాలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠ శాలల నుండి సుమారు 1200 మంది క్రీడాకారు లు వివిధ విభాగాలలో పోటీలలో పాల్గొన్నారు. బాబాగూడ పరిధిలో జరిగిన కార్యక్రమాలకు భాగంగా శనివారం రోజు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా ఆర్ సి ఓ రాజేష్, హైదరాబాద్ జిల్లా డి సి ఓ వెంకట్రావులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.వాలీబాల్, ఖో ఖో, కబడ్డీ, టెన్ని కాయిట్ లలో గెలుపొందిన క్రీడాకారులకు మెమెంటో, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్, ఏటీపీ శేఖర్, ఏటీపీ హెప్సిబా, ఆర్గనైజర్ ఫిజికల్ డైరెక్టర్ వెంకటరెడ్డి ,సాయికుమార్, సాయి బాబా, స్పోర్ట్స్ కమిటీ మెంబర్స్ నరేష్, టెండూల్కర్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం



**రాజేంద్రనగర్, నవంబర్ 8 (జనంసాక్షి) :** రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎన్. ధనుంజయ, మాజీ మేయర్ మహేందర్ గౌడ్, మాజీ ఫ్లోర్ లీడర్ కె. రామకృష్ణ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్, కాంగ్రెస్ నేత శ్రవణ్, ఎస్. వెంకటేష్, ప్రేమ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# వివాహితను గొంతు కోసి హత్య

- అక్రమ సంబంధమే హత్యకు దారి

**నిజాంపేట్, నవంబర్ 8 (జనం సాక్షి) :** కుతుబుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లి పరిధిలోని గ్రీన్ హిల్స్‌లో నివసిస్తున్న స్వాతి(30) 2015 సంవత్సరంలో వివాహమైంది. వీరికి ఇద్దరి సంతానం కుమారులు మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తిమ్మాపూర్ గ్రామంలో తోపాటు నివసిస్తుండే. గత సంవత్సర కాలం స్వాతి భర్త తో వివాదాలతో దూరంగా వచ్చి పెద్ద కుమారుడిని హాస్టల్ వసతి చదివిస్తూ, చిన్న కుమారుడి తో గ్రీన్ హిల్స్ లో కాలనీలో అద్దెకు ఉంటూ జీవనం కొనసాగిస్తుంది. గతంలో భర్త గొడవ పడిన సమయంలో పంచాయితీ కోసం మధ్యవర్తిత్వం వహించిన ఇంటి యజమాని కిషన్ సైతం అక్కడికి వెళ్లి రావడం జరిగిందని, స్వాతి కిషన్ ఇంటిలో అద్దే నివాసం ఉండడం పరిచయం అక్రమ సంబంధానికి దారి తీసినట్లుగా గుర్తించారు. ఈ క్రమంలో ఇటీవల పది రోజులుగా వీరి ఇరువురి మధ్య వివాదం కొనసాగినట్లు, శనివారం ఉదయం 6 గంటల సమయంలో చిన్న కుమారుడు పక్క గదిలో నిద్రిస్తుండగా ఇద్దరు వ్యక్తులు ఇంటిలోకి ప్రవేశించి స్వాతి మెడ ను కోసి హత్య చేసి వెళ్లారు. స్వాతి కుమారుడు గదిలోకి వచ్చి చూసి భయంతో పరుగులు పెట్టి పక్కనున్న వారికి తెలుపడంతో సంబంధిత దుండిగల్





పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీఐ నేతృత్వంలో సంఘటన స్థలానికి వెళ్లి సీసీ ఫుటేజీలను సేకరిస్తున్న సమయంలో స్వాతి నివసిస్తున్న ఇంటి యజమాని అల్లుడైన అల్లుడు రాజేష్ పోలీస్ స్టేషన్ కు వచ్చి లొంగిపోయినట్లు, అలాగే ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియవలసి ఉందన్నట్లు దుండిగల్ సీఐ తెలిపారు.

## హిల్ కాలనీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**హయత్‌నగర్, నవంబర్ 8 (జనం సాక్షి) :** వనస్థలిపురం లోని హిల్ కాలనీ, చంద్రశేఖర్ ఆజాద్ క్రాంతి సింగ్ కమ్యూనిటీ హాల్లో ఫ్లోరింగ్ వర్క్, కాంపౌండ్ వాల్ ఎక్స్ టెన్షన్, చిన్నపిల్లల ఆట వస్తువులు, గేటు వంటి అభివృద్ధి పనులకు స్థానిక వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, కాలనీ వాసులతో కలిసి టెంకాయలను కొట్టి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి వనస్థలిపురం అభివృద్ధిని ఎవరు పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి విషయం లో సిసి రోడ్లు, పార్కుల ఆధునికరణ, కమ్యూనిటీ హాల్స్, డ్రైనేజ్ వంటి పనులను శరవేగంగా చేయుటకు సిద్ధంగా ఉన్నానని వారు తెలియజేశారు. డివిజన్ అభివృద్ధి కోసం మీకు అన్నివేళలో అందుబాటులో ఉంటానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రేణిగుంట జగదీష్ కుమార్ గుప్తా, ప్రధాన కార్యదర్శి కొలిశెట్టి సంజయ్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ బీరం శ్రీధర్, ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు ఎంపీ నరసింహరాజు, సంయుక్త కార్యదర్శి క్రాంతి గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి కుంచా సాయి కిరణ్ కిరణ్ గౌడ్, సత్యనారాయణ, వనస్థలిపురం సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు పి రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె రాంప్రసాద్, కోశాధికారి కె కృష్ణారెడ్డి, ఆజాద్ క్రాంతి సభ్యులు బాలు, గణేష్, పాండు రంగారెడ్డి, కరుణాకర్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనకు కలిసికట్టుగా పనిచేద్దాం..



**కుత్బుల్లాపూర్, నవంబర్ 8 (జనం సాక్షి) :** గంజాయి నిర్మూలనకు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు. శనివారం గంజాయి వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ పరిసరాలలో ఉదయం వాకర్స్ తో కలిసి సమావేశం కరపత్రాలను పంచుతూ వివరించారు.ఈ సందర్భంగా ఉమా మహేష్ మాట్లాడుతూ గంజాయి వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్టలో గంజాయి లేకుండా చేయడానికి అన్ని బస్తీల కమిటీలను బస్తి పెద్దలను ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తున్నామన్నారు. మనందరం ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేస్తే గంజాయి అమ్మే వారికి ఒక హెచ్చరికగా వెళుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ఏ.ప్రవీణ్, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు వి.హరినాథ్ రావు, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు,యువజన నాయకులు జంబు, కనకారావు పాల్గొన్నారు.

## మత్స్యకార సంఘాలు మరింత ఆర్థిక పురోభివృద్ధి సాధించాలి

- చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి



**మొయినాబాద్, నవంబర్ 8 (జనం సాక్షి) :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా వినియోగించుకొని మత్స్యకార సంఘాలు మరింత ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి అభిలాషించారు. శనివారం నాడు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరు గ్రామంలోని చెరువు వద్ద మత్స్యకార సంఘానికి జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ద్వారా చేపలు పట్టడానికి అవసరమయ్యే పడవలను అందించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, గత 20, 30 ఏళ్ల క్రితం మత్స్యకార సంఘాలు లాభాల బాటలో పయనించాయని, ప్రస్తుతం మన రాష్ట్రంలో చేప పిల్లల ఉత్పత్తి లేని కారణంగా ఇతర రాష్ట్రాల నుండి చేప పిల్లలను తెచ్చి ఇక్కడ పెంచడం ఆర్థికంగా భారం అవుతుందని, అందువల్ల మత్స్యకార సంఘాలు లాభాలు ఎక్కువగా అర్థించడం లేదని పేర్కొన్నారు. మన రాష్ట్రంలో కూడా చేప పిల్లల ఉత్పత్తికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అదేవిధంగా మత్స్యకార సంఘాలకు అవసరమయ్యే విధంగా ప్రస్తుత చట్టాలను మార్చి మత్స్యకారులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో చేవెళ్ల మాజీ శాసనసభ్యులు మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా నాయకులకు గున్నాల గోపాల్ రెడ్డి, యువ నాయకులు డాక్టర్ వైభవ్ రెడ్డి, మత్స్య సహకార సంఘం నాయకులు శ్రీరాములు ముదిరాజ్, బిజెపి నాయకులు గరుగు రాజు, ముదిరాజ్మ రియు ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత్స్యకార సంఘం తరఫున తమకు ఉచితంగా బోట్లను అందించిన కొండ విశ్వేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదాన్ని అంతం చేయడమే జైహూ అంతిమ లక్ష్యం

- వ్యవస్థాపకులు రమణమూర్తి
- మూడో జాతీయ సమ్మేళనం
- 16 రాష్ట్రాల నుంచి హాజరైన ఐక్యతా ప్రతినిధులు

**హయత్‌నగర్, నవంబర్ 8 (జనం సాక్షి) :** గాంధీ, గఫార్‌ఖాన్, వివేకానంద, రాం ప్రసాద్ బిస్మిల్, అష్ఫాకుల్లా ఖాన్, ఉద్దంసింగ్, అబిద్ హసన్ సఫ్రానీల స్ఫూర్తితో హిందూ ముస్లిం ఐక్యతా నిర్మించడమే జైహూ ప్రధాన లక్ష్యమని జైహూ వ్యవస్థాపకులు విజయవిహారం రమణమూర్తి అన్నారు. నవంబర్ 8, 9 తేదీలలో ఎల్బీనగర్ లోని ఖల్సా భవన్ లో జరిగిన మూడో జైహూ జాతీయ సమ్మేళనం 16 రాష్ట్రాల నుంచి హిందూ, ముస్లిం సమైక్యత ప్రతినిధులు పాల్గొన్నారు. వివిధ మతాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమ్మేళనానికి అధ్యక్షత వహించిన విజయ విహారం రమణమూర్తి మాట్లాడుతూ దేశంలో అన్ని సమస్యల కంటే మతోన్మాదం దేశానికి ప్రమాదకరం అని అన్నారు. మతం వేరు మతోన్మాదం వేరని మతాలతో సంబంధం లేకుండా మత వేదికల నుండి అన్ని రకాల మతోన్మాదుల్ని తరిమికొట్టాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. మతోన్మాదుల చేతుల్లో కబ్జాకు గురైన మతాలను కాపాడుకునేందుకు ఉదారవాద హిందువులు, ముస్లింలు ముందుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. 'వేదాంత మేధస్సు – ఇస్లాం శరీరం' తోనే భారత దేశ భవిష్యత్ నిర్మాణం జరగాలన్న స్వామి వివేకానందుని మాటల్ని నిజం చేసేందుకు జైహూ సిద్ధంగా ఉందని అన్నారు. ఈ మతోన్మాదమే దేశానికి స్వాతంత్ర్యం అందించిన గాంధీజీ నీ హత్య చేయించిందని అన్నారు. జాతీయోద్యమ చరిత్రపై... దేశానికి స్వాతంత్ర్యం అందించిన వీరుల జీవితాలపై... వాస్తవాలను వక్రీకరిస్తున్న మతోన్మాదులను ఎదుర్కొనేందుకు జైభారత్, జైహూ ఉద్యమాలు సైద్ధాంతికంగా సిద్ధంగా ఉన్నాయన్నారు. గత రెండు



దశాబ్దాలుగా దేశంలో హిందూ ముస్లిం ఐక్యతా కోసం పనిచేస్తున్న ఏకైక సంస్థ జైభారత్ అని, హిందూ ముస్లింల ఐక్యతే దేశానికి పునాది అని...సమైక్యత స్ఫూర్తినీ నెలకొల్పేందుకు ప్రాణాల్ని అర్పించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ ప్రతి మతంలో మహోన్నత విలువలు వున్నాయని, మతోన్మాదుల విద్వేషపు, అసహనపు పెడధోరణులతో ఈ విలువలు మరుగున పడే ప్రమాదం ఉందని వారు అన్నారు. ముస్లిం సమాజం ముస్లిం మతం పేరిట ఓట్ల అడిగేవారిని దూరంపెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. రాజకీయాలకు మతంతో సంబంధం ఏంటని వారు ప్రశ్నించారు. జాతీయవాదం ముసుగులో హిందూమతోన్మాదం పేట్రేగిపోవడం ఇవాల్టి విషాదమని – ఈ విపత్కర పరిస్థితిలో శాంతిని, సామరస్యాన్ని, సమైక్యతను సాధించేందుకు జైహూ నిర్మిస్తున్న ఉజ్వల పోరాటానికి అందరూ వెన్నుగా నిలవాలని... జైహూ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా నిర్మిస్తామని జైహూ జాతీయ అధ్యక్షులు విజయశంకర స్వామి ప్రకటించారు. జైభారత్ – జైహూ ఆధ్వర్యం లో దేశవ్యాప్తంగా వందలాది గ్రామాల్లో, పట్టణ, నగరాల్లో సభలు, సమావేశాలు, సమైక్యతా ర్యాలీలు, మానవహారాలు జరుపుతూ, ఏటా డిసెంబర్ 19–జనవరి 30 వరకు అస్ఫాక్ బిస్మిల్ సమైక్యతా స్ఫూర్తిని చాటుతూ హిందూ–ముస్లిం సమైక్యతా దినాలను నిర్వహిస్తోందని వారు అన్నారు. ఈ సమ్మేళనంలో అండమాన్, మధ్యప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, కేరళ, ఒరిస్సా, మహారాష్ట్ర, బీహార్, ఉత్తరప్రదేశ్, ఆంధ్ర, తెలంగాణ, కాశ్మీర్, ఢిల్లీ, తదితర రాష్ట్రాల నుండి 400మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఖయ్యాం నాయక్ ( కాశ్మీర్), క్షీరోద్ చంద్ర మహారాణా (ఒరిస్సా), షాజహాన్ మున్నా (బీహార్), మహమ్మద్ అజాజ్ (ఢిల్లీ), రిజ్వాన్ (అండమాన్), కిరణ్ సింగ్ ( మధ్యప్రదేశ్), జగన్ (తమిళనాడు), ఆంథోనీ (కేరళ), హుస్సేన్ (కర్నాటక), విరాట్ సింగ్ (మహారాష్ట్ర) తదితర రాష్ట్రాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. జస్టిస్ ఈశ్వరయ్య, హిందూస్ ఫర్ ప్లూరాలిటీ అండ్ ఈక్వాలిటీ అధ్యక్షులు సాధు త్రినాథ దాస్, సైరాషేఖ్ (జైభారత్ జాతీయ అధ్యక్షులు), ప్రొఫెసర్ డా. రఫి (ముస్లిం రెవల్యూషనరీ ఫోరం అధ్యక్షుడు), విరాట్ సింగ్ రాథోడ్ (సిక్కు నాయకులు), విశిష్ట అతిథులు జస్టిస్ చంద్రకుమార్, సర్వోదయ ప్రసాద్ (గాంధీదర్శన్), రజనీకుమార్ (శిరిడిసాయి తత్వ ప్రచారకులు), రాందాస్ (సోషలిస్టు నాయకుడు) బ్రదర్ షఫి (వ్యక్తిత్వ వికాస నిపుణులు) ఈదర గోపీచంద్(అశ్లీల వ్యతిరేక పోరాట సమితి) నారాయణమ్మ (అచలయోగిని), దరూరి నరసింహాచార్యులు (ఆధ్యాత్మిక ప్రవచనవేత్త), లక్ష్మీ నరసింహాచార్యులు (బిర్లా మందిర్ ప్రధాన అర్చకులు), సోమేశ్వర స్వామి (శివగీత పీఠాధిపతులు), అమృతానందగిరి స్వామి, రామలింగాచారి(అచలపీఠం), రాజిరెడ్డి (ఆధ్యాత్మిక రచయిత), యడ్లపల్లి మోహనరావు(గీతావధాన కళానిధి) బాలకృష్ణమయానంద స్వామి(నవనీతచోర బాలకృష్ణ మఠం) , జాన్ ఇఫ్రాయిమ్ (గీతా ప్రచారకులు), చినుకు మూర్తి, బ్రహ్మకుమారి సుజాత, దున్న లక్ష్మేశ్వర్, జైహూ జాతీయ కార్యదర్శులు లోక్నీథ్, రజని, జైభారత్ జాతీయ ఉపాధ్యక్షులు వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్
- కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం సీపీఐ ఇంటింటా ప్రచారం



**చేర్యాల, నవంబర్ 8 (జనంసాక్షి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాసపేట రవీందర్ రెడ్డి అన్నారు. నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం జనగామ నియోజకవర్గ కాంగ్రెస్, సీపీఐ నాయకులు యూసుఫ్ గూడ ఏరియాలో ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం దోచుకుని అప్పులపాలు చేశారని విమర్శించారు. నియంత పాలనను గద్దె దించి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రజాపాలనను కోరుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలోనే ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలని ఇండ్లు లేని నిరుపేదలకు గ్రామ గ్రామాన ఇందిర ఇండ్లు మంజూరు చేశారని, ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు, సన్న బియ్యం, గృహ జ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళల సంక్షేమం కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో రాష్ట్రంలో ఉన్న మహిళలకు పెద్ద పీట వేసిందన్నారు. వెనుకబడిన బీసీ వర్గాల అభివృద్ధి కోసం 42 శాతం రిజర్వేషన్లు అసెంబ్లీలో బిల్లు ఆమోదించారని, ఎస్సీ ఎస్టీలు, నిమ్న జాతుల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు అతి తక్కువ సమయంలో లక్ష ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వంగా అండగా నిలిచిందన్నారు. కులమత బేధాలు లేకుండా అన్ని సామాజిక వర్గాలకు మంత్రివర్గంలో చోటు కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ పెద్దదిక్కుగా ఉంటున్న చిన్న శ్రీశైలం యాదవ్ కుమారుడు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని, జూబ్లీహిల్స్ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ సీపీఐ, కాంగ్రెస్ నాయకులు ఈరి భూమయ్య, నల్లగోని బాలకిషన్ గౌడ్, కత్తుల భాస్కర్ రెడ్డి, వలబోజు నర్సింహా చారి, కుడిక్యాల బాల్ మోహన్, నెరేళ్ల రాజయ్య, నల్లగోని వేణు గౌడ్, ఆత్మకూరి హరిక్రిష్ణ, కళ్లెం శైలజ, గున్నాల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## సోమశిల - శ్రీశైలం క్రూయిజ్ లాంచీని ప్రారంభించిన జిల్లా పర్యాటక అధికారి నరసింహా



**వీపనగండ్ల, నవంబర్ 8 (జనం సాక్షి) :** సోమశిల నుండి శ్రీశైలం వరకు బోటు ప్రయాణాన్ని ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా పర్యాటక అధికారి కలవరాలు నరసింహా అన్నారు. శనివారం ఉదయం కొల్లాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్, ఎస్సై హృషికేష్ లతో కలిసి లాంచ్ ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీశైలం కు వెళ్లడానికి కృష్ణానది లో సరిపోయినంత నీళ్లు ఉన్నంతవరకు మూడు నుంచి నాలుగు నెలల వరకు బోటు ప్రయాణం ఉంటుందని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే ధరలకు ఈ ప్రయాణాన్ని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు నిర్ణయించామని అన్నారు. ప్రజలు వినియోగించుకొని ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రయాణించాలని అన్నారు.

## వరి కొనుగోలులో నిబంధనలు సడలించాలి

**కృష్ణ, నవంబర్ 8 (జనం సాక్షి) :** వరి ధాన్యం కొనుగోలులో కఠినతరమైన నిబంధనలను సడలించి తేమ శాతాన్ని పెంచి రంగు మారిన ధాన్యాన్ని కొనాలనీ మాగనూర్ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఐకేపి, పిఏసి ఎస్ కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరిస్తున్న ప్రతి గింజకు రైతుల పొలాల నుండి మిల్లులకు చేర్చే రవాణా, గన్ని బ్యాగ్స్, లేబర్ కూలీలు, ఆఖరికి పూరికొన, కుట్టే డబ్బునం, కొనుగోలు కేంద్రాలకు ఇచ్చే కమిషన్ తో సహా ప్రతి రూపాయి కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మధ్య వర్తిగా మాత్రమే ఉంటు రైతులకు అనేక కఠిన తరమైన నిబంధనలను విధించి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు .ఆ నిబంధనలు మైచర్ 17 శాతం ఉండాలని,సెంటర్ దగ్గరకే వడ్లు తీసుకొని రావాలనే నిబంధన ద్వారా రైతులకు అదనపు ఖర్చులతో బాటు పని భారం ఎక్కువ అవుతుందన్నారు. అంతే కాదు అధిక వర్షాలు పడి ధాన్యం రంగు మారి ఇప్పటికే దిగుబడి రాక చేసిన పెట్టుబడి రాక తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న రైతులకు ఈ నిబంధనలు విధించడం సరికాదని అన్నారు. వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారులు నిబంధనలను సడలించి గతంలో లాగా రైతుల కల్లాల దగ్గరకు వెళ్లి ధాన్యం కొనుగోలు చేయాలి.తేమ శాతం పెంచి కొనాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతుల పక్షాన బీజేపీ ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.

## వరి కోతలకు తప్పని తిప్పలు



**నంగునూరు, నవంబర్ 8 (జనం సాక్షి) :** కోతకు వచ్చిన వరి పొలాలు నీటితో జాలు పడుతున్నాయి. ఇటీవల మొంథా తుపాన్ తో నిర్విరామంగా కురిసిన భారీ వర్షాల వల్ల పొలాల్లో నీరు నిలిచింది. చెరువులు, కుంటలు, వాగులు పొంగిపొర్లడంతో పొలాలు జాలు పట్టాయి. పొలాల్లో చేరిన నీరు తగ్గడం లేదు. నీటితో పొలాలు జాలు పట్టడంతో వాటిని ఆరబెట్టేందుకు రైతులు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. దీంతో వరి కోత యంత్రాలతో వరి కోసేందుకు ప్రయత్నిస్తే యంత్రాలు దిగబడుతున్నాయి. ఫలితంగా వరి కోత యంత్రాలు నిరుపయోగంగా మారాయి. దిగబడుతున్న వారి పొలాల్లో వరి కోసేందుకు చైనుతో కూడిన వరి కోత యంత్రానికి గంటకు రూ.3 వేలు చార్జి వేస్తున్నారు. చైను వరి కోత యంత్రాలు సరిపోయే సంఖ్యలో లేవు. దీంతో వరి కోయడం ఇబ్బందిగా మారింది. ఇక చెరువు వరద జలాలు పారే పొలాలలో చైనుతో కూడిన యంత్రంతో వరి కోయాల్సి ఉంటుందని రైతులు తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని చైనుతో కూడిన యంత్రాలను సమకూర్చాలని వారు కోరుతున్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీజేపీ నాయకుల ప్రచారం



**ఉర్కొండ, నవంబర్ 8 (జనం సాక్షి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు కొరకు శనివారం రోజు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారి శాంతి కుమార్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని రహమత్ నగర్ లో అభ్యర్థి గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుజ్జుల ప్రతాప్ రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు నిరంజన్ గౌడ్, దివాకర్ గౌడ్, అరవింద్ గౌడ్, రాజశేఖర్, తాడెం చిన్న, శివ కుమార్, శ్రీకాంత్ పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

# ఇసుక కొరతతో ఆగిన ఇందిరమ్మ ఇళ్లు



**నంగునూరు, నవంబర్ 8 (జనం సాక్షి) :** ఇసుక కొరతతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆటంకం ఏర్పడుతోంది. ఇసుక సరఫరా లేకపోవడంతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా చెరువులు, కుంటలు, వాగులు, వంకలు, నదులు పొంగిపొర్లుతున్నాయి. దీంతో ఇసుక రవాణా నిలిచిపోయింది. దీనికి తోడు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు భారీ వర్షాల వల్ల తీవ్రంగా దెబ్బ తిన్నాయి. దీనికి తోడు అవసరమైన ఇసుక లభ్యం కాకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదు. వర్షాలు లేక ముందు నిల్వ చేసుకున్న ఇసుక ధరను వ్యాపారులు రెట్టింపు చేసి అమ్ముతున్నారు. రెట్టింపు ధరకు అయినా ఇసుక దొరకడం లేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ఇసుక అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కు పాదం మోపడంతో ఇసుక రవాణా పూర్తిగా నిలిచింది. దీంతో ఇళ్ల నిర్మాణాలు ఆగిపోయాయి. నిధులు మంజూరు అయినా ఇసుక లేక ఇళ్లు ఆగిపోయాయని లబ్ధిదారులు పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరాతున్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



**వెల్దండ, నవంబర్ 8 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మట్ట భరత్ గౌడ్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు మూడవ అనిల్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన పేరు మీద కేక్ కట్ చేసి సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పెన్నులు డిక్షనరీస్ అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాని గడీల పాలన నుండి విముక్తి చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకువచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని విద్య ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని ప్రతి విద్యార్థి మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో రాణించాలని విద్యార్థులకు సూచించారు అవినీతి రహిత పాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు కార్యక్రమంలో మట్ట శివ గౌడ్, బాదేపల్లి అరుణ్, పుట్ట శివ, సమీర్, సతీష్, అఫ్రోజ్, జీవన్, మల్లేష్, కుమార్, రఘు, అరవింద్ పాల్గొనడం జరిగింది.

## జిల్లాలో సీపీఐ బస్ జాతను విజయవంతం చేయండి



**వనపర్తి బ్యూరో, నవంబర్ 8 (జనంసాక్షి) :** గోపాల్పేట, రేవల్లి మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం గోపాల్పేట మండల కేంద్రంలో నిర్వహించారు. సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు పాల్గొని మాట్లాడుతూ ఖమ్మంలో జరుగు సిపిఐ 100 వసంతాల ముగింపు సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈనెల గద్వాల జిల్లా కేంద్రం లో ప్రారంభమైన బస్సుజాత ఈనెల 15న మధ్యాహ్నం 12 గంటలకు వనపర్తి జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని ఆ బస్సు జాత వనపర్తి జిల్లాలో పెబ్బేరు, వనపర్తి, కొత్తకోట, మదనాపురం, ఆత్మకూరు, అమరచింత తదితర మండలంలో సిపిఐ వందేళ్ళ పోరాట చరిత్రను ప్రచారం చేస్తూ అనంతరం నారాయణపేట జిల్లాకు వెళుతుందన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి జిల్లాలోని అన్ని గ్రామ శాఖల నుండి నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జాతను విజయవంతం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జె చంద్రయ్య వనపర్తి నియోజకవర్గం కార్యదర్శి రమేష్ మండల కార్యదర్శులు మంగలి శాంతయ్య, యూసుఫ్ నాయకులు తిరుపతయ్య, అంజి, తాహిర్, శేఖర్, కోటయ్య, బుచ్చన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం



**వీపనగండ్ల, నవంబర్ 8 (జనం సాక్షి) :** నవంబర్ 17వ తేదీన మాదిగల ఆత్మఘోర కోసం ఢిల్లీలో నిర్వహించే కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు అన్నారు. శనివారం అంబేద్కర్ యువజన సంఘం భవనంలో మాట్లాడుతూ మన ఆత్మగౌరవంని కాపాడుకోవడానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఢిల్లీలో నిర్వహించే సభలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి వీరప్పగ రాముడు, మండల అధ్యక్షులు సంకటి కురుమయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మీసాల శ్రీను, పాము నాగులు, గడ్డమీది మద్దిలేటి, కత్తి నరసింహ, పాము పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులకు 5 వేల టిఫిన్ బాక్సులు పంపిణీ

- హాజరైన మైనంపల్లి, సుహాసిని రెడ్డి



**తూప్రాన్, నవంబర్ 8 (జనం సాక్షి) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు మనోహరాబాద్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు చిట్కుల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు.మొదట కల్లకల్ బంగారమ్మ ఆలయం లో ప్రత్యేకే పూజలు నిర్వహించిన అనంతరం మండల కేంద్రంలో గజ మాలతో మైనంపల్లి కి స్వాగతం పలికారు. కేకు కట్ చేసి లాంగ్ లైవ్ రేవంత్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు.లక్ష్మి రాంరెడి ట్రస్ట్ ఆధ్వర్యంలో 5000 వేల మంది పంచాయతీ కార్మికులకు టిఫిన్ బాక్సులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి,పాక్స్ డైరెక్టర్ జావేద్ పాషా, మన్నే ధర్మేంద్ర ,వెంకటేష్ యాదవ్, నాయిని యాదగిరి, శశి భూషణ్ రెడ్డి,మాజీ సర్పంచి శేఖర్ రెడ్డి, బిక్షపతి, సత్యనారాయణ, బాలేష్ బారీ ఎత్తున కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. తూప్రాన్ మనోహరాబాద్ గజ్వేల్ సిద్దిపేట మేడ్చల్ ప్రాంతాల కు చెందిన నాయకులు కౌన్సిలర్లు హాజరయ్యారు.

## ఘనంగా శ్రీ తిమ్మప్ప స్వామికి పూజలు



**మల్దకల్, నవంబర్ 8 (జనంసాక్షి) :** నడిగడ్డ భక్తుల ఇలవేల్పు మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.దేవాలయం ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో దేవాలయ సిబ్బంది భక్తులకు అందుబాటులో ఉండి సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని మొక్కులుసమర్పించుకున్నారు.అనంతరం ఐజ గడిగ జంబయ్య దంపతులు భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు,శ్రీనివాస్, ఆరిగిద్ద రాముడు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ సెంటర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని ధర్నా

- కాంట్రాక్టర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు
- దుమ్ము, ధూళితో వ్యాపారస్తులు, ప్రజల ఇబ్బందులు



**చేర్యాల, నవంబర్ 8 (జనంసాక్షి) :** చేర్యాల మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని కాంట్రాక్టర్ వైఖరిని నిరసిస్తూ శనివారం స్థానిక వ్యాపారస్తులు, పట్టణ ప్రజలు బ్రిడ్జిపై ఆందోళన నిర్వహించారు. అరగంట పాటు వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. సంఘటనా స్థలానికి చేర్యాల ఏఎస్ఐ నవీన్ కుమార్ పోలీస్ సిబ్బందితో చేరుకొని కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. గత రెండు సంవత్సరాలుగా గాంధీ సెంటర్ వద్ద సాగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండడంతో కనీసం నీరు కొట్టకుండా నిర్లక్ష్యంగా వదిలేయడంతో కంకర రాళ్లు దుమ్ము దూళితో వ్యాపారస్తులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చరిత్ర కలిగిన గాంధీ సెంటర్ ను నిర్వీర్యం చేస్తూ బ్రిడ్జి పొడవును పెంచడంతో పోచమ్మ వీధి- కడవెరుగు రోడ్డు వెళ్లే దారులు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. గాంధీ చౌరస్తాను సుందరీకరణ చేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్లక్ష్యంగా సాగుతున్న పనుల పట్ల ఉన్నతాధికారులు స్పందించి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనకు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మద్దతు తెలిపారు.

## తెలంగాణగ్రామీణ బ్యాంకును తరలించొద్దు

**మల్దకల్, నవంబర్ 8 (జనంసాక్షి) :** గద్వాల పట్టణంలోని రాజీవ్ మార్గులో ఉన్నతెలంగాణ గ్రామీణ బ్యాంకును బిజ్వారం గ్రామానికి తరలిస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు క్రింద అమరవాయి, సద్దలోనిపల్లి, మంగంపేట,నేతివానిపల్లి గ్రామాల రైతులు గద్వాల పట్టణంలోని తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకుకు వస్తువు లావాదేవీలు చేస్తుంటారు.మారుమూల గ్రామమైన బిజ్వారముకు బ్యాంకును తరలిస్తే రైతులకు రాకపోకలకు చాలా ఇబ్బంది కలుగుతుందని రైతులు తెలిపారు.రైతుల పంట రుణాలు ఇతర రుణాలు పొందేందుకు ఇబ్బందిగా మారుతుందని వారు తెలిపారు.బ్యాంకు ఉన్నతాధికారులు పరిస్థితిని గమనించి గద్వాలలోనే తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేనిపక్షంలో బ్యాంకు ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# ఖమ్మం ఖిల్లాకు పునరుజ్జీవం

## మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవ

### యువనేత యుగంధరుడి యోచన



ఖమ్మం (జనంసాక్షి): ఖమ్మం నగర హృదయంలో విరాజిల్లిన ఆ ప్రాచీన గిరిదుర్గం 'ఖమ్మం ఖిల్లా'.. కాలగర్భంలో నిద్రించిన మహాసాక్షిగా నిలిచింది. క్రీస్తుశకం 950 ప్రాంతంలో కాకతీయుల చేత నిర్మించబడి, రెడ్డి, వెలమ, నందవాణి, కాళ్ళూరు, గుడ్లూరు వంశాల అధీనంలో దశాబ్దాలు గడిపిన ఈ దుర్గం, అనంతరం కుతుబ్ షాహీలు, ఆసఫ్ జాహీలు, నిజాం పాలనలతో కొత్త రూపాలు పొందింది. కాలచక్రం తిరుగుతూనే ఉంది. ఖిల్లా ఖ్యాతి క్రమంగా మరుగునపడింది... పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలనే యత్నాలు గతంలో జరిగినప్పటికీ, అవి సఫలమవలేదు... ఇప్పుడు మాత్రం కొత్త శ్వాస, కొత్త శక్తి ఖిల్లా పునర్జీవానికి బాటలు వేస్తున్నాయి..

#### ఖిల్లాపై తుమ్మల మార్క్

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో, యువనేత తుమ్మల యుగంధరుడు ఆలోచనతో, ఖిల్లాకు పునర్జీవం అందించాలనే సంకల్పం మొదలైంది. అక్టోబర్ 27వ తేదీన ఆయన నేతృత్వంలో 500 మంది కాంగ్రెస్ కార్యకర్తలు శ్రమదానం చేసి పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రారంభించారు. నగరపాలక సంస్థ పారిశుద్ధ్య సిబ్బంది, డిఆర్ఎఫ్ బృందాలు సమన్వయంగా రెండు వారాలుగా అహర్నిశలు శ్రమిస్తున్నాయి. చెత్త, చెదారం, పిచ్చిమొక్కలు తొలగిస్తున్నారు. గోడలపై వేలాడిన చెట్లు తొలగి, గిరిదుర్గానికి మళ్లీ ఆ పూర్వ వైభవ రూపం తిరిగి కనబడుతోంది. మరికొన్ని రోజుల్లో ఈ మహోద్యమం పూర్తయి, ఖమ్మం ఖిల్లా పునర్జీవం పొంది పర్యాటకులకు, చరిత్రాభి మానులకు నూతన ఆకర్షణగా వెలుగులోకి రానుంది. తరతరాల చరిత్రను మేల్కొలిపే ఈ కార్యం యువనేత యుగంధరుడి ఆలోచన, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మద్దతుతో, ఖమ్మం సంస్కృతికి ఒక మహత్తర పునరావిష్కరణగా నిలవనుంది.



### ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా

# అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి



**వరంగల్ ప్రతినిధి, నవంబర్ 8 (జనంసాక్షి):** ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన మహిళలు, పిల్లలకు చేరేలా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్లో శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి మహిళా శిశు సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ , డి ఆర్ డి ఓ, క్రీడల, సంక్షేమ శాఖలు,శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో కలెక్టర్మ మహిళా శిశు దివ్యాంగుల వయవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాలు గర్భిణులకు బాలింతలకు అందుతున్న సేవలు మిషన్ వాత్సల్య, శిశు సంరక్షణ కేంద్రాలు, బాల్యవివాహాల నిర్మూలన, అభియాన్, బేటి బచావో బేటి పడావో, చైల్డ్ హెల్ప్ లైన్, అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవసేవలు వంటి కార్యక్రమాలు అమలును కలెక్టర్ సమీక్షించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణాలపై దృష్టి సారించాలని, మొదటి ప్రాధాన్యత తీసుకున్న భవన నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలన్నారు.బేటి బచావో బేటి పడావో కార్యక్రమం కింద 2025 -26 కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలలో గీజర్లు ఏర్పాటు చేయాలన్నారు. మహిళ, శిశు సంక్షేమ, యువజన క్రీడల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మూడు నెలలపాటు కబడ్డీ ఖోఖో, వాలీబాల్ క్రీడలను 20 పాఠశాలల్లో నిర్వహించాలని, వాటి నిర్వహణకు అవసరమగు క్రీడా సామాగ్రి ఏర్పాటు చేయాలన్నారు.

బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా వంద మంది కేజీబీవీ విద్యార్థులను నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ కు తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. బాల, బాలికల లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న 100 గ్రామాల్లో నిష్పత్తి సూచించే బోర్డులను గ్రామపంచాయతీలలో ప్రదర్శించుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అడ్వెంచర్ ఆక్టివిటీస్ లో భాగంగా ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థులను పాకాల, బటర్ఫ్లై పార్కు తీసుకెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రతి అంగన్వాడీ కేంద్రంలో కనీస వసతులైన తాగునీరు, టాయిలెట్ డిసెంబర్ 15 నాటికి అందుబాటులోకి తీసుకోరావాలని సంబంధించిన ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు

నశా ముక్త్ భారత అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎక్సైజ్, వైద్య ఆరోగ్య, సంబంధిత శాఖల అధికారులతో కలిసి అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ, ఇంఛార్జి డిఆర్డీఓ రామిరెడ్డి, జిడబ్ల్యూ ఓ రాజమణి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, జిల్లా పంచాయితీ రాజ్ అధికారి ఇజ్జగిరి, జిల్లా బిసి, ఎస్సి, ఎస్టీ సంక్షేమ అధికారులు పుష్పలత,జిల్లా క్రీడల అధికారి అనిల్ భాగ్యలక్ష్మి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, సౌజన్య సిడిపిఓ లు మధురిమ, విద్య, సఖి, చైల్డ్ హెల్ప్లైన్, పోషన్ అభియాన్, డిహెచ్ఈడబ్ల్యు సమన్వయకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తాడ్వాయి వద్ద రోడ్డు ప్రమాదం

### వ్యక్తి మృతి, మరొకరి పరిస్థితి విషమం



**ఏటూరునాగారం, నవంబర్ 08(జనంసాక్షి) :** తాడ్వాయి సమీపంలో జరిగిన దుర్ఘటనలో ఏటూరునాగారం మండలానికి చెందిన చిటమట రాజు అనే యువకుడు దుర్మరణం చెందగా, మరో వ్యక్తి విష్ణు తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల ప్రకారం, వారు ప్రయాణిస్తున్న బైక్ను లారీ ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో చిటమట రాజు అక్కడికక్కడే మృతి చెందగా, విష్ణును స్థానికులు అత్యవసరంగా ఆసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ప్రమాదం జరిగిందని తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు ప్రారంభించారు.

# నిర్మాణాలు పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలి

- ఇండ్లు లేని నిరుపేదలతో కలిసి గాంధీ సెంటర్లో రాస్తారోకో
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వరకు భారీ ర్యాలీ




**తొర్రూరు నవంబర్ 08 (జనంసాక్షి) :** తొర్రూరు పట్టణ కేంద్రంలో నిర్మాణంలో పూర్తయి నాలుగు సంవత్సరాలు దాటితున్న గత ప్రభుత్వం పంపిణీ చేయకుండా ఉండదని సాగుతో ఆ ప్రభుత్వాన్ని గద్దె దించి .. ప్రస్తుత ప్రభుత్వాన్ని గద్దె పై కూర్చోబెట్టి రెండు సంవత్సరాలుగా కావస్తున్న ఇంట్లో పంపిణీ చేయకుండా నిలిచి ఉదయించడం ఎంతవరకు సమంజసమని సీపీఎం పార్టీ తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్ విమర్శించారు. శనివారం సీపీఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేద మహిళలతో కలిసి గెస్ట్ హౌస్ నుండి బస్టాండ్ సర్కిల్ మీదుగా బయలు దేరిన ర్యాలీ వెజిటేబుల్ మార్కెట్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించి గోపాలగిరి రోడ్డు లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వరకు భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ యాకూబ్ మాట్లాడుతూ ఇండ్లులేని నిరు పేద మహిళలు చేస్తున్న పోరాటం మహిళా ఎమ్మెల్యేకు కనిపించకపోవడం దురదృష్ట కరమని అన్నారు. పాలకుర్తి నియోజక వర్గంకు ఇద్దరు ఎమ్మెల్యేలమని ప్రగల్బాలు పలికే అత్తా కోడళ్ళు... అసలు ఎమ్మెల్యే... కొసరు ఎమ్మెల్యే కూడా రాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటి కైనా జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వానికి తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంతో పాటు కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దొనుక దర్గయ్య, కొమ్మనబోయిన యాకయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు ఎండి అమీర్, సీపీఎం పార్టీ నాయకులు కొత్త వెంకట్ రెడ్డి, కొమ్మనబోయిన పుష్ప, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధన కమిటీ లీడర్లు శోభ, వరలక్ష్మి, రేణుక, సాయిలు, శమీన, అమీనా, భవాని, వసంత, శారద, భరత్, హరి, నవనీత కృష్ణ, ముందు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 8 (జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా పరిధిలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి శనివారం పరిశీలించారు. ధర్మసాగర్ మండలం ఉనికి చర్ల, ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను నిర్వాహకులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అమ్మకానికి ధాన్యాన్ని తీసుకు వచ్చిన రైతులతో అదనపు కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాట్లు, కొనుగోలు ప్రక్రియ సంబంధించిన వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాలని నిర్వాహకులకు అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సూచించారు.


# యువతకు ప్రేరణ శివనాగేష్

### పేదరికంలో పుట్టి ఉన్నత ఉన్నత చదువుల్లో ప్రతిభ

- గ్రూప్ - 2 తో ఎంపీఓ ఉద్యోగంలో చేరిక
- నేటి యువతకు ఆదర్శం
- శివ నాగేష్ ను అభినందించిన పలువురు



**వరంగల్ బ్యూరో, నవంబర్ 08 (జనం సాక్షి) :** నిరంతర పట్టుదల కృషి ఉంటే దేన్నైనా సాధించవచ్చు.. దీనికి పేదరికం అటు కాదు అని నిరూపించాడు హనుమకొండ విద్యారణ్యపురిలోని సుందరయ్య నగర్ కాలనీకి చెందిన పేద కుటుంబంలో పుట్టిన కొలపాక శివ నాగేష్ ప్రస్తుతం గ్రూప్ - 2 ఉద్యోగం సాధించాడు. ఎంపీ ఓ గా సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో ఉద్యోగ బాధ్యతలను చేపట్టాడు. కూలి పని చేసుకుని జీవనం సాగించే తన తల్లిదండ్రులైన రూప కుమారస్వామి లకు ఎంతో గౌరవాన్ని అందించే విధంగా తన చదువును కొనసాగించి ఉద్యోగం సాధించాడు. ఇష్టపడి కష్టపడి చదివిన శివ నాగేష్ తన పదవ తరగతిని మార్కాజీ ప్రభుత్వ హై స్కూల్లో పూర్తి చేశాడు.తరువాత హనుమకొండ ప్రభుత్వ వృత్తి విద్యా కళాశాలలో ఎంఎల్టీ వృత్తి కోర్సును అభ్యసించాడు. శివ నాగేష్ తన డిగ్రీని కాకతీయ డిగ్రీ కాలేజీ, హనుమకొండలో పూర్తిచేశాడు.తరువాత తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీలో తన పోస్ట్ గ్రాడ్యుయేషన్ (ఎపిడమాలజీ అండ్ పబ్లిక్ హెల్త్) పూర్తి చేశాడు. తన కృషి, పట్టుదలతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్-4 పరీక్షలో విజయాన్ని సాధించి,టీజీఎంఆర్ఐఈఎస్ హనుమకొండ బాయ్స్ -1, పెద్దమ్మగడ్డలో జూనియర్ అసిస్టెంట్గా చేరాడు.తరువాత గ్రూప్-2 పరీక్షలో ప్రతిభ కనబరచి ఎంపీఓ(మండల పంచాయతీ ఆఫీసర్) హోదాను సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో పొందాడు. ఈ సందర్భంగా శివ నాగేష్ ను పలువురు అభినందిస్తున్నారు. తన కష్టంతో జీవితాన్ని మార్చుకున్న శివ నాగేశ్ యువతకు ప్రేరణగా నిలుస్తున్నాడు. శివ నాగేష్ ను ప్రతి ఒక్క యువత ఆదర్శంగా తీసుకోవలసిన అవసరం ఉంది.



# నీటమునిగి కుళ్లిన పంటలు

### ప్రభుత్వ ఆదుకోవాలి : సీపీఐ(ఎంఎల్) ఎన్డీ



**మరిపెడ నవంబర్ 8(జనంసాక్షి) :** మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామ శివారు పరిధిలోని బోడతండ లో ఇటీవల "మెంథా" తుఫాను వల్ల తీవ్రంగా నష్టపోయిన పంటలను సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, " అన్ని రకాల పంటలను ప్రభుత్వమే.కొనుగోలు చేయాలి. తేమ పేరుతో కటింగ్లు విధించి రైతులను ఇబ్బందులకు గురి చేయకూడదని డిమాండ్ చేశారు.అదే సమయంలో, ప్రభుత్వం కు జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో ఉన్న శ్రద్ధ రైతుల పక్షాన లేకుండా వ్యవసాయ అధికారులు తమ ఆఫీసులకే పరిమితమైపోతున్నారని తీవ్రంగా ఆక్షేపించారు. రైతుల సమస్యలకు పరిహారం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం రైతుల పంటలను కాపాడాలని, తడిసిన ధాన్యాన్ని పత్తి ,మొక్కజొన్న పంటలను ఎవో, ఎఈఓ అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి పంట నష్టాన్ని అంచనా వేసి పేద రైతులను కాపాడాలని లింగన్న స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గుగులోత్ చంద్రు, గుగులోత్ గోంది,బానోత్ బోడి చంద్రయ్య,బోడ వాలి పాల్గొన్నారు.

# కొండ దిగిన వెంకన్న.. ముగిసిన బుగులోని జాతర

- ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా సాగిన బ్రహ్మోత్సవాలు
- వెంకటేశ్వరుని దర్శించుకున్న లక్షలాది భక్తజనం



**రేగొండ, నవంబర్ 08(జనం సాక్షి):** పచ్చని ఎతైన కొండలు..ఆహ్లాదాన్ని కలిగించే వాతావరం.. గోవింద నామ స్మరణలతో సాగిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ చివారులో గల శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర శనివారంతో ముగిసింది.లక్షలాది భక్తుల దర్శనాల అనంతరం స్వామి వారు కొండదిగి తిరుమలగిరి గ్రామ వీధుల గుండా తిరుగుతూ పూజారి కూర్మచలం వెంకటేశ్వర్లు ఇంట్లో సేదతీరుతారు.

#### స్వామి వారి హుండీలో రూ.50వేల నగదు..రెండు బంగారు గొలుసులు

మండలంలోని పెద్దకొడేపాక గ్రామానికి చెందిన పల్నాటి శ్రీధర్, వినోదల కూతురు నిఖిత కు జెంకో లో ఏఈ గా ఉద్యోగం సాధించగా మొక్కిన మొక్కు ప్రకారం మొదటి జీతం రూ.యాభై వేల తో పాటు రెండు బంగారు గొలుసులను స్వామి వారి హుండీలో వేసి తమ మొక్కు చెల్లించుకున్నారు.

#### స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు

బుగులు పోగొట్టే శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి వారిని శనివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిశీధర్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు, జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్,తాడ్వాయి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి వేరువేరుగా స్వామివారిని దర్శించుకున్నారు.



#### కొండపై గుండెనొప్పి...కాపాడిన రోవర్ వినయ్ కుమార్

స్వామి వారి దర్శానికి వచ్చిన ఓ వృద్ధ మహిళ కొండెక్కిన క్రమంలో గుండె నొప్పితో అస్వస్థతకు గురైంది.గమనించిన భూపాలపల్లి ఏరియా,స్కౌటింగ్ రోవర్ వినయ్ కుమార్ మహిళను హుటాహుటిన చేతులపై ఎత్తుకొని కొండదిగి మహిళ ప్రాణాలు కాపాడాడు.రోవర్ సాహసాన్ని అభినందిస్తూ ఆలయ ఈవో బిల్లా శ్రీనివాస్,చైర్మన్ రమణ రెడ్డి శాలువాతో సత్కరించారు.

# గెలుపోటములు సమానంగా స్వీకరించాలి



**పినపాక, నవంబర్ 8 (జనం సాక్షి) :** ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండి గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ క్రీడాకారులకు సూచించారు. శనివారం రాష్ట్రస్థాయి 69వ బాల బాలికల కబడ్డీ పోటీలు పినపాక మండలం ఈ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డిఇఓ నాగలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం పది జిల్లాల క్రీడాకారుల చేత గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పినపాక నియోజకవర్గానికి రాష్ట్రస్థాయి క్రీడలు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, క్రీడా మంత్రులకు, జిల్లా కలెక్టర్‌కు జిల్లా అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కంది చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయం అని కొనియాడారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామం ఈ బయ్యారంలో రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడల వేదిక కావడం గర్వంగా ఉందన్నారు. క్రీడాకారులను అభినందించారు. అనంతరం కంది చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంది సుబ్బారెడ్డి మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడాకారులతో వసతితో పాటు భోజన సౌకర్యం సైతం కల్పించినట్లు వివరించారు. క్రీడాకారులకు దుస్తులు సైతం అందించినట్లు తెలిపారు. కంది చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ గేమ్స్ నిర్వహిస్తున్న కారణంగా వారిని అభినందించారు. అనంతరం ఎంఈఓ నాగయ్య, ఎంపీడీవో సంకీర్త్, ఎంపీ ఓ వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ సానిటేషన్ పరంగా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఏజిహెచ్ ఐలాపురం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. జిల్లా కలెక్టర్ టాస్ వేసి కబడ్డీ క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హోరా హోరిగా నాలుగు మ్యాచులు నిర్వహించినట్లుగా క్రీడల కార్యదర్శి నరేష్, పిడి వీరన్న తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గోపాలకృష్ణ, ఎస్ఐ సురేష్, స్థానిక గ్రామ పెద్దలు కంది సుబ్బారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, బండారు సాంబ, గ్రామస్తులు, మండలం నుండి వేలాది మంది యువత పాల్గొన్నారు.

# తుంగతుర్తిలో అట్టహాసంగా ముగిసిన 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్



**తుంగతుర్తి, నవంబర్ 8 (జనం సాక్షి) :** నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థినిలు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని గురుకుల పాఠశాల, డిసిఓ శోభారాణి అన్నారు. గత మూడు రోజుల నుండి తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కొనసాగుతున్న 11వ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ శనివారం విద్యార్థులు కేరింతల మధ్య క్రీడలు అట్టహాసంగా ముగిసాయి. ఈ క్రీడలకు సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, జనగాం జిల్లాలకు చెందిన 09 గురుకుల పాఠశాలలకు చెందిన 765 మంది విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు ,ఈ క్రీడా పోటీల్లో జనగాం జిల్లా పాలకుర్తి గురుకుల పాఠశాల ఛాంపియన్ గా నిలిచింది. ఓరల్ ఛాంపియన్ గా అండర్ 14 విభాగంలో పాలకుర్తి 30 పాయింట్లతో, అండర్ 17 విభాగంలో జఫర్గడ్ పాఠశాల 30 పాయింట్లతో, అండర్ 19 విభాగంలో అడ్డగూడూరు పాఠశాల 35 పాయింట్లతో, విజేతగా నిలిచారు, ఓరల్ ఛాంపియన్గా అండర్ 14 విభాగంలో వలిగొండ గురుకుల పాఠశాల 25 పాయింట్లు, అండర్ 17 విభాగంలో ఆలేరు పాఠశాల 39 పాయింట్లు, అండర్ 19 విభాగంలో వలిగొండ గురుకుల పాఠశాల, 34 పాయింట్లతో విజేతగా నిలిచారు, అథ్లెటిక్ విభాగంలో అండర్ 19 విభాగంలో వలిగొండ గురుకుల పాఠశాల 59 పాయింట్లు తో విజేతగా నిలిచారు, వ్యక్తిగత చాంపియన్షిప్ విభాగంలో కూడా విద్యార్థులు చక్కటి ప్రతిభ చూపి తమ పాఠశాల కు గుర్తింపు తెచ్చారు, జోనల్ స్థాయి ఛాంపియన్గా పాలకుర్తి, అడ్డ గూడూరు, గురుకుల పాఠశాలలకు ట్రోఫీలు అందజేశారు ముగింపు సందర్భంగా విద్యార్థుల ఆటపాటలతో సందడి నెలకొంది. విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు, బతుకమ్మ ఆడారు. అనంతరం వివిధ విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కే. సంధ్యారాణి, నకిరేకల్, తిప్పర్తి, కట్టంగూర్, నిడమానూరు , చండూరు ప్రిన్సిపాల్ లు,స్పోర్ట్స్ ఓవరాల్ ఇన్చార్జి జ్యోతిర్మయి, డాక్టర్ విజయ్ కుమార్, హెచ్ ఈ ఓ రవికుమార్,పీడీ లు, పీఈటీ లు,మూడు జిల్లాల గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాల్ లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కులమతాలకతీతంగా అయ్యప్పస్వాములకు అన్నదానం



**మునుగోడు, నవంబర్ 8 (జనంసాక్షి) :** కులమతాలకతీతంగా అయ్యప్ప మాల ధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమం.కులమత బేధాలు లేకుండా అందరూ సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో మండల నాయకులు మాజీ కోఆప్షన్ ఎండి అన్వర్ ఆధ్వర్యంలో మునుగోడు పట్టణ కేంద్రంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచులు మిర్యాల వెంకన్న,పందుల నరసింహ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్వాయి జితేందర్ రెడ్డి,ఎస్సై ఇరుగు రవి,గాలీబ్,ఎండి గౌస్,ఎండి ఖలీద్, తాజుద్దీన్,ఉమర్, సాగర్,అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**బూర్గంపహాడ్, నవంబర్ 8 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. వాహన దారులు మండల కేంద్రానికి చెందిన దేగల తిరుమలరావు, నిరుడు సతీష్‌ల ట్రాక్టర్లో కుకునూరు మండలం సీతానగరం గ్రామ పరిధిలోని కిన్నెరసాని వాగులోని ఇసుకను అక్రమంగా బూర్గంపహాడ్ కి తీసుకు వెళ్తుండగా శుక్రవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసి ట్రాక్టర్ ని సీజ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు కృష్ణసాగర్ గురుకుల విద్యార్థుల ఎంపిక



**బూర్గంపహాడ్, నవంబర్ 8 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం కృష్ణసాగర్ తెలంగాణ గిరిజన గురుకుల బాలుర కళాశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు అండర్-17 విభాగంలో రాష్ట్ర స్థాయి హాకీ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ మెండెం దేవదాస్ తెలిపారు. జిల్లా స్థాయి సెలక్షన్ పోటీలు కొత్తగూడెం లోని ప్రకాశం స్టేడియంలో నిర్వహించగా, కృష్ణసాగర్ గురుకుల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత సాధించారు. బైపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పి సాయిరాం, ఎస్ సాయి కార్తీక్, ఎస్ కృష్ణ మనోహర్, కే కిరణ్, పి అనిల్ లను ప్రిన్సిపాల్ మెండెం దేవదాస్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులను అభినందిస్తూ, రాష్ట్రస్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

# ఖమ్మం సౌత్ జోన్ క్రీడల్లో ఎస్‌వీఎం విద్యార్థుల సత్తా



**ఖమ్మం, నవంబర్ 8 (జనం సాక్షి) :** సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన ఖమ్మం సౌత్ జోన్ క్రీడల్లోబాలికల విభాగం అండర్ 17 కబడ్డీ పోటీల్లో ఖమ్మం శ్రీనివాస నగర్ లో గల ఎస్ వి ఎం పాఠశాల విద్యార్థినులు ద్వితీయ స్థానంలో నిలిచి మెమొ%శీ%టో, సిల్వర్ మెడల్స్ సాధించారు. శనివారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు డాక్టర్ కిషోర్, కొండా శ్రీధర్ రావు, ఉమా కిషోర్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థినీ - విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలనీ, క్రీడలు ఆడటం వలన శరీరానికి తగిన వ్యాయామం జరిగి పిల్లలు ఆరోగ్యంగా దృఢంగా ఉంటారనీ, ముఖ్యంగా బాలికలు తమ ఆత్మ రక్షణ కొరకు క్రీడలు బాగా దోహదం చేస్తాయనీ ,అన్ని రకాల క్రీడల్లో పాల్గొనడం వలన విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుందనీ ,విద్యార్థులు రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలలో కూడా పాల్గొనే విధంగా పాఠశాలలో జరుగుతున్న అన్ని క్రీడల్లో పాల్గొని వాటిలోని మెళకువలను వ్యాయామ ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకోవాలని, వారు చదువుతున్న పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు తెలియజేస్తూ, గెలుపు పొందిన విద్యార్థినులను వారు మనస్ఫూర్తిగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ యం.ప్రసాద్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 48 గంటల్లో గన్ని సంచుల సరఫరా

- జిల్లాలో గన్నీ సంచుల కొరత లేదు
- అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం, నవంబర్ 8 (జనం సాక్షి) :** ధాన్యం కొనుగోలుకు అవసరమైన మేర గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని, ప్రతిపాదనలు పంపిన 48 గంటల లోపు కొనుగోలు కేంద్రాలకు గన్ని సంచులు సరఫరా చేస్తున్నామని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్-2025 ధాన్యం కొనుగోలుకు సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని సంచులు, టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో పెట్టడం జరిగిందని అన్నారు. ధాన్యం కొనుగోలు అవసరాలకు మాత్రమే గన్ని సంచులు అందించడం జరుగుతుందని, రైతుల ఇంటి వద్దకు గన్ని సంచులు ఇవ్వవద్దని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇప్పటివరకు 9 లక్షల 71 వేల 500 గన్ని సంచులు పంపిణీ చేశామని అన్నారు. గన్ని సంచుల కోసం కొనుగోలు కేంద్రాలు ఇండెంట్ పెట్టిన 48 గంటల లోగా సరఫరా చేస్తున్నామని, గన్ని సంచులకు జిల్లాలో ఎక్కడా కొరత లేదని అదనపు కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## సుఖాంతమైన బాలిక మిస్సింగ్ మిస్టరీ



**జవహర్‌నగర్, నవంబర్ 8 (జనంసాక్షి) :** జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నోబుల్ స్కూల్లో ఏడవ తరగతి చదువుకుంటున్న శృతిక అనే బాలిక నిన్న సాయంత్రం అదృశ్యమైన ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళన కలిగించింది. అమ్మాయి కనబడకపోవడంతో తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించగా, స్కూల్ వద్ద వాతావరణం క్షణాల్లో ఉద్రిక్తమైంది. ఫిర్యాదు స్వీకరించిన వెంటనే జవహర్ నగర్ పోలీసులు చురుగ్గా రంగంలోకి దిగి, కేసు నమోదు చేసి, సిఐ సైదయ్య ఆధ్వర్యంలో ఎస్ఐ వేణుమాధవ్ ప్రత్యేక బృందాలు దర్యాప్తును వేగవంతం చేసి, సాంకేతిక ఆధారాలు, సీసీ కెమెరా ఫుటేజ్, కాల్ డేటా విశ్లేషణ ద్వారా పోలీసులు బాలిక అడుగుజాడలను అన్వేషించి, కొన్ని గంటల్లోనే ఆమె ఆచూకీని కనుగొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ వేణుమాధవ్ మీడియాతో మాట్లాడుతూ బాలిక తల్లి తండ్రులు మందలించడం తో ఎవరికీ చెప్పకుండా స్కూల్ నుండి జనగం జిల్లా ఇటిక్యాల గ్రామంలోని బంధువుల ఇంటికి వెళ్లిందని, బాలికను విచారించగ తల్లి తండ్రుల మీదా కోపముతో వెళ్లినట్టు చెప్పిందని అన్నారు పిల్లల పై దుర్సుగా అవహేళనగా ప్రవర్తించొద్దని, ప్రేమ అనురాగాలతో మెసులుకోవాలని పిల్లల పై తల్లి తండ్రులు మరింత శ్రద్ధ సహనం తో వ్యవరించాలని తల్లి తండ్రులకు ఎస్ ఐ వేణు మాధవ్ చూసించారు. మా బృందం సమయానికి స్పందించి సాంకేతిక సాక్ష్యాలను పరిశీలించడం వల్లే ఆమెను క్షేమంగా గుర్తించగలిగాము బాలికకు కౌన్సిలింగ్ ఇచ్చి, తల్లిదండ్రుల వద్దకు సురక్షితంగా అప్పగించామని తెలిపారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**బొంరాస్‌పేట, నవంబర్ 8 (జనం సాక్షి) :** తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం మండల పరిధిలోని బొట్లవని తండాలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం టపాకాయలు పేల్చి సంబరాల్లో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ నాయక్, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు వారాలుగా నిరంతర శ్రమదానం

- జోరుగా పారిశుద్ధ్య కార్యక్రమాలు
- 42వ డివిజన్లో పాకాలపాటి పర్యవేక్షణలో..



**ఖమ్మం, నవంబర్ 8 (జనం సాక్షి) :** ఖమ్మం ఖిల్లా ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు, రాష్ట్ర యువజన నాయకుడు తుమ్మల యుగంధర్ పర్యవేక్షణలో ఖమ్మం ఖిల్లా పై పారిశుద్ధ్య కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. క్లీన్ ఖమ్మం- క్లీన్ ఖిల్లా నినాదాన్ని నిజం చేస్తూ, తుమ్మల యుగంధర్ పిలుపుమేరకు 42వ డివిజన్ కార్పొరేటర్ పాకాలపాటి విజయనిర్మల శేషగిరి పర్యవేక్షణలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఖమ్మం మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది, డిఆర్ఎఫ్ సిబ్బంది వీటిలో చురుకుగా పాల్గొంటున్నారు. జిల్లా కాంగ్రెస్ నాయకుడు పాకాలపాటి శేషగిరి తనతోపాటు కాంగ్రెస్ జిల్లా నాయకులు, షాదిఖానా చైర్మన్ ఖదీర్, డైరెక్టర్ సమద్, కాంగ్రెస్ పార్టీ వన్ టౌన్ ఇన్చార్జి ఖాదర్ బాబా తదితరులు స్వయంగా పాల్గొని శ్రమదానం చేస్తున్నారు. ఖిల్లా పై ఉన్న చెత్తాచెదారం, ముళ్ళపొదలు, పిచ్చి మొక్కలు, ప్రహరీ చుట్టూ ఉన్న జనావాసాలపై వేలాడుతున్న చెట్లు, వాటి కొమ్మలను తొలగిస్తున్నారు. మరో వారం రోజుల్లో పారిశుద్ధ్య డ్రైవ్ పూర్తయ్యే అవకాశం ఉంది.

## సిఎం రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యంగా ఉండాలి

- ఎమ్మెల్యే బాలు నాయక్



**కొండమల్లేపల్లి, నవంబర్ 8 (జనంసాక్షి) :** అశేష ప్రజాధారణ ఉన్న ప్రజానేత, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని, శక్తివంతంగా రాష్ట్రాన్ని పరిపాలిస్తూ ప్రజలందరి ఆశీస్సులు రేవంత్ అన్నపై ఉండాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆకాంక్షించారు ముఖ్యమంత్రి రేవంత్ అన్న ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో యువకులకు ఉద్యోగ అవకాశం, పేదలు, రైతులు, సకల జనుల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ, రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మా రేవంత్ అన్న నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మొక్కను బహుకరించారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**సూర్యాపేట ప్రతినిధి, నవంబర్ 8 (జనంసాక్షి) :** ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి ఐకెపి కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యాన్ని కాంటా వేసి లిఫ్ట్ చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఐకెపి కేంద్రాలకు తరలించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి త్వరగా బిల్లులు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వం తక్షణమే ఐకెపి కేంద్రాలకు లారీలను పంపి వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్టుగా కాంటాలు వేసి మిల్లులకు తరలించాలన్నారు.ఇటీవల కురిసిన తుఫాన్ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది ఎకరాల్లో వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న, ఇతర వాణిజ్య పంటలతో పాటు కూరగాయలు తీవ్రంగా నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.వరి పంటకు ఎకరాకు 30 వేలు,పత్తి పంటకు ఎకరాకు 50 వేలు, ఇతర వాణిజ్య పంటలకు 70 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. ప్రభుత్వం తక్షణమే రైతాంగానికి సహాయం అందించాలని పేర్కొన్నారు.రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిపులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పెండింగ్ ఫీజు బకాయిలను చెల్లించి ఎస్సీ, ఎస్టి, బిసి, మైనారిటీ పేద విద్యార్థులకు చదువు ఆటంకం కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.తక్షణమే ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.900 కోట్లు విడుదల చేయాలని కోరారు.ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి,సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావు,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి పాల్గొన్నారు.




## కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

- సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్. వీరయ్య

**రామన్నపేట, నవంబర్ 8 (జనంసాక్షి) :** కార్మిక వర్గం సంఘటితంగా తిరగబడితే ఎంతటి నియంతలైన గద్దె దిగాల్సిందేనని ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా జరిగే పరిణామాలను చుస్తే అర్థం అవుతుందని సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.వీరయ్య పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో స్థానిక మల్లికార్జున ఫంక్షన్ హాల్లో సీఐటీయు జిల్లా నాలుగో మహాసభలు ఉత్సహపూరితంగా జరిగాయి. జిల్లా వ్యాప్తంగా 300మంది 17 మండలాల నుండి వివిధ రంగాల నుండి కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రారంభ సూచికంగా అరుణపతాకాన్ని జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు ఆవిష్కరించగా నాయకత్వం, ప్రతినిధులు అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎస్. వీరయ్య మాట్లాడుతూ ప్రపంచాన్ని ఆయుధం సంపత్తితో శాసిస్తున్న అమెరికా లో న్యూయార్క్ నగరంలో కార్మికుల పక్షపాతి, జోహ్రాన్ మాందనీ విజయం, ఇటీవల శ్రీలంకలో జరిగిన ఎన్నికల్లో దిస నాయకే విజయం పెట్టుబడి దారులకు చెంపపెట్టు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం, జిల్లా నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గొరిగే సోములు, ఎండీ. పాషా, చిలువేరు రమా కుమారి,దోనూరి నర్సిరెడ్డి,తుర్కపల్లి సురేందర్, బొడ్డుపల్లి వెంకటేశం, సుబ్బురు సత్యనారాయణ,పైళ్ళ గణపతి రెడ్డి, మాయ కృష్ణ,నకిరేకంటి రాము, ఆడిమూలం నందిశ్వర్,స్వప్న, కోట సంధ్యా రాణి, బందెల బిక్షం, అప్పం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



# విపణి

## విక్రయానికి లక్ష ఇళ్లు

- ముంబై తర్వాత అత్యధిక ఇన్వెంటరీ హైదరాబాద్‌లోనే..
- వీటిల్లో సగానికి పైగా పశ్చిమ హైదరాబాద్‌లోనే..
- ఎఫ్ఎస్ఐ, అధిక సరఫరా, ప్రభుత్వ ప్రతికూల విధానాలు వంటి కారణాలనేకం

నాలాలు, చెరువుల సమీపంలో ఇల్లు కొనేందుకు జంకుతున్న కస్టమర్లు 'ఆదిభట్లలో ఓ నిర్మాణ సంస్థ రెండేళ్ల క్రితం భారీ గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్‌ను ప్రారంభించింది. ఇప్పటి వరకు వంద అపార్ట్‌మెంట్లను కూడా విక్రయించలేకపోయింది. దీంతో నిర్మాణ పనులను మధ్యలోనే ఆపేసి, ఆఫీసును తాత్కాలికంగా మూసివేశారు. ఉద్యోగుల జీతభత్యాలు, నిర్వహణ ఖర్చులను కూడా భరించలేని పరిస్థితి ఏర్పడటంతో ప్రస్తుతం బిల్డర్ కొనుగోలుదారుల కోసం ఎదురుచూస్తున్నాడు.' ..ఒకరిద్దరు కాదు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో చాలా మంది పరిస్థితి ఇదే. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మందగమనం, ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్(ఎఫ్ఎస్ఐ)పై ఆంక్షలు లేకపోవడం, అపరిమిత సరఫరా, వడ్డీ రేట్లు, అధిక ధరలు, ప్రభుత్వ ప్రతికూల విధానాలు వంటి రకరకాల కారణాలతో అపార్ట్‌మెంట్ల విక్రయాలు మందకొడిగా సాగుతున్నాయి. దీంతో నగరంలో ఇన్వెంటరీ పెరిగిపోయింది. కస్టమర్ల వాకిన్స్ లేకపోవడంతో అపార్ట్‌మెంట్లు ఖాళీగా ఉన్నాయి.నిర్దిష్ట కాలంలో మార్కెట్‌లో అమ్ముడుపోకుండా ఉన్న ఇళ్లు లేదా అమ్మకానికి సిద్ధంగా ఉన్న ఇళ్లు, అపార్ట్‌మెంట్లను ఇన్వెంటరీగా పరిగణిస్తుంటారు. ప్రస్తుతం దేశంలోని ఏడు ప్రధాన మెట్రో నగరాలలో ఈ ఏడాది సెప్టెంబర్ వరకు 5,61,756 ఇన్వెంటరీ యూనిట్లున్నాయి. ఇందులో అత్యధికంగా ముంబైలో 1.76 లక్షల యూనిట్లుండగా.. రెండో స్థానంలో హైదరాబాద్ నిలిచింది. ప్రస్తుతం నగరంలో 95,331 ఇన్వెంటరీ యూనిట్లున్నాయి.



## డిజిటల్ గోల్డ్ కొనుగోలుదారులకు సెబీ అలర్ట్!

న్యూఢిల్లీ:బంగారంలో పెట్టుబడుల కోసం చాలా మంది ఇటీవల కాలంలో డిజిటల్ గోల్డ్‌పై ఆధారపడుతున్నారు. ఎక్కడికీ వెళ్లే పని లేకుండా, ఇంటి నుంచే కొనుగోలుకు అవకాశం ఉండడంతో ఈ తరహా కొనుగోళ్లకు ఎక్కువమంది మొగ్గుచూపుతున్నారు. ఈ నేపథ్యంలో మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ కీలక ప్రకటన చేసింది. డిజిటల్ లేదా ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో లభించే గోల్డ్ ఉత్పత్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మదుపర్లకు సూచించింది. దీనివల్ల ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందంటూ శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది."కొన్ని డిజిటల్/ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు పెట్టుబడిదారులకు డిజిటల్ గోల్డ్/ఇ-గోల్డ్ ప్రొడక్టులను అందిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. భౌతిక బంగారంలో పెట్టుబడికి ప్రత్యామ్నాయంగా డిజిటల్ గోల్డ్ ప్రాచుర్యం పొందింది.



అటువంటి డిజిటల్ గోల్డ్ ఉత్పత్తులు సెబీ నియంత్రణ పరిధిలోకి రావు. ప్రస్తుత చట్టాల ప్రకారం అవి సెక్యూరిటీలు గానీ, కమోడిటీ డెరివేటివ్‌లు కావు కాబట్టి వాటికి సెబీ నియంత్రణ వర్తించదు. అవి పూర్తిగా సెబీ వెలుపల పనిచేస్తాయి. అలాంటి ఉత్పత్తులకు సెక్యూరిటీల మార్కెట్ పరిధిలోని పెట్టుబడిదారుల రక్షణ విధానాలు ఏవీ వర్తించవు" అని సెబీ తన ప్రకటనలో పేర్కొంది. డిజిటల్ గోల్డ్‌లో కౌంటర్‌పార్టీ, ఆపరేషనల్ రిస్కులు పొంచి ఉంటాయని హెచ్చరించింది. అంటే సదరు ప్లాట్‌ఫామ్ తిరిగి డబ్బు చెల్లించలేకపోవడం, నిర్వహణపరమైన ఇబ్బందులకు ఆస్కారం ఉంటుందని పేర్కొంది. మ్యూచువల్ ఫండ్స్ అందించే ఎక్స్ఛేంజ్ ట్రేటెడ్ ఫండ్స్ స్టాక్ ఎక్స్ఛేంజీల్లో ట్రేడయ్యే ఎలక్ట్రానిక్ గోల్డ్ రిసీట్‌లు లు వంటివి సెబీ పరిధిలోకి వస్తాయని తెలిపింది. వీటిని రిజిస్టర్డ్ మధ్యవర్తుల నుంచి కొనుగోలు చేయొచ్చని తెలిపింది.

## మస్క్‌కు భారీ ప్యాకేజ్

### ట్రిలియన్ల డాలర్ల వేతనం అందుకోనున్న మొదటి సీఈవోగా రికార్డు



- దిగ్గజ సీఈఓల వేతనాలు ఇవే..

న్యూఢిల్లీ:ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన ఎలాన్ మస్క్.. త్వరలో మొట్టమొదటి ట్రిలియనీర్ కానున్నారు. టెస్లా కంపెనీ నుంచి ఆయనకు ట్రిలియన్ డాలర్ల వేతనం అందించడానికి..కంపెనీ వాటాదారులలో 75 శాతం కంటే ఎక్కువ మంది అంగీకరించారు. రానున్న దశాబ్దంలో.. టెస్లా అనుకున్న లక్ష్యాలను చేరుకుంటే.. భారీ ప్యాకేజీ అందుతుందని వారు షరతులు పెట్టారు.గరిష్ఠ వేతన ప్యాకేజీ అందుకోవాలంటే మస్క్ కొన్ని లక్ష్యాలను సాధించాల్సి ఉంటుంది. ఇందులో 2 కోట్ల వాహనాలు, 10 లక్షల రోబోటాక్సీలు, 10 లక్షల హ్యూమనాయిడ్ రోబోట్ల విక్రయించాలి. కంపెనీ సుమారు 400 బిలియన్ డాలర్ల స్థూల లాభాన్ని పొందాలి. ఈ లక్ష్యాలను చేరుకోవాలంటే, మార్కెట్ విలువ ప్రస్తుత 1.5 ట్రిలియన్ డాలర్ల నుంచి 8.5 ట్రిలియన్ డాలర్లకు చేరాలి. ఎలాన్ మస్క్ ప్యాకేజీ.. 2018లో తీసుకున్న ప్యాకేజీతో పోలిస్తే సుమారు 18 రెట్లు ఎక్కువ (56 బిలియన్ డాలర్లు). కాగా బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, మస్క్ ప్రస్తుత నికర విలువ దాదాపు 460 బిలియన్ డాలర్లు. ఈయన టెస్లా, స్పేస్‌ఎక్స్, ఎక్స్‌ఏఐల ద్వారా ఎక్కువ ఆర్జిస్తున్నారు. మైక్రోసాఫ్ట్, యాపిల్ సీఈఓల వేతనాలు భారీగా ఉన్నప్పటికీ.. మస్క్ వేతనంతో పోలిస్తే చాలా తక్కువ అని తెలుస్తుంది. ప్రపంచంలోని దిగ్గజ కంపెనీల సీఈఓల వేతనాల విషయానికి వస్తే..

**సత్య నాదెళ్ల (మైక్రోసాఫ్ట్):** 79.1 మిలియన్ డాలర్లు
**టిమ్ కుక్ (యాపిల్):** 74.6 మిలియన్ డాలర్లు
**జెన్సన్ హువాంగ్ (ఎన్విడియా):** 49.9 మిలియన్ డాలర్లు
**డేవిడ్ రిక్స్ (ఎలీ లిల్లీ):** 29.2 మిలియన్ డాలర్లు
**మార్క్ జుకర్ బర్గ్ (మెటా):** 27.2 మిలియన్ డాలర్లు
**సుందర్ పిచాయ్ (ఆల్ఫాబెట్):** 10.7మిలియన్ డాలర్లు
**హాక్ టాన్ (బ్రాడ్ కామ్):** 2.6 మిలియన్ డాలర్లు

## గుడ్ల ధరలు

హైదరాబాద్ ₹ 5.85
వరంగల్ ₹ 5.87

**బంగారం ధరలు (10 గ్రాములు)**
హైదరాబాద్
₹ 1,11,850 (22 క్యారెట్లు)
₹ 1,22,020 (24 క్యారెట్లు)

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 1,65,000

## అమల్లోకి ఐఆర్‌సీటీసీ కొత్త రూల్..

న్యూఢిల్లీ:ఐఆర్‌సీటీసీ.. వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా ట్రైన్ టికెట్ బుకింగ్ ప్రక్రియలో మరో మార్పును ప్రవేశపెట్టింది. రిజర్వేషన్ వ్యవస్థ ప్రయోజనాలను ప్రయాణీకులకు చేరేలా చూడటం, మోసాలను నివారించడమే లక్ష్యంగా ఆధార్ ఆధారిత ధ్రువీకరణను తప్పనిసరి చేస్తూ దీనిని ప్రవేశపెట్టింది. రిజర్వేషన్ ప్రారంభమైన మొదటి 15 నిమిషాలలో వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా రిజర్వ్ చేయబడిన రైలు టిక్కెట్లను బుక్ చేసుకునే ప్రయాణీకులకు.. ఆధార్ ఆధారిత ధృవీకరణ తప్పనిసరి. పదిహేను నిమిషాల తర్వాత మాత్రమే అధీకృత ఏజెంట్లు టిక్కెట్లు రిజర్వేషన్ తీసుకునేందుకు అవకాశం ఉంటుందని పేర్కొంది. అయితే ఇండియన్ రైల్వేస్ కంప్యూటరైజ్డ్ కౌంటర్ల ద్వారా రిజర్వ్ టిక్కెట్ల బుకింగ్ విషయంలో ఎటువంటి మార్పు లేదు.తాజా మార్గదర్శకాల ప్రకారం, ఉదయం వేళల్లో రిజర్వ్ చేయబడిన రైలు టిక్కెట్లను బుక్ చేసుకోవడానికి ఆధార్ ఆధారిత ధృవీకరణను తప్పనిసరి చేసింది. ఎవరైతే ఆధార్ ధృవీకరణ చేశారో.. వారే టిక్కెట్లను బుక్ చేసుకోగలరు. ఇది 2025 అక్టోబర్ 28 నుంచి అమల్లోకి వచ్చింది.




## సేవింగ్స్ అకౌంట్ ఉంటే రూ.7,500 క్యాష్‌బ్యాక్!!

న్యూఢిల్లీ:రోజువారీ ఖర్చుల కోసం మీరు యూపీఐ ద్వారా చెల్లింపులు చేస్తుంటే, ఈ ఆఫర్ మీకోసమే! ప్రైవేట్ రంగానికి చెందినడీసీబీ బ్యాంక్ తన హ్యాపీ సేవింగ్స్ ఖాతాదారులకు ప్రత్యేక క్యాష్‌బ్యాక్ ఆఫర్‌ను ప్రకటించింది. హ్యాపీ సేవింగ్స్ అకౌంట్ ద్వారా చేసే యూపీఐ లావాదేవీలపై కస్టమర్లు నెలకు రూ .625 వరకు, సంవత్సరానికి రూ .7,500 వరకు సంపాదించవచ్చు. ఈ ఆఫర్ను సద్వినియోగం చేసుకోవడానికి, మీరు డీసీబీబ్యాంక్లో హ్యాపీ సేవింగ్స్ ఖాతాను తెరవాలి. తరువాతఖాతాలోని మొత్తాన్ని ఉపయోగించియూపీఐ ద్వారా (డెబిట్ లావాదేవీలు) చేసిన చెల్లింపులపైబ్యాంకు ప్రతి త్రైమాసిక లేదా మూడు నెలల కోసారి క్యాష్ బ్యాక్ను మీఖాతాలోజమచేస్తుంది.




**నిబంధనలు, ప్రయోజనాలు**
ఖాతాలో కనీసం రూ.10,000 సగటు నెలవారీ బ్యాలెన్స్ నిర్వహించడం తప్పనిసరి.క్యాష్ బ్యాక్ కు అర్హత సాధించడానికి, సగటు త్రైమాసిక బ్యాలెన్స్ రూ. 25,000 లేదా అంతకంటే ఎక్కువ ఉండాలి. కనీస లావాదేవీ మొత్తం రూ. 500.ఆర్టీజీఎస్, నెఫ్ట్, ఐఎంపీఎస్‌ద్వారాదేవీలు ఉచితం.డీసీబీ బ్యాంక్ ఏటీఎం నుంచి అపరిమిత ఉచిత లావాదేవీలు

**యూపీఐ అంటే..**
యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ అనేది ఒక డిజిటల్ చెల్లింపు వ్యవస్థ. దీంతో మీ మొబైల్ ఫోన్ ద్వారా రోజులో 24 గంటలు, వారానికి 7 రోజులు తక్షణం డబ్బును పంపడం లేదా స్వీకరించడం సాధ్యమవుతుంది. ఈ వ్యవస్థను నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అభివృద్ధి చేసింది. యూపీఐ ద్వారా మీ బ్యాంకు ఖాతాను గూగుల్ పే, ఫోన్‌పే, పేటీఎం, భీమ్ వంటి యాప్‌లతో అనుసంధానం చేయవచ్చు.

## భారత్ వైపు జపాన్ చూపు

**: 2030 నాటికి 11 బిలియన్ డాలర్ల పెట్టుబడులు**

భారతదేశ ఆటోమొబైల్ పరిశ్రమ రోజురోజుకి అభివృద్ధి చెందుతోంది. ఇక్కడ కేవలం దేశీయ కంపెనీలు మాత్రమే కాకుండా.. విదేశీ కంపెనీలు కూడా తమ ఉనికిని చాటుకుంటున్నాయి.ఈ తరుణంలో జపనీస్ ఆటో దిగ్గజాలైన టయోటా, హోండా, సుజుకి దేశీయ విపణిలో ఏకంగా 11 బిలియన్ డాలర్ల పెట్టుబడికి సిద్ధమయ్యాయి. ఇది దేశంలోని అతిపెద్ద విదేశీ పెట్టుబడులలో ఒకటిగా నిలిచింది.ప్రపంచ వాహన తయారీదారులు చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకునే క్రమంలో.. ప్రత్యామ్నాయంగా భారతదేశాన్ని ఎంచుకుంటున్నాయి. ఇండియా కేవలం తయారీకి మాత్రమే కాకుండా.. ఎగుమతికి కూడా అనువైన దేశం కావడంతో చాలా దేశాల చూపు మనదేశంపై పడింది. అంతే కాకుండా ఇతర దేశాలతో పోలిస్తే.. భారత్‌లో ఖర్చులు కొంత తక్కువగా ఉంటాయి. నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి, మద్దతు ఇచ్చే ప్రభుత్వ విధానాలు విదేశీ కంపెనీలను ఆకట్టుకుంటున్నాయి.భారతదేశ కార్ల మార్కెట్లో దాదాపు 40 శాతం వాటా ఉన్న సుజుకి, ఏటా 40 లక్షల వాహనాలను ఉత్పత్తి చేయడానికి 8 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెడుతుంది.టయోటా కంపెనీ కూడా 3 బిలియన్ డాలర్ల పెట్టుబడికి సిద్ధమైంది. ఇందులో భాగంగానే.. హైబ్రిడ్



కాంపోనెంట్ సరఫరా గొలుసును విస్తరించాలని, మహారాష్ట్రలో కొత్త ప్లాంట్‌ను నిర్మించాలని యోచిస్తోంది.హోండా కంపెనీ కూడా.. భారతదేశాన్ని ఎగుమతి స్థావరంగా చేసుకోబోతున్నట్లు.. ఇక్కడ నుంచే 0 సిరీస్ ఎలక్ట్రిక్ కార్లలో ఒకదాన్ని ఎగుమతి చేయనున్నట్లు ప్రకటించింది.

**చైనాకు దూరం!:**2021 నుంచి భారతదేశ ఆటోమొబైల్ రంగంలో జపాన్ పెట్టుబడులు ఏడు రెట్లు పెరిగాయి. ఇదే సమయంలో చైనాకు నిధులను 80 శాతం కంటే ఎక్కువ తగ్గించాయి. చైనా ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్లో.. ధరలు పెరిగిపోవడం వల్ల, కంపెనీలకు వచ్చే లాభాలు క్రమంగా తగ్గిపోయాయి. ఈ కారణంగానే చైనాకు.. జపాన్ పెట్టుబడులు తగ్గినట్లు నిపుణులు చెబుతున్నారు.టయోటా 2030 నాటికి.. భారతదేశంలో 15 కొత్త లేదా అప్డేటెడ్ మోడళ్లను లాంచ్ చేయాలని యోచిస్తోంది. దీంతో తన మార్కెట్ వాటాను 8 నుండి 10 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనికోసం కంపెనీ పెడుతున్న పెట్టుబడులు.. వాహనాల ఉత్పత్తిని మరో 10 లక్షలు పెంచుతాయి.సుజుకి కూడా భారతదేశాన్ని తన ప్రపంచ ఎగుమతి స్థావరంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. దేశీయ %డ% అంతర్జాతీయ మార్కెట్లలో మారుతి సుజుకి ఆధిపత్యాన్ని చెలాయిస్తున్నాయి. సుజుకి యొక్క ప్రపంచ ఉత్పత్తి కేంద్రంగా భారతదేశాన్ని అభివృద్ధి చేయాలనుకుంటున్నామని కంపెనీ అధ్యక్షుడు తోషిహిరో సుజుకి అన్నారు.హోండా కంపెనీ.. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలను పెంచే యోచనలో ఉంది. హోండాకు, భారతదేశం దాని ప్రపంచ కార్ల వ్యూహంలో కేంద్రంగా మారుతోంది. ఇండియా ఇప్పుడు అమెరికా, జపాన్‌లతో పాటు హోండా యొక్క టాప్ మూడు కార్ల మార్కెట్లలో ఒకటిగా ఉందని సీఈఓ తోషిహిరో మిబే పేర్కొన్నారు.



## లెస్స పలికితివి మామా..

న్యూయార్క్‌:హైలెస్స రికార్డు..భారీ నౌక.. అందులో 130 మంది ప్రయాణికులు.. మొత్తంగా 1.18 లక్షల కిలోల బరువు. అయితే, కెనడాకు చెందిన కెవ్లేన్ మూక్.. నౌకను అలా తాడుకట్టి ఇలా ఒడ్డుకు(65 అడుగుల దూరం) లాక్కొచ్చేశాడు.తద్వారా అమెరికాలో జరిగిన స్ట్రాంగ్‌మ్యాన్ చాంపియన్స్ లీగ్‌ను గెలుచుకోవడంతోపాటు గిన్నిస్ బుక్‌లోకి కూడా ఎక్కాడు. ఇందుకోసం 81 సెకన్ల సమయం తీసుకున్నాడు. తన క్రేజీ కలలను నెరవేర్చుకోవడంలో తన భార్య ఎంతగానో సహకరించిందంటూ కృతజ్ఞతలు చెప్పాడు.ఆయన రికార్డులను ఛేదించడం ఇదే.. ఇదివరకే ఎత్తైనవి సాధించాడు. గుండ్లు ఎత్తడంలో ఈ గుండమ్మ ఫేమస్ అట. ఆస్ట్రేలియాకు చెందిన నికోల్ ఏకంగా 180 కిలోల గుండును ఎత్తడం ద్వారా అంతటి బరువున్న గుండును ఎత్తిన మహిళగా గిన్నిస్ రికార్డును సాధించింది. చిన్నప్పుడు అద్భుతాలు చేయాలనుకున్న మనసులో కథలను చదివి.. తాహా ఒక రోజు అలా అవ్వాలని నికోల్ కలలుగనేదట. మనకే అబ్దుల్ కలాం చెప్పారు. కలలు కనండి.. వాటిని సాకారం చేసుకోండి అని. మనం మొదటి సగం దగ్గరే ఆగిపోతున్నాం.. మారుమోహా మరి..బబుల్ గమ్‌లను చూస్తే అమెరికాకు చెందిన చాడ్ ఫెల్ అస్సలు గమ్మునుండడు. వాటితో రికార్డులను బద్దలు కొట్టేస్తాడు. ఎంతలా అంటే ఆయన రికార్డును మరెవరూ బద్దలు కొట్టలేనంతగా.. ఇంతకీ ఆ గిన్నిస్ రికార్డు ఎందులోనో తెలుసా? అతిపెద్ద బబుల్ గమ్ బుడగను ఊది పేల్చడంలో.. ఈయన ఏకంగా 20 అంగుళాల బబుల్‌గమ్ బుడగను ఊది.. ఇదిగో ఇలా పేల్చేశాడు. ఏదైతేనేం.. ఫెల్ రికార్డు సాధించి 20 ఏళ్లు దాటుతున్నా.. ఇప్పటివరకూ ఎవరూ దాన్ని బద్దలు కొట్టలేదట..

## దేశానికి ఎంపీనైనా నన్నే దోచేశారు..

**ఇక సామాన్యుల గతేంటి? .. టీఎంసీ ఎంపీ ఆవేదన**



కోల్‌కతా:రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలపై పశ్చిమ బెంగాల్ తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఎంపీ కళ్యాణ్ బెనర్జీ శనివారం ఆందోళన వ్యక్తం చేశారు. తనలాంటి ప్రజా ప్రతినిధులు కూడా ఇలాంటి మోసాలకు బలైపోతే సాధారణ పౌరుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.వారిని ఎవరు రక్షిస్తారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేవీసీ అప్‌డేట్‌తో పేరుతో స్కామర్లు రూ. 57 లక్షలు మాయం చేసిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.వెస్ట్ బెంగాల్‌లోని సెంట్రల్ ఎంపీ తనకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో ఖాతా ఉందని, దానిని తాను చాలా కాలంగా దాన్ని పట్టించుకోవడం లేదని చెప్పారు. అయితే నకిలీ %కెవై% అప్‌డేట్ పేరుతో తన ఫోటోను సూపర్ ఇంపోజ్ చేసి, పాన్ ,ఆధార్‌ను తప్పుగా ఉపయోగించి మోసానికి పాల్పడ్డారని తెలిపారు. అయితే ఏదో అంతర్గత లోపం వల్ల జరిగిందని చెప్తూ తన ఖాతాలో రూ. 57 లక్షలు జమ చేసిందని చెప్పారు. అయితే తనలాంటి వ్యక్తుల ఖాతాల్లే బ్యాంకు మోసాల బారిన పడితే, ఇక, సామాన్యులెలా ఎదుర్కొంటారు? ఆర్థిక మంత్రిత్వ శాఖ సైబర్ మోసాల నిరోధక విభాగాన్ని ఎందుకు ఏర్పాటు చేయడం లేదని కళ్యాణ్ బెనర్జీ ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో ఎస్‌బీఐ కోల్‌కతా పోలీసు సైబర్ క్రైమ్ విభాగానికి ఫిర్యాదు చేసింది. ఈ కేసును పూర్తిగా దర్యాప్తు చేయాలని కోల్‌కతా పోలీసు సీనియర్ అధికారులను ఆదేశించారు.

## తేజ్ ప్రతాప్ యాదవ్‌తో బీజేపీ ఎంపీ..

**అసెంబ్లీ ఎన్నికల వేళ బిహార్ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం**

పాట్నా:అసెంబ్లీ ఎన్నికల వేళ బిహార్ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. జనశక్తి జనతాదళ్ నేత తేజ్ ప్రతాప్ యాదవ్, బీజేపీ ఎంపీ రవి కిషన్ ఒకరిపై ఒకరు ప్రశంసలు కురిపించుకున్నారు.దీంతో రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు మొదలయ్యాయి. ఎన్డీఏ కూటమితో తేజ్ ప్రతాప్ చేతులు కలుపుతారనే ప్రచారం జోరందుకుంది. ఎన్నికల అనంతరం జరిగే పరిణామాలపై తేజ్ ప్రతాప్ చేసిన వ్యాఖ్యలు కూడా ఈ ఊహాగానాలకు ఊతం ఇచ్చాయి.పట్నా విమానాశ్రయంలో శుక్రవారం రవి కిషన్‌తో కలిసి కనిపించారు తేజ్ ప్రతాప్. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిరుద్యోగాన్ని తొలగించి యువతకు ఉపాధి కల్పించే వారితోనే తాను ఉంటానని వ్యాఖ్యానించారు. రాజకీయ నాయకుడిగా మారిన నటుడు రవి కిషన్‌ను తొలిసారిగా కలిసినట్లు చెప్పారు. ఆయన దేవుడి భక్తుడని, తాను కూడా భక్తుడినే అని చెప్పుకొచ్చారు. మరోవైపు ఎన్నికల తర్వాత పొత్తు గురించి ప్రశ్నించగా.. "ఆప్షన్లు తెరిచే ఉన్నాయి. వేల ఎంపికలు ఉన్నాయి. విజయం తర్వాత, అన్ని ఎంపికలు తెరిచే ఉంటాయని జవాబిచ్చారు.

**ఇందులో రహస్యం లేదు: రవి కిషన్**
తేజ్ ప్రతాప్ మంచి మనసున్న వ్యక్తి, భోలేనాథ్ భక్తుడని ఎంపీ రవి కిషన్ ప్రశంసించారు. ఎటువంటి వ్యక్తిగత ఎజెండా లేకుండా ప్రజలకు సేవ చేయాలనుకునే వారి కోసం కాషాయ పార్టీ తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని, ఇందులో ఎటువంటి రహస్యం లేదని ఆయన వ్యాఖ్యానించారు. కాగా, తేజ్ ప్రతాప్, రవి కిషన్ కలయిక బిహార్ రాజకీయాల్లో అందరి దృష్టిని ఆకర్షించింది. అయితే తేజ్ ప్రతాప్, ఆయన పార్టీ ఏ మేరకు ప్రభావం చూపుతుందనేది ఎన్నికల తర్వాత తెలుస్తుందని విశ్లేషకులు అంటున్నారు.



## శాంతి చర్చలు విఫలం

తేలకుండానే ముగిశాయి. చర్చలు విఫలమవడానికి పాకిస్తాన్ బాధ్యతారహిత వైఖరే కారణమని ఆఫ్ఘనిస్తాన్‌లోని తాలిబన్ పాలకులు తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో ఇరు దేశాల మధ్య ఘర్షణలు కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. శనివారం ఉదయం తాలిబన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ సోషల్ మీడియాలో ఒక ప్రకటన విడుదల చేశారు. "ఈ చర్చల్లో పాకిస్తాన్ తన భద్రతా వైఫల్యాలన్నింటినీ ఆఫ్ఘనిస్తాన్‌పై నెట్టే ప్రయత్నం చేసింది. అదే సమయంలో ఆఫ్ఘన్ భద్రతకు గానీ, తమ సొంత భద్రతకు గానీ బాధ్యత వహించడానికి ఎలాంటి సుముఖత చూపలేదు. పాక్ అనుసరించిన బాధ్యతారాహిత్యమైన, సహకరించని వైఖరి వల్లే చర్చలు విఫలమయ్యాయి" అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, పాకిస్తాన్ కూడా చర్చల్లో ఎలాంటి పురోగతి లేదని శుక్రవారమే అంగీకరించింది. అంతర్జాతీయ సమాజానికి ఇచ్చిన హామీ మేరకు తాలిబన్లు ఉగ్రవాదాన్ని అరికట్టడంలో విఫలమయ్యారని పాక్ ఆరోపిస్తోంది. ముఖ్యంగా, తమ దేశంలో అనేక దాడులకు పాల్పడుతున్న తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్తాన్ (టీటీపీ) ఉగ్రవాదులకు ఆఫ్ఘన్ ప్రభుత్వం ఆశ్రయం కల్పిస్తోందని ఇస్లామాబాద్ ఆరోపిస్తోంది. అయితే ఈ ఆరోపణలను తాలిబన్లు ఖండించారు. ఏ దేశంపైనా దాడికి తమ భూభాగాన్ని ఉపయోగించుకోనివ్వబోమని, అదే సమయంలో తమ సార్వభౌమత్వానికి భంగం కలిగించే చర్యలను గట్టిగా ప్రతిఘటిస్తామని వారు స్పష్టం చేశారు. గత కొన్ని నెలలుగా ఇరు దేశాల సరిహద్దుల్లో ఘర్షణలు తీవ్రమయ్యాయి.

## దెయ్యం పట్టిందని మద్యం, బీడీ తాగించి, మహిళకు చిత్రహింసలు

తిరువనంతపురం:కేరళలో దారుణం చోటు చేసుకుంది. 21వ శతాబ్దంలో శరవేగంగా పరుగులు పెడుతున్న అత్యాధునిక సమాజంలో మూఢనమ్మకాల ఆనవాళ్లు ఇంకా బలంగానే ఉన్నాయి అనడానికి ఊతమిచ్చే ఒక అమానుష ఘటన వెలుగులోకి వచ్చింది.అనారోగ్యంతో బాధపడుతున్న మహిళను దెయ్యం పేరుతో చిత్రహింసలకు గురి చేసిన వైనం దిగ్భ్రాంతి రేపింది.కేరళలోని కొట్టాయం జిల్లాలో ఒక యువతికి దెయ్యం పట్టిందంటూ మాంత్రికుడిని తమ ఇంటికి తీసుకొచ్చారు ఆమె అత్తింటి వారు, భర్త, ఆ దెయ్యాన్ని వెళ్లగొట్టాలంటూ మంత్రాలు, దెయ్యాలు పేరుతో ఆ గంటల తరబడి శారీరక, మానసిక హింసకు గురి చేశారా మాంత్రికుడు బలవంతంగా మద్యం తాగించి, బీడీ తాగిస్తూ నానా చిత్రహింసలకు గురి చేశారు. దీంతో ఆమె మానసిక పరిస్థితి మరింత దిగజారిపోయింది.దుష్టశక్తి ఆవహించిందంటూ ఉదయం 11.00గంటల నుంచి రాత్రివరకు చిత్ర హింసలు పెట్టారని, చివరికి స్పృహ కోల్పోయేదాకా బాధితురాలు వాపోయింది. బలవంతంగా మద్యం ఇచ్చారని, బలవంతంగా బీడీ తాగించారని, "పవిత్ర బూడిద" తాగించారని, కాల్చడం సహా ఇతర రకాల శారీరక హింసలు పెట్టారని తెలిపింది.బాధితురాలి తండ్రి ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సంఘటన తర్వాత ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేసి నిందితులు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఎట్టకేలకు ప్రధాన నిందితుడైన మంత్రగాడు శివదాస్ (54)ని తిరువల్లలోని ముత్తూర్ ప్రాంతం నుండి అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. అలాగే అరెస్ట్ అయినవారిలో మహిళ భర్త అఖిల్ దాస్ (26) , తండ్రి దాస్ (54) ఉన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org | ఆదివారం 09 నవంబర్ 2025

# ప్రజా ప్రభుత్వంలో కూడా నిర్వాసితులకు తప్పని నిరీక్షణ

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నవంబర్ 8 (జనంసాక్షి) :** 2006లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మిడ్ మానేరు ప్రాజెక్టు ప్రారంభించింది. జరాశయంలో సర్వం కోల్పోయిన నిర్వాసితులకు మాత్రం పరిహారం చెల్లింపుల్లో ప్రభుత్వాలు,పాలకులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తూనే ఉన్నారు.మిడ్ మానేరు ప్రాజెక్టు ప్రారంభించి రెండు దశాబ్దాలు దాటింది. తిరిగి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తున్న నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కావడం లేదు .ఎన్నికల సమయాల్లో పాలకుల ఆదేశాలతో దరఖాస్తుల స్వీకరిస్తున్న అధికారులు వాటిని విచారణ చేపట్టడం లేదని నిర్వాస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మానువాడ వద్ద నిర్మించిన మధ్య మానేరు ప్రాజెక్టు లో కొదురుపాక, వరద వెల్లి, నీలోజిపల్లి, శాభాష్ పల్లి, సంకేపల్లి, రుద్రవరం, కోడుముంజ, అనుపురం, చీర్లవంచ, చింతల్ఠాన, గుర్రం వానిపల్లి గ్రామాలు ముంపునకు గురయ్యాయి.ఆయా గ్రామాల్లో 10683 కుటుంబాలు ముంపునకు గురవుతున్నట్లు అధికారులు గెజిట్ (రాజపత్రం) 2008 లో ప్రచురించారు. గెజిట్ ప్రచురణ అంతరం అనేక మంది నిర్వాసితుల పేర్లు తప్పిపోయాయి. ఆనాటి అధికారులు నిర్వాసితుల వృత్తి తప్పుగా నమోదు చేశారు.కూలి పనులు చేసుకుంటున్న వారిని స్టూడెంట్ గా నమోదు చేశారు.దీంతో పరిహారం చెల్లింపుల్లో వ్యత్యాసం ఉంటుందని ఆ సమయంలోనే నిర్వాసితులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు.అయినప్పటికీ నిర్వాసితులకు విడతల వారీగా పరిహారం చెల్లింపులు చేపట్టిన అధికారులు ఒక్కో నిర్వాసితునికి 242 చదరపు గజాల ఇంటి స్థలాన్ని ఆర్ అండ్ ఆర్ కాలనీలో కేటాయించారు.



**పరిహారం కోసం తప్పని ఎదురు చూపులు.**

10683 మందిని నిర్వాసితుల్లో 420 మంది నిర్వాసి తులు వృత్తి మార్పు చేయాలని,ఇతర కారణాలతో పరిహారం తీసుకోలేదు. 219 మంది నిర్వాసితుల నుండి సంతకాలు స్వీకరించినప్పటికీ పరిహారం చెల్లింపులు చేపట్టలేదు. 424 మంది యువతులకు 77 మంది యువకులకు రూ.2 లక్షల చొప్పున పరి హారం రావాల్సి ఉంది. వీటితోపాటు ఇంటి అడుగు స్థలాల డబ్బులు ఇళ్ల పరిహారం రావాల్సి ఉంది. ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఒకే ఇంటి స్థలం ఇద్దరు లేదా ముగ్గురికి కేటాయిం చడంతో మా ర్పులు చేయాలంటూ అధికారుల చుట్టూ తిరిగిన సమస్య పరిష్కారం కావడం లేదు. మరికొన్ని గ్రామా ల్లో కోర్టు పరిధిలో ఉన్న స్థలాలను నిర్వాసుతులకు కేటాయించారు. వాటిని మార్పు చేయాలన్న అధికారులు స్పందించడం లేదు.

**కోర్టు ఆదేశించిన స్పందించని అధికారులు.**

నిర్వాసితులకు తమకు రావాల్సిన పరిహారం చెల్లింపులు అధికారులు చేయడం లేదంటూ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిం చారు. ఈ మేరకు కోర్టు నిర్వాసితులకు పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ అధికారు లు స్పందించక పోవడంతో కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటనలు వున్నాయి.

**3 వేలకు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో**

ముంపు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించిన అధికారులు గతంలో నిర్వాసితుల నుంచి దరఖాస్తుల స్వీకరించారు. అర్హులైన వారికి పరిహారం చెల్లిస్తామని పేర్కొన్న అధికారులు ఇప్పటి వరకు వాటిపై విచారణ చేపట్టలేదు.12 గ్రామాల్లో సుమారు 3 వేలకు పైగా దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి. ఇవి కాకుండా ఇటీవల పలు గ్రామాల్లో తిరిగి అధికారులు మళ్లీ దరఖాస్తులు స్వీకరించారు. ఈ రెండింటి పైన విచారణ చేపట్టకుండా పెండిం గ్లోనే ఉంచారు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, జిల్లా అధికార యంత్రంగా స్పందించి నిర్వాసి తుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు కోరుతున్నారు.

## బీఈసీ ఆధ్వర్యంలో జీఎం లలిత్‌కుమార్‌కు వినతీపత్రం




**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక ఆర్జీ-1 జీఎం కార్యాలయ ఆవరణలో సింగరేణి అధికారుల సమస్యలు పరిష్కారం చేయాలనీ బీఈసి ఆధ్వర్యంలో జీఎం లలిత్‌కుమార్‌కు శనివారం వినతీపత్రం ఇచ్చారు.ఈ సందర్బంగా సీఎంఓఏఐ బీఈసీ పొనుగోటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఏరియా బాడీ నుంచి పీఆర్‌పీ తాత్సారం జరుగుతు న్నదని, త్వరలోనే రిలే అంగర్ స్ట్రయిక్ చేద్దామని, బీసీ అనుగుణం గా నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు.బీఈసీ తీసుకునే తదుపరి కార్యాచరణను పీఆర్‌పీ సాధించే వరకు కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలన్నారు.

ఈ నెల 24వ తేదీలోపు పరిష్కారం చేయని ఎడల ప్రతిరోజు ఏరియాలో నిరసన తెలుపుతామని తీర్మానం చేసారు.

## జాతీయ క్రీడలకు నాగ చైతన్య ఎంపిక

**అభినందించిన తల్లిదండ్రులు.. విట్టల్ పద్మ**



**మొయినాబాద్ నవంబర్ 8 (జనంసాక్షి) :**

69వ స్కూల్ గేమ్స్ ఫెడరేష న్ అండర్ 17 జాతీయ స్థాయి వాలీబాల్ గేమ్స్ తెలంగాణ రాష్ట్ర నుంచి నాగచైతన్య ఎంపిక కావడంతో తల్లిదండ్రులు అభినందించారు మండలంలోని కోల్కట్ట పాఠశాలల పనిచేస్తున్న రాములు ఉపాధ్యాయుడు విట్టల్ పద్మకు మారుడు జరిగిన 69 క్రీడోత్సవాల్లో మండల జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంతో పాటు జాతీయస్థాయికి తన కుమారుడు అయిన నాగ చైతన్యను తల్లిదండ్రులు పుట్టల పద్మ అభినందించారు ఈనెల 11వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరగనున్న 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 జాతీయస్థాయి వాలీబాల్ గేమ్స్ కు తెలంగాణ రాష్ట్రం నుంచి నాగచైతన్య ఆడనున్న ందున తల్లిదండ్రులు ఎంత సంతోషం వ్యక్తం చేశారు.

## 200 మంది మైనారిటీ సోదరులు కాంగ్రెస్‌లో చేరిక

- కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి స్వాగతించిన మంత్రి దామోదర్



**హైదరాబాద్ నవంబర్ 8 (జనంసాక్షి) :** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సమక్షంలో ఎర్రగడ్డ డివిజన్ లోని ఇమ్రాన్ ఖురేషి అద్వర్యంలో వచ్చిన ప్రేమ్ నగర్, బి.శంకర్ లాల్ నగర్లకు చెందిన 200 మంది మైనారిటీ సోదరులు, మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరా రు. ఈ సందర్బంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా పార్టీ జెండా కప్పి కార్యకర్తలను స్వాగతించారు. పలువురు మైనారిటీ నాయ కులను అభినందించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ శాసన సభ్యులు శ్రీ గణేష్, చైర్మ న్లు తాహేర్, వెంకట్రామ్ రెడ్డి, పలువురు మైనారిటీ నేతలు పాల్గొన్నారు.

# పంట కోయలేని స్థితిలో రైతన్నలు





- నిండుకుండలా సింగసముద్రం పెద్ద కాలువ
- పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు

**గంభీరావుపేట, నవంబర్ 8 (జనంసాక్షి):** అకాల వర్షాలకు నిండుకుండలా చెరువులు వంకలు నిండి ఉండడంతో, చెరువు కింద ఉన్నటువంటి వరి పంట కోయలేని పరిస్థితుల్లో ఉన్న రైతన్నలు.. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల వ్యాప్తంగా అకాల వర్షాలకు ఎగువమానేరు,తో పాటు చెరువులు పూర్తిస్థాయి నీటి మట్టంతో నిండి ఉండడంతో వాటి కింద ఉన్నటువంటి వరి పంట వేసుకున్న రైతులు, భూమి పాదనతో ఉండడంతో వరి కోయలేక రైతులు ఇబ్బందిగా మారిపోయింది. మండలంలోని సింగ సముద్రం పెద్ద కాలువ అకాలవర్షాలు నిన్న మొన్న కురిసిన టువ ంటి వర్షాలకు పెద్ద కాలువ నిండుగా రావడంతో కాల్వ కింద ఉన్నటువంటి పంట పొలాలు భూమి ఆరక.. కోయలేక పోతున్నారు.

**పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు**

మండలంలోని సింగసముద్రం పెద్ద కాలువ, నిండుగా రావడంతో, పలుసార్లు ఇరిగేషన్ అధికారులకు, కాల్వ రాకుండా చూడాలని రైతులు చెప్పినా గాని, పట్టించుకోవడం లేదంటూ ఆయకట్టు కింద ఉన్నటువంటి రైతులు తెలిపారు, ఇరిగేషన్ అధికారులు, కాల్వ రాకుండా చూసే బాధ్యత వారిపై లేదా అంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు,

**సరియైన టైంకు హార్వెస్టర్లు కొరత**

నిన్న మొన్నటిదాకా కురిసిన అకాల వర్షాలకు, రైతులు ఒకేసారి వరికోతకు రావడంతో హార్వెస్టర్ దొరకక రైతులు ఇబ్బంది పడుతున్నారు, వ్యవసాయంలో పెట్టుబడి ఎక్కువైతుందని, దీనికి తోడు సరైన టైమ్ కు వరి కోయలేక, హార్వెస్టర్కు ఎకరానికి 4000 నుండి 5000 వరకు ఖర్చు అవుతుందని, దీనివల్ల రైతుకు ఎంతో నష్టం జరుగుతుందని తెలిపారు.

# గాంధీ సెంటర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని ధర్నా






- కాంట్రాక్టర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు
- దుమ్ము ధూళితో ప్రయాణికుల ఇబ్బందులు

**చేర్యాల నవంబర్ 08 (జనంసాక్షి) :** చేర్యాల మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని కాంట్రాక్టర్ వైఖరిని నిరసిస్తూ శనివారం స్థానిక వ్యాపారస్తులు, పట్టణ ప్రజలు బ్రిడ్జిపై ఆందోళన నిర్వహించారు. అరగంట పాటు వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. సంఘటనా స్థలానికి చేర్యాల ఏఎస్ఐ నవీన్ కుమార్ పోలీస్ సిబ్బందితో చేరుకొని కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. గత రెండు సంవత్సరాలుగా గాంధీ సెంటర్ వద్ద సాగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండడంతో కనీసం నీరు కొట్టకుండా నిర్లక్ష్యంగా వదిలేయడంతో కంకర రాళ్లు దుమ్ము దూళితో వ్యాపారస్తులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చరిత్ర కలిగిన గాంధీ సెంటర్ ను నిర్వీర్యం చేస్తూ బ్రిడ్జి పొడవును పెంచడంతో పోచమ్మ వీధి- కడవెరుగు రోడ్డు వెళ్లే దారులు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. గాంధీ చౌరస్తాను సుం దరీకరణ చేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్లక్ష్య ంగా సాగుతున్న పనుల పట్ల ఉన్నతాధికారులు స్పందించి కాం ట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఆందో ళనకు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మద్దతు తెలిపారు.

# గిరిజన బాలికల కళాశాల హాస్టల్‌లో అమ్మాయిలకు రక్షణ కరవు

- అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దొంగ ఫోన్ల చోరీ
- సరియైన సదుపాయాలు,రక్షణ కల్పించకపోవడంలో వార్డెన్,అధికారుల నిర్లక్ష్యం
- ఆందోళన చేసిన విద్యార్థి సంఘాల నాయకులు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 8 (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని గిరిజన కళాశాల బాలిక వసతి గృహంలో అర్ధరాత్రి గుర్తుతెలియని దొంగ హాస్టల్ గేట్ లోపలికి చొచ్చుకొని వెళ్లి ఫోన్ల్ ఎత్తుకెళ్లిన ఘటన శోచనీయం.ఈ విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాల నాయకులు హాస్టల్ విద్యార్థినిలతో కలిసి పట్టణ సీఐ కి ఫిర్యాదు చేయడం జరిగింది. అనంతరం హాస్టల్ దగ్గర విద్యార్థినిలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాల నాయకులతో వసతి గృహ విద్యార్థినిలు తమ గోడు వెళ్లబోసుకున్నారు.అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో దొంగ లోపలికి ప్రవేశించి బాలికల రూంలోకి చొరబడి 4 మొబైల్ ఫోన్లు దొంగలించి, అడ్డుపడిన అమ్మాయిల గది కి గడియ వేసి పారిపోయిన ఘటన చాలా దారుణమని, అమ్మాయిల భద్రత దృష్ట్యా అందరూ ఖండించాల్సిన విషయం అని అన్నారు.ఒక్క సీసీ కెమెరా కూడా అక్కడ పనిచేయక పోవడం వార్డెన్ నిర్లక్ష్య ధోరణికి అద్దం పడుతు ందన్నారు. వార్డెన్ ని అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని, ఇంత పెద్ద సంఘటన జరిగినా కూడ వార్డెన్ ఉదయం 10 గంటల వరకు రాకపోవడం విద్యార్థినిల భద్రత,బాధ్యతలని విస్మరించడం కనపడుతుందని అన్నారు. అర్ధరాత్రి దొంగ రావడానికి ముఖ్య కారణం అక్కడ పనిచేస్తున్న సిబ్బంది చేతివా టం వుందని వసతిగృహ విద్యార్తినిలు చెబుతున్నారు. అక్క డ పనిచేస్తున్న వాచ్ మెన్ తాగి పడుకోవడం,ప్రశ్నించిన విద్యార్థినిల పట్ల అసభ్యంగా మాట్లాడతారని వాపో యారు..హాస్టల్ భోజన మెనూ పాటిం చకపోవడం, పురుగులు పట్టిన అన్నం పెడుతూ ప్రశ్నించిన వారి పట్లవంటశాల సిబ్బంది దౌర్జన్యం చేసిన ఘటనలు ఉన్నాయన్నారు. హాస్టల్ వార్డెన్‌ని,సిబ్బందిని అధికారులు వెంటనే సస్పెండ్ చేసి,దొంగని వెతికి చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు.పోలీస్ వ్యవస్థ బాలికల వసతిగృహాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని,ఇలాంటి సంఘటనలు ఎక్కడ కూడా పునరావృతం కాకుండా తగి న చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగ రాజు,ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షులు ఐరేని సందీప్, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు కుంబాల లక్ష్మణ్ యాదవ్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వినోద్ నాయక్, బీసీ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి దయాకర్, పాల్గొన్నారు.

## వీధి కుక్కల తొలగింపు ప్రారంభించిన జీహెచ్ఎంసీ

- తొలిరోజు 277 వీధి కుక్కల పట్టివేత
- స్టెరిలైజేషన్ అనంతరం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలోని జంతు సంరక్షణ కేంద్రాలకు తరలింపు



**హైదరాబాద్, నవంబర్ 8 (జనంసాక్షి) :** సుప్రీం కోర్టు ఇటీవల ఇచ్చిన ఆదేశాల మేరకు పాఠశాలలు, ఆసుపత్రులు, క్రీడా సముదా యాలు, రవాణా కేంద్రాలు వంటి ప్రజా ప్రదేశాల నుంచి వీధి కుక్కలను తొలగించాలన్న సూచన లపై గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కమిషనర్ ఆర్ వి కర్ణన్ సత్వరమే స్పందించారు. ఈ నేపథ్యంలో కమిషనర్ ఆదేశాల మేరకు నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రుల పరిసర ప్రాంతాల్లో వీధి కుక్కల పట్టివేత కార్యక్రమాన్ని జీహెచ్ఎంసీ వెటర్నరీ విభాగం ప్రారంభించింది. డ్రైవ్ మొదటి రోజైన శనివారం మొత్తం 277 వీధి కుక్కలను పట్టుకున్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం, శస్త్రచికిత్స (స్టెరిలైజేషన్) అనంతరం ఈ కుక్కలను ఆసు పత్రుల ప్రాంగణాల్లో తిరిగి వదలకుండావాటిని జీహెచ్ ఎంసీకి చెందిన జంతు సంరక్షణ కేంద్రాలకు తరలించారు. అక్కడ వాటికి శస్త్రచి కిత్స, టీకాలు, సంరక్షణ, పర్యవేక్షణ చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు. జీహెచ్ ఎంసీ తొలుత ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో ప్రారంభించి , తరువాత పాఠశాలలు, కళాశాలలు, రవాణా కేంద్రాలు వంటి ఇతర పబ్లిక్ ప్లేస్ లకు వరకు విస్తరించనున్నట్లు స్పష్టం చేసింది.

## తలాపున మానేరు.. ఏదీ తాగునీరు

**ఉచిత ప్లాంట్ ఉన్న పట్టించుకొని అధికారులు**



**ముత్తారం నవంబర్ 08(జనంసాక్షి) :** తలాపూన మానేరు ఉన్న తాగు నీరు కష్టాలు తప్పడం లేదు. మండలం ఖమ్మంపల్లి గ్రామం మానేరు పరివాహక ప్రాంతంను అనుకోని ఉంటుంది.ఈ గ్రామంలో త్రాగునీటి కోసం మానేరు నది నుండి వాటర్ పైప్ లైన్ వేసి గ్రామంలో ఉన్న ట్యాంక్ లోకి నీటిని ఎక్కిస్తూ ఆ ట్యాంక్ ద్వారా గ్రామం లోకి నీటిని సరఫరా చేస్తారు. కానీ రెండు సంవత్సరాలుగా పైప్ లైన్ లు చెడిపోవడం గుర్తు తెలియని వ్యక్తులు మోటార్లు దొంగిలించడంతో గ్రామానికి తాగునీటి సరఫరా లేదు.ప్రజలు త్రాగునిటికోసం మూడు కిలోమీటర్ల దూరంలో మానేరు అవతల ఉన్న జయశంకర్ భూపాల పల్లి జిల్లా తాడిచర్ల AMR కంపెనీ వారు వేసిన బోర్ల వద్దకు వెళ్లి త్రాగు తెచ్చుకుంటున్నారు.సీడ్ ఆధ్వర్యంలో ఉచిత ప్లాంట్..గ్రామంలో త్రాగు నీటి కోసం అడ, మగ రాశి సీడ్ కంపెనీ వారు గ్రామస్తుల కోసం ఉచితంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు.కానీ ఈ ప్లాంట్ గత ఏడాది క్రితం రిపేర్ అయ్యింది.దీంతో ఆ ప్లాంట్ ను రిపేర్ చేయిస్తే గ్రామస్తులు త్రాగునీటి కి ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటర్ ప్లాంట్ ను రిపేర్ చేయించి ప్రజలకు ఉచిత తాగునీటిని అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆరబెట్టిన పత్తి ప్రమాదవశాత్తు దగ్ధం



**బెజ్జంకి, నవంబర్ 08, (జనంసాక్షి):**మండల కేంద్రంలో శనివారం బండి రమేష్,అనిల్ తండ్రి బండి ఐలయ్య కుటుంబ సమేతంగా సొంత వ్యవసాయ భూమి,కౌలు తీసుకొని వ్యవసాయం చేస్తున్న భూమి లో పండించిన పత్తి సుమారు 350 క్వింటాల పత్తినీ ఇంటి ఆవరణలో తేమ శాతం తక్కువ రావ టం కోసం ఆరబెట్టగ ప్రమాద వశాత్తు నిప్పు అంటుకొని పత్తి పూర్తిగా దగ్ధం అయ్యింది .కళ్ళ ముందే పంట కాలిపోవడంతో రైతు కుటుంబానికి సుమారు 25 నుండి 30 లక్షల తీవ్ర నష్టం జరిగిందని బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుకుంటున్నారు.

# తెలంగాణ పునర్నిర్మాణంలో మీ పాత్ర గొప్పది

- అన్ని వర్గాలకు అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా ప్రజా పాలన
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నీలం మధు ముదిరాజ్



**హైదరాబాద్ నవంబర్ 8 (జనంసాక్షి) :** పదేండ్లు నిర్లక్ష్యం చేయబడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తూ జనహితమే అభిమతంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పాలన సాగిస్తున్నారని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ జుబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో ఆయనను కలిసి పుష్ప గుచ్చమిచ్చి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో రేవంత్ రెడ్డి కృషి మరువలేనిదన్నారు. అనునిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా సంక్షేమం అభివృద్ధి కొరకు ప్రజా పాలన కొనసాగిస్తూన్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. గత పాలకులచే నిర్లక్ష్యం చేయబడ్డ రంగాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్నాడని కొనియాడారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన ఒక్కొక్క హామీని నెరవేర్చి తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షేమంతో పాటు అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నాడని తెలిపారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి, అభివృద్ధికి పర్యాయ పదంగా పాలన కొనసాగిస్తున్న రేవంత్ సర్కారుకు ప్రజల్లో విశేషమైన ఆదరణ లభిస్తుందన్నారు. ముఖ్యంగా బడుగులకు రాజకీయాల్లో అవకాశాలు కల్పిం చాలనే సంకల్పంతో స్థానిక ఎన్నికల్లో బీసీ లకు 42% రిజర్వేషన్లు ప్రకటించారని గుర్తు చేశారు. జూబ్లీ హిల్స్‌లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అగ్రవర్ణాలకు టికెట్ కేటాయిస్తే రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ బీసీ బిడ్డ కు టిక్కెటివ్వడంలో అణగారిన వర్గాల పట్ల రేవంత్ చూపిస్తున్న శ్రద్ధను అర్థంచేసుకోవచ్చని వివరిం చారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మరిన్ని సంక్షేమ పథకాలు అందుబాటులోకి వచ్చి తెలంగాణ భారతదేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## తమ్మిడికుంటకు కొత్త రూపు

- ర్యాలీగా వచ్చి చెరువును చూసి స్థానికుల హర్షం
- హైడ్రాకు ధన్యవాదాలు



**హైదరాబాద్, నవంబర్ 08 (జనంసాక్షి) :** ఐటీ కారిడార్ కి, శిల్పారామానికి చేరువగా మాదాపూర్లో ఉన్న తమ్మిడి కుంట చెరువు రూపు రేఖలు మార్చిన హైడ్రాకు ధన్యవా దాలు తెలిపారు స్థానికులు. ఒకపుడు అసాంఘిక కార్యక లాపాలకు దుర్గంధభరిత వాతావరణంలో దోమలు, క్రిమి కీటకాలతో ఉన్న ఈ పరిసరాల రూపురేఖలను హై డ్రా మార్చింది అంటూ అభినందించారు. ర్యాలీగా వచ్చి ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. అల్మాస్ గూడ బోయపల్లి ఎన్ క్లేవ్ కాలనీలో లేఔట్ ప్రకారం ఉన్న రోడ్లు, పార్కులను హైడ్రా కాపాడిందంటూ స్థానికులు ర్యాలీ నిర్వహించి కృతజ్ఞతలను తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు చెబుతూ ఆయనపై తమకు ఉన్న అభిమానాన్ని కాలనీవాసులు ఈ రూపంలో తెలియ జేశా రు. పూర్తి స్థాయిలో కాలనీ అభివృద్ధికి, సమస్యలు పరి ష్కారం చేయాలని, కాలనీ పార్క్ ను అభివృద్ధి చేయా లని, రోడ్లు బాగు చేయాలని కోరారు. హుస్సేనీ ఆలయ ంలో ఫాతిమా కాలనీలో కూడా హైడ్రాకు మద్దతుగా ర్యాలీలు నిర్వహించారు.

# కరీంనగర్‌లో సందడిగా సీఎం జన్మదిన వేడుకలు

- అన్ని రంగాల్లో దూసుకుపోతున్న తెలంగాణ రాష్ట్రం
- డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి






**కరీంనగర్ జిల్లా బ్యూరో, నవంబర్ 8 (జనంసాక్షి) :** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంతో పాటు నగరంలోని పలుచోట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి హాజరై డిసిసి బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోతు శ్రావణ్ నాయక్‌తో పాటు పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి గుండాటి శ్రీనివాస్ రెడ్డి హాజరై డిసిసి ఎస్.సి. సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ తో పాటు పలువురు నేతలతో కలిసి కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు చర్ల పద్మ, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, వెన్నెం రజిత రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ విభాగాలకు చెందిన నాయకులు కార్యకర్తలతో కలిసి ఇందిరా చౌక్ వద్ద ఏర్పాటుచేసిన భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి ఆనందాన్ని పంచుకున్నారు. నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెన్నం రజిత రెడ్డి ఆధ్వర్యంలో మార్కెట్ రోడ్డు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగర కాంగ్రెస్ నాయకులు దీకొండ శేఖర్ ఆధ్వర్యంలో మైత్రి కన్వెన్షన్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి డిసిసి ఎస్.సి.సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, నగర కాంగ్రెస్ ఎస్.సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి బాబు హాజరై స్థానికులతో కలిసి వేడుకలు జరుపుకున్నారు. కరీంనగర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖలీం ఆధ్వర్యంలో హైమద్ పుర చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి నగర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు శరణ్య గౌడ్ హాజరై, మాజీ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్‌తో పాటు పలువురు నేతలతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమాలలో నాయకులు శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, ముస్తాక్ అహ్మద్, బొబ్బిలి విక్టర్, కుర్ర పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఓ వినియోగదారుని విజయం

- టీవీఎస్ కంపెనీకి 60వేల జరిమానా
- అపాచీ" బండి ఇంజిన్ సమస్యపై మొరపెట్టుకున్నా పట్టించుకోని షోరూం నిర్వాహకులు
- విసుగెత్తి వినియోగదారుల ఫోరంలో కేసు
- అపరాధ రుసుం విధిస్తూ తీర్పుచెప్పిన కమిషన్ ఇంచార్జ్ - చైర్మన్ వడ్లమాని లలిత, సభ్యురాలు మాధవిలత




**ఖమ్మం బ్యూరో (జనంసాక్షి):** మార్కెట్‌లో వినియోగదా రులకు అనేక రూపాల్లో జరిగే నష్టాలు, మోసాలపై పట్టుద లతో పోరాడితే విజయం సాధించవచ్చని నిరూపించాడు ఖమ్మం నగరానికి చెందిన ఓ యువకుడు. ఈ ఫలితంగా ప్రముఖ టీవీఎస్ కంపెనీకి వినియోగదారుల కమిషన్ రూ.60 వేల అపరాధ రుసుమును విధించింది. వినియోగ దారుడు ఎదుర్కొన్న మానసిన ఇబ్బందికి, వెచ్చించిన ఖర్చు ను కూడా లెక్కకట్టి అపరాధ రుసుముకు జోడించడం విశేషం. ఈ మేరకు ఖమ్మం జిల్లా వినియోగదారుల వివా దాల పరిష్కార కమిషన్ ఇంచార్జ్ చైర్మన్ వడ్లమాని లలిత, సభ్యురాలు మాధవిలత తీర్పునిచ్చారు. కేసు పూర్వా పరాల్లో కి వెళితే.. ఖమ్మం నగరం నరసింహ స్వామిగుట్ట ప్రాంతా నికి చెందిన రామిశెట్టి నితిన్ అనే విద్యార్థి హైదరాబాదు నగరంలోని మలక్ పేట టీవీఎస్ షోరూంలో తనకు ఎంతో ఇష్టమైన టీవీఎస్ అపాచీ ద్విచక్ర వాహనాన్ని 2021 మే నెలలో కొనుగోలు చేశాడు. ఈ బండిని అక్షరాలా 2,65, 234ల ను వెచ్చించి కొనుగోలు చేశాడు. అయితే వాహనం కొంత కాలం పాటు బాగానే నడిచింది. ఆ తర్వాత సమస్యలు మొదలయ్యాయి. వాహనం నడుపుతుండగా ఇంజిన్ బాగా వేడెక్కడంతో పాటు ప్రయాణం మధ్యలో అకస్మాత్తుగా ఆగుతూ ఉండేది. ఇలా అనేకసార్లు మొరాయించడంతో ఆ విద్యార్థి షోరూం నిర్వాహకులను ఆశ్రయించాడు. అయినా ఫలితం లేకపోయింది. దీంతో సదరు వినియోగదారుడు తనకు జరిగిన అన్యాయంపై పోరాడేందుకు న్యాయవాది వెల్లంపల్లి నరేంద్ర స్వరూప్‌ని సంప్రదించాడు. ఆయన ద్వారా ఖమ్మం జిల్లా వినియోగదారుల కమిషన్ ను ఆశ్రయి ంచి కేసును దాఖలు చేశారు. సాక్ష్యాధారాలు, పూర్వాపరా లను పరిశీలించిన కమీషన్ తుది తీర్పును తాజాగా వెలువ రించింది. వినియోగదారుడు కొనుగోలు చేసిన టీవీఎస్ అపాచీ వాహనం సరైన రీతిలో ఉండేలా అవసరమైన వాహ న పరికరాలు ఉచితంగా అందజేయాలని కమీషన్ కంపె నీని ఆదేశించింది. అలాగే రూ.50వేల అపరాధ రుసు మును విధించింది. అంతటితో ఆగకుండా ఫిర్యాదుదారుడు ఇన్నేళ్లు ఎదుర్కొన్న మానసిక వేదనతో పాటు ఖర్చులను సైతం కమిషన్ పరిగణలోకి తీసుకుంది. ఇందుకు మరో పదివేల రూపాయల మొత్తాన్ని 45 రోజుల వ్యవధిలో చెల్లిం చవలసిందిగా ఖమ్మం జిల్లా వినియోగదారుల కమిషన్ తీర్పునిచ్చింది.



**క్యాప్షన్లతో మోసం:** ప్రయాణం మధ్యలో ఆగిపోతుం డటంతో అయిన ఖర్చులను చెల్లించవలసిందిగా సదరుద్వి చక్రవాహన కంపెనీని వినియోగదారుడు ఆశ్రయి ంచగా బీఎస్ వీ1 వాహనాలు ఇలా వేడి రావటం మామూ లేనని నిర్వాహకులు నిరాకరించారని ఖమ్మం జిల్లా వినియో గదారుల వివాదాల పరిష్కార కమిషన్ కు ఫిర్యాదుదారు తరఫు న్యాయవాదులు వెల్లంపల్లి నరేంద్ర స్వరూప్, కొలికొండ శరత్ బాబు కమీషన్ ఎదుట నివేదించారు. వాహన కంపెనీ అడ్వర్టైజ్మెంట్ లో క్రాఫ్టెడ్ బై ఛాంపియన్స్, క్రాఫ్టెడ్ టు కాంకర్ అనే క్యాప్షన్స్ పెడుతూ యువకుల్ని మోసం చేస్తున్నారని వివరించారు. తమ కంపెనీ వాహనాల ను ప్రభుత్వమే అనుమతించిందని, ఇచ్చిన వాహనం స్థానంలో మరో కొత్తవాహనం కానీ, మరమ్మతులు చేసి ఇవ్వడంగానీ జరగదని కంపెనీ నిర్వాహకులు వినియోగదా రుడిని బుకాయించారని తెలిపారు.

దీంతో స్పందించిన ఖమ్మం జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిష న్ ఈ మేరకు తాజా తీర్పుని వెలువరించడంతో టీవీఎస్ కంపెనీకి చుక్కెదురైంది. ఫిర్యాదుదారు రామ్మిశెట్టి నితిన్ తరపున వెల్లంపల్లి నరేంద్ర స్వరూప్, కొలికొండ శరత్ బాబు న్యాయవాదులుగా ఈ కేసును జిల్లా కమిషన్ లో నమోదు చేసి తమ వాదనలు వినిపించడం ద్వారా టీవీఎస్ కంపెనీపై విజయాన్ని సాధించారు.

# జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఖాయం

- సీఎం రేవంత్ రెడ్డికి మద్దతుగా జూబ్లీహిల్స్ ఓటర్లు చారిత్రక తీర్పు ఇవ్వాలి
- వెంగళరావు నగర్‌లో మంత్రి తుమ్మల విస్తృత ప్రచారం



**హైదరాబాద్ నవంబర్ 8 (జనంసాక్షి) :** జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయాన్ని కాంక్షి స్తూ వెంగళరావు నగర్ డివిజన్‌లో మంత్రి తుమ్మల ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంగళ రావు నగర్ డివిజన్‌లో పలు కాలనీల్లో విస్తృత ప్రచారం చేశారు.ఇంటింటి ప్రచారంలో స్థానికులు బ్రహ్మరథం పట్టారు. ఇంటి ంటి ప్రచారంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో చారిత్రక తీర్పు ఇవ్వాలని, హైదరాబాద్ అభివృద్ధి సుస్థిర ప్రభుత్వం కోసం సీఎం రేవంత్ రెడ్డికి మద్దతుగా జూబ్లీహిల్స్ ఓటర్లు తీర్పు ఇవ్వాలనీ మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో అవినీతి అరాచకం రాజ్యమేలాయనీ, అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ప్రజలు బుద్ధి చెప్పినా, ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గెలిస్తే మళ్లీ తెలంగాణ అవినీతి అరాచక పాలనలోకి వెళ్ళే ప్రమాదం ఉందని, ప్రశాంతమైన హైదరా బాద్ కోసం బీఆర్ఎస్ బిజెపి పార్టీలను తరిమి కొట్టాలని మంత్రి తుమ్మల కోరారు.

**ఓటమి భయం.. ఫేక్ న్యూస్ ప్రచారం**

ఓటమి భయంతో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నారని మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓట్లు బీఆర్ఎస్ అభ్యర్థికి వేయాలని కమ్మ సంఘాలకు తాను చెప్పినట్లు ఫేక్ న్యూస్ క్రియేట్ చేసి బీఆర్ఎస్ కార్యకర్తలు సోషల్ మీడియా లో చేస్తున్న ప్రచారాన్ని మంత్రి తుమ్మల తీవ్రంగా ఖండించారు. తెలుగుదేశం ఓట్ల కోసం బీ.ఆర్.ఎస్ కపట నాటకాలు పసుపు సైన్యం ఎలా తిప్పి కొట్టాలో వారికి బాగా తెలుసని, ఆత్మ గౌరవంతో తెలుగుదేశం శ్రేణులు ఓటు వేయాలని మంత్రి తుమ్మల కోరారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో అపార్ట్మెంట్ వాసులు విద్యావంతులు పోలింగ్ కు తరలి రావాలని, ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజా ప్రభుత్వం కు మద్దతుగా తీర్పు ఇవ్వాలని కోరారు.

బీఆర్ఎస్ బిజెపి ఎన్ని కుయుక్తులు చేసినా జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని మంత్రి తుమ్మల ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ స్థానిక నేతలు పాల్గొన్నారు.

# మాస్కోకు భారతీయ పర్యాటకుల తాకిడి





**రెండో అతిపెద్ద దేశంగా నిలిచిన భారత్**

**మాస్కో, నవంబర్ 8 (జనంసాక్షి) :** రష్యా రాజధాని మాస్కోకు భారతీయ పర్యాటకుల తాకిడి గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా ఈ-వీసా సౌలభ్యం, సాంస్కృతిక బంధాలు ఈ పెరుగుదలకు కారణంగా చెప్పవచ్చు. ఈ ఏడాది మొదటి ఆరు నెలల్లోనే 40.8 వేల పర్యాటకులు మాస్కోను సందర్శించారు. ఇది గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 40 శాతం వృద్ధి నమోదు చేసింది. సీఐఎస్ (పూర్వ సోవియెట్ దేశాల సమాఖ్య) వెలుపల నుంచి వచ్చే దేశాల్లో భారతదేశం పర్యాటకుల రాకలో రెండో స్థానానికి చేరుకుంది. జనవరి నుంచి జూన్ 2025 వరకు సీఐఎస్ వెలుపల ఉన్న దేశాల నుంచి అర మిలియన్ పైగా మాస్కోను సందర్శించారు. ఇది 2024 అదే కాలంతో పోలిస్తే 10 శాతం వృద్ధి చెందింది. మాస్కో సిటీ టూరిజం కమిటీ ప్రకారం.. ఆసియా దేశాల ఆసక్తి పెరగడం, మాస్కోను ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా అభివృద్ధి చేస్తుండటమే ఈ వృద్ధికి ప్రధాన కారణాలు. ఈ పెరుగుదల హొటల్ రంగంలో కూడా స్పష్టంగా కనిపిస్తోంది. రోస్టాట్ గణాంకాల ప్రకారం, 2024తో పోలిస్తే 2025 జనవరి - జూలై మధ్య మాస్కో హొటళ్లలో విదేశీ పర్యాటకుల సంఖ్య 14 శాతం పెరిగింది. ఆన్‌లైన్ బుకింగ్ ప్లాట్‌ఫార్మ్ ఓస్ట్రోవోక్ ప్రకారం.. ఈ వేసవిలో మాస్కోలోని 3, 4, 5 స్టార్ హొటళ్ల బుకింగ్‌లలో 94 శాతం బుకింగ్‌లు సీఐఎస్ వెలుపల నుంచే ఉంది. గత ఏడాది ఇది 85 శాతంగా ఉంది. భారతీయ పర్యాటకులు ముఖ్యంగా మాస్కోలోని ప్రీమియం హొటళ్లలో ఎక్కువగా కనిపిస్తున్నారు. ప్రపంచ ఎంఐసీఈ (మీటింగ్స్, ఇన్సెంటివ్స్, కాన్ఫరెన్స్, అండ్ ఎగ్జిబిషన్స్) రంగానికి సంబంధించిన ప్రముఖులు ఒకేచోట చేరే మీట్ గ్లోబల్ ఎంఐసీఈ కాంగ్రెస్ మాస్కోలో నిర్వహించబడుతుంది. ఇది వ్యాపార పర్యాటక రంగానికి కొత్త అవకాశాలు తెరుస్తోంది.

## టి-సాట్‌లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**(టి.సాట్-సాఫ్ట్ నెట్) :** తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు టి-సాట్‌లో శనివారం ఘనంగా జరిగాయి. ముఖ్యమంత్రి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టి-సాట్‌లో జరిగిన ముఖ్యమంత్రి జన్మదినోత్సవ కార్యక్రమానికి తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేశ్ ముఖ్యఅతిథిగా హాజరవగా తెలంగాణ మాస పత్రిక ఎగ్జిక్యూటీవ్ ఎడిటర్ కోడూరు శ్రీనివాసరావు, టి-సాట్ ఎగ్జి క్యూటీవ్ డైరెక్టర్ ఎం.డి.సాదిక్, జనరల్ మేనేజర్ లింగారెడ్డి, వ్యవసాయ కమిషన్ ప్రజా సంబంధాల అధికారి కంచె రాజు, సీనియర్ జర్నలిస్టులు కొండల్ గౌడ్, గంటా రాంబాబు పాల్గొన్నారు.

# మూడేళ్లుగా "హెూప్" అన్నవితరణ

**ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయకుమార్ ఔదార్యం**



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ శనివారం నాలుగవ సంవత్సర మొదటి వారం అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. శనివారం చేపట్టిన ఈ ఉచిత అన్నదాన కార్యక్రమంలో దాదాపు 3 వేల మంది పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయకుమార్ మాట్లాడుతూ తమ హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న భోజన వితరణ కార్యక్రమం ప్రతి వారం నిరాటంకంగా సాగుతుందని, ఈ కార్యక్రమంద్వారా అన్నార్తులకు కడుపునిండా భోజనం లభించడంతోపాటు తమకు అంతకుమించిన ఆత్మసంతృప్తి లభిస్తుందన్నారు. ప్రతి శనివారం మధ్యాహ్నం చందానగర్ పరిధితోపాటు పరిసర ప్రాంతాల్లో కొన్ని వేలమంది కార్మికుల, దినసరి కూలీల, అభాగ్యుల, అన్నార్తుల ఆకలి తీరుస్తున్న హెూప్ ఫౌండేషన్ అన్నార్తుల ఆకలి తీర్చాలన్న స్ఫూర్తితో అన్ని ఇబ్బందులను అధిగమించి తప్పకుండా భోజనాన్ని అందించడం జరుగుతుందన్నారు. శనివారంతో మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న విషయాన్ని గుర్తు చేస్తూ అన్న వితరణ కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆహుతులకు భోజనాన్ని అందించిన అనంతరం మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ప్రతి శనివారం కనీసం 2 నుండి 3 వేల మంది అన్నార్తులకు ఒక పూట కడుపు నింపుతుండడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని, దీనిని ఒక ఆశయంగా భావిస్తూ ఆకలితోవున్న వారికి అన్నం పెట్టడం ఒక గొప్పసేవ అని, దీనిని దృష్టిలో ఉంచుకొని చందానగర్‌లో హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరాయంగా నిర్వహిస్తుండడం జరుగుతుందన్నారు. వందలమంది పేదలు నిత్యం కష్టపడి బతుకుతున్న కూలీలు కడుపునిండా భోజనం అందుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి శనివారం ఉచిత భోజనం అందజేయడంపట్ల స్థానికులు, కూలీలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, వీలైనంత సుదీర్ఘకాలం శనివారం మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని తప్పకుండా ముందుకు తీసుకెళ్తామని ఆయన భరోసాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో హెూప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మీకు 48 గంటలు టైమిస్తున్నా

- కూల్చివేసిన మైసమ్మ ఆలయాలను ఆలోపు కట్టించాలి
- పెద్దపల్లి జిల్లా అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరిక



**హైదరాబాద్ నవంబర్ 8 (జనంసాక్షి) :** గోదావరి ఖనిలో 46 దారి మైసమ్మ ఆలయాలను అధికారులు కూల్చివేయడంపై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుకు అడ్డగా ఉన్నా యనే కారణంతో ఆలయాలను కూల్చివేసిన అధికారులు మసీదులను ఎందుకు కూల్చలేదని ప్రశ్నించారు. కొద్దిసేపటి క్రితం హైదరాబాద్ నుండి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీల కు ఫోన్ చేసిన బండి సంజయ్ ఆలయాలను కూల్చివేయడంపై మండిపడ్డారు. రోడ్డుకు అడ్డం గా ఉన్నాయని విస్తరణలో భాగంగా కూల్చి వేశామంటూ అధికారులు చెప్పడంతో "రోడ్డుకు అడ్డంగా మసీదులు కూడా ఉన్నాయి కదా? మరి వాటిని ఎందుకు కూల్చివేయలేదు"అని ప్రశ్నిం చారు. దీనిపై అధికారులు నీళ్లు నమలడంతో "ఏం తమాషా చేస్తున్నారా? ఎవరి మెప్పు కోసం మూకుమ్మడిగా మైసమ్మ ఆలయాలను కూల్చి వేశారు? ఆటోడ్రైవర్ల అడ్డాల దగ్గర ప్రతిరో జు మైసమ్మ ఆలయం వద్ద మొక్కుకుంటారు. భక్తులు నిత్యం దర్శించుకుంటారు. రోడ్డుకు అడ్డంగా ఉన్నాయనే నెపంతో ఇష్టమొచ్చినట్లు కూల్చి వేస్తారా? భక్తుల మనోభావాలు పట్టవా? పోనీ అదే రోడ్డుకు అడ్డంగా అక్కడ మసీదులు కూడా ఉన్నాయి కదా? మరి వాటినెందుకు కూల్చివేయ లేదు? హిందువులంటే అంత చులకనా?" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. "మీకు 48 గంటలు టైమిస్తున్నా. కూల్చివేసిన దారి మైసమ్మ ఆల యాలన్నింటినీ ఆలోపు పునరుద్ధరించాలి. లేకపో తే దారికి అడ్డంగా ఉన్న మసీదులన్నింటినీ కూల్చి వేయాలి. లేనిపక్షంలో నేను గోదావరికి వస్తా. దగ్గరుండి మసీదులన్నింటినీ కూల్చివేయిస్తా. జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్ అయిన వెంటనే గోదావరిఖని వస్తా. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తోసహా అధికారులందరినీ ప్రజల మందు నిలబెడతా. జరగబోయే పరిణామాలకు అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటు ంది" అని హెచ్చరించారు. అనంతరం తదుపరి కార్యాచరణపై పెద్దపల్లి జిల్లా నేతలతోపాటు పార్టీ రాష్ట్ర నాయకులతో చర్చలు జరుపుతున్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే లెక్కలు బహిరంగంగా ప్రకటించాలి

- బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ యాదవ్



**జడ్చర్ల, నవంబర్ 8 (జనంసాక్షి):** సమగ్ర కుటుంబ సర్వే లెక్కలను బహిరంగంగా ప్రకటించాలని బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు. మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే ద్వారా రాష్ట్రంలోని అన్ని కులాల ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ, సామజిక, ఆస్తుల వివరాలను సేకరించిన రాష్ట్ర ప్రభుత్వం వివరాలను గ్రామ, మండల, జిల్లాల వారిగా వెల్లడించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలతో పాటు, భూములు ఏ సామజిక వర్గం గుప్పెట్లో ఉన్నాయో రాష్ట్ర ప్రజలందరికీ తెలుస్తుందని అన్నారు. డెడికేషన్ కమిషన్, బీసీ కమిషన్ చైర్మన్ లు అందించిన నివేదికలను రాష్ట్ర ప్రజల ముందు ఉంచకుండా ఎందుకు దాపరికం చేస్తున్నారని, నిజాలు బయటికి వస్తే పాలకుల పీఠాలు కదులుతాయని భయమా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో ఇండియా కూటమి పార్లమెంటు సభ్యులతో కలిసి కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టి, విద్యా, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక, రాజకీయ పారిశ్రామిక రంగాలలో చట్టబద్ధతతో కూడుకున్న రిజర్వేషన్లను కల్పించేలా ఒత్తిడి తేవాలని కోరారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేశాకే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రఘునందన చారి, నియోజకవర్గం అధ్యక్షులు బొల్లెమోని నిరంజన్, మండల అధ్యక్షులు గౌడుగు నర్సిములు, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేష్, జిల్లా నాయకులు, లింగపేట్ శేఖర్, పట్టణ అధ్యక్షులు శివరాములు, మాచారం శ్రీనివాస్, మండల కార్యదర్శి చెన్నయ్య, కరాటే మాస్టర్ విజయ్ పాల్గొన్నారు.

# కృత్రిమ మేధతో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు


- అపోలో ఆసుపత్రుల ప్రొఫెసర్, సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కేజే రెడ్డి
- ఘనంగా అపోలో విద్యార్థుల 'వైట్ కోట్స్' వేడుక



**హైదరాబాద్ నవంబర్ 8 (జనంసాక్షి) :** కృత్రిమ మేధతో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయని అపో లో ఆసుపత్రుల ప్రొఫెసర్, సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కేజే రెడ్డి తెలిపారు. అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, రీసెర్చ్ (ఏఐఎంఎస్ఆర్)లో ఎంబీబీఎస్ 2025 బ్యాచ్ విద్యార్థులకు వైట్ కోట్స్ అందజేసే వేడుకను జూబ్లీహిల్స్‌లో ఉన్న రావినారాయణ రెడ్డి ఆడిటోరియంలో నిర్వహించారు. డాక్టర్ కేజే రెడ్డి విద్యార్థులకు వైట్ కోట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృత్రిమ మేధను చూసి భయపడవద్దన్నారు. దానిని ఆకళింపు చేసుకోవాలన్నారు. అర్థం చేసుకొని సద్విని యోగం చేసుకున్న వైద్యులకు అద్భుత చికిత్సా నైపుణ్యం సొంత మవుతుందన్నారు. దీని ద్వారా నిర్ధారణలో, కచ్చితత్వంలో, రోగుల ఫలితాల్లో మెరుగుదల ఉంటుందన్నారు. దేశ ఆరోగ్య రంగాన్ని ప్రపంచ స్థాయి వైద్య సేవల సరసన నిలిపిన దార్శనికుడు డాక్టర్ ప్రతాప్ సీ రెడ్డి అన్నారు. వైద్య ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న ఈ సందర్భంలో ఆయన చూపిన కరుణ, సేవా భావం, నిబద్ధత, విలువలను మనసులో పెట్టుకోవాలన్నారు. వైద్యం కేవలం విజ్ఞానం మాత్రమే కాదని, అది కరుణకు రూపం అన్నారు. అపోలో ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, రీసెర్చ్ డీన్ డాక్టర్ కే మనోహర్ మాట్లాడుతూ.. ఈ వైట్ కోట్ ధరిస్తూ పవిత్రమైన ప్రమాణం చేస్తున్న ఈ క్షణంలో కేవలం ఒక వస్త్రాన్ని ధరించడం కాదని, కరుణ, నైతికత, ఉత్తమత పట్ల జీవితాంతం ఉండే ఒక బాధ్యతను స్వీకరించడం అన్నారు. ఈరోజు నిజమైన వైద్యుడి తత్వాన్ని గుర్తు చేస్తుందన్నారు. ఈ విద్యలో నిబద్ధత, నైతిక విలువల పట్ల అచం చలమైన నమ్మకం ఉండాలన్నారు. ఇవి ప్రతి రోజూ ఆచరణలో పెట్టాల్సిన విలువలు అన్నారు. అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, రీసెర్చ్ సీఓఓ అపర్ణా రెడ్డి మాట్లాడుతూ ఈరోజు 2025 బ్యాచ్ విద్యార్థుల జీవితాల్లో ఒక చిరస్మరణీయమైన రోజన్నారు.

# హ్యాపీ బర్త్ డే రేవంత్ మామ





**అంగన్వాడీ చిన్నారుల స్పెషల్ విషెస్**

**హైదరాబాద్ నవంబర్ 8 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం, ప్రజాపాల నకు ప్రతీకగా నిలుస్తున్న తెలంగాణ సీఎం రేవం త్ రెడ్డి ప్రతినిత్యం ప్రజాసేవలో నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజల ఆశీర్వాదా లతో గడపాలని కాంగ్రెస్ నేత కంజర్ల విజయలక్ష్మి యాదవ్ అన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం సనత్ నగర్ డివిజన్ శ్యామలకుంటలో కంజర్ల విజయలక్ష్మి యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగన్వాడీ సెంటర్‌లో నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో మంత్రి అజారుద్దీన్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడరన్ గా తీర్చిదిద్దిన అంగన్వాడీ సెంటర్ లో చిన్నారులు హ్యాపీ బర్త్ డే రేవంత్ మామ అంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ప్లెక్సీలు, బొకేలు హంగు ఆర్భాటా తో కాకుండా బస్తిలో శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ సెంటర్ ను మోడరాన్ గా తీర్చిదిద్ది వినూత్నంగా చిన్నారుల మధ్య సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు జరిపారు. అనంతరం చిన్నారులకు బొమ్మలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ కాంగ్రెస్ ఇంచార్జ్ కోట నీలిమతో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటు నా హక్కు.. తప్పక ఓటు వేస్తా.."

- జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ముమ్మరంగా ఓటరు అవగాహన, చైతన్య కార్యక్రమాలు
- స్వీప్ ద్వారా విస్తృత ప్రచారం తో గతం కంటే అధికంగా ఓటింగ్ నమోదు కు అధికారుల కృషి




**హైదరాబాద్ నవంబర్ 8 (జనంసాక్షి) :** జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తమ గెలుపు కోసం ఓ వైపు ప్రచారంతో హెూరెత్తుతున్న వేళ... మరోవైపు ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటేలా స్వీప్ (Systematic Voters %µ %Education and Electoral Particip ation) క్రింద ఓటరు చైతన్య, అవగాహన కార్యక్రమాలు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని కాలనీలు, కాలేజీలలో మరింత ఉధృతంగా కొనసాగుతున్నాయి. కాలనీలలో "నా ఓటు నా హక్కు, నా శక్తి.. నేను తప్పక ఓటు వేస్తా " నినాదాలు మారుమ్రోగుతున్నాయి. ఉప ఎన్నికలో తమ ఓటును తప్పకుండా వినియోగించుకుంటాం అంటూ తేల్చిచెబుతున్నారు. జూబ్లీహిల్స్ కాలనీల ప్రజలు. ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తు చేస్తూ యూసుఫ్‌గూడలోని కృష్ణకాంత్ పార్క్‌లో పోలింగ్ తేదీతో కూడిన భారీ అవగాహన బెలూన్ ను ప్రత్యేక ఆకర్షణ గా నిలుస్తూ పోలింగ్ తేదీని గుర్తు చేస్తుంది. 2కె రన్ , ఫ్లాష్ మాబ్ లు వంటి కార్యక్రమా ల ద్వారా ఓటరు అవగాహ న, చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నమూనా EVM, VVPAT ప్రదర్శనలు, Voter Helpline, cVIGIL యాప్ వినియోగ ంపై అవగాహన, అలాగే "వైకుంఠపాళి" ఆటతో ఓటు ప్రాముఖ్యతను సృజనా త్మక ంగా వివరిస్తు న్నారు. నియోజకవర్గ కాలనీలలో ర్యాలీలు నిర్వహిస్తూ ప్రజలను ఓటు వేసేలా చైతన్యం చేస్తున్నారు. ఓటు సౌలభ్యంగా వేసేలా వృద్ధులు, దివ్యాంగులకు పోలింగ్ కేంద్రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఏర్పాట్లను వివరిస్తున్నారు. ఈ నెల 11వ తేదీన పోలింగ్ ఉండడంతో స్వీప్ కార్యక్రమాలు మరింత ముమ్మరంగా జరిగేలా అధికారులు కృషి చేస్తున్నారు. ప్రచార కార్యక్రమా లు సరికొత్తగా ఉండడంతో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది. విస్తృత ప్రచార కార్యక్రమా లతో ఓటరు టర్నౌట్ ఈ సారి గతం కంటే కూడా అధికంగా నమోదు అయ్యే అవకాశం ఉందనీ అధికారులు భావిస్తున్నారు. దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియో ద్వారా వికలాంగులు, వృద్ధుల కోసం ప్రత్యేక సౌకర్యాలను వివరిస్తూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ విజ్ఞప్తి చేశారు.



జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
9 నవంబర్ 2025



## బెంజ్ ఉన్నా గంజికే కనెక్ట్ అయ్యా

- బెంజ్‌లో తిరిగినా గతాన్ని మరిచిపోవద్దు
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి


**హైదరాబాద్, నవంబర్8 (జనంసాక్షి) :** బెంజ్ కారులో తిరిగే స్థోమత ఉన్నప్పటికీ తాను గంజికే కనెక్ట్ అయిన వ్యక్తినని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఒకప్పుడు గంజి తాగిన వాళ్లు ఆ తర్వాత కారులో తిరుగుతూ తాము గతంలో గడిపిన జీవితాన్ని మరిచిపోతున్నారని ఆయన అన్నారు. శనివారం సంగారెడ్డిలో ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన తన మిత్రులతో సరదాగా మాట్లాడుతూ, దేశం, రాష్ట్రంలో ఇది పెద్ద సమస్యగా మారిందని ఆయన అన్నారు. గంజి తాగి బతికిన వాళ్లు బెంజ్‌లో తిరిగినప్పటికీ గతాన్ని మరిచిపోకూడదని ఆయన అన్నారు.

## ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- లౌకికవాద పునాదులపై ఏర్పడిన పార్టీ ఇది
- సమాజంలోని అన్ని వర్గాల ప్రజలని అభివృద్ధిలోకి తీసుకురావడం కోసం పనిచేస్తోంది
- నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపిద్దాం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్ (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ లౌకికవాద పునాదుల మీద ఏర్పడిరదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలని అభివృద్ధిలోకి తీసుకురావడం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఆయన అన్నారు. ఈ సమాజం కోసం పని చేస్తున్న ఇందిరమ్మ ప్రజా ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించడం కోసం క్రైస్తవ ప్రతినిధులు సమావేశం కావడం శుభ పరిణామమని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి, దీవించడం కోసం ఇక్కడకు వచ్చిన పాస్టర్లకు క్రైస్తవ సంఘ ప్రతినిధులకు ధన్యవాదాలు చెప్పారు. పేదరికంలో ఉన్న ప్రతి వ్యక్తి ఉన్నత స్థాయికి ఎదగడం కోసం.. వారిని ముందుకు నడిపించడం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అన్నారు. ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అజయంగా నిలవాలని ప్రార్థనలు చేయడంతో పాటు ఆశీస్సులు అందిస్తున్నారని ఆయన చెప్పారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను పెద్ద మెజారిటీతో గెలిపించవలసిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. నవీన్ యాదవ్ గెలుపు కోసం మీ ప్రార్థనా మందిరాలలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి నాయకత్వంలోని ఈ క్యాబినెట్ మొత్తం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ సమాజ హితం కోసం ప్రజా ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందన్నారు. ఈ సమాజానికి సంబంధించి ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. మొత్తం సమాజం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత, అరచేతుల్లో పెట్టి రక్షించుకోవాల్సిన కర్తవ్యం మీ అందరి పైన ఉందన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్‌ను గెలిపించి ఈ ప్రభుత్వాన్ని దీవించి ముందుకు నడిపించాల్సిన బాధ్యత మీ పైనే ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.



## సీఎంకు ఉప ముఖ్యమంత్రి శుభాకాంక్షలు

- ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్ష

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సీఎంను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రివర్యులు ఆయురారాగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజా సేవలో కొనసాగాలని ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## ఎంజీఎం ఆసుపత్రిని పట్టించుకోండి

- రోగులకు బేసిక్ మందులు ఇవ్వలేని పరిస్థితి
- జిల్లా మంత్రులు ఆసుపత్రిని సందర్శించి సమస్యలు తెలుసుకోవాలి
- డాక్టర్లకు నర్సులకు చేతులెత్తి మొక్కిన తప్పులేదు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**వరంగల్ ఈస్ట్, నవంబర్ 08 (జనం సాక్షి) :** ఉత్తర తెలంగాణ లోనే పెద్ద ఆసుపత్రి అయిన వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిని పట్టించుకోవాలని రోగులకు మెరుగైన సేవలు అందించాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుట్ల కవిత అన్నారు. శనివారం ఆమె వరంగల్లోని ఎంజిఎం హాస్పిటల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అత్యవసర విభాగం తో పాటు ల్యాబ్లు ఇతర వార్డులను పరిశీలించారు. అక్కడ రోగులతో మాట్లాడారు. ఆసుపత్రి పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో కవిత మాట్లాడుతూ వరంగల్లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మధ్యలోనే ఆగిపోయింది అన్నారు. దీంతో ఎంజిఎం మీద ఒత్తిడి పెరిగిందని అన్నారు. ప్రజా పాలన పేరుతో వచ్చిన ప్రభుత్వాలు ఆసుపత్రిలో కనీస మెయింటినెన్స్ చార్జీలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. సూది ఉంటే దూది లేదు దూది ఉంటే సూది లేదు అన్న చందంగా ఎంజీఎ ఆసుపత్రి నడుస్తుందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మంత్రులు ఎంజీఎం ఆసుపత్రి తోపాటు సికెఎం ప్రసూతి ఆసుపత్రినిసందర్శించి అక్కడి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని కవిత కోరారు. ఆస్పత్రిలో ల్యాబ్ టెస్టులు చేద్దామంటే కావాల్సిన కెమికల్స్ లేని పరిస్థితి ఉందని దీంతో పేషెంట్లు ప్రైవేటు ల్యాబ్లను ఆశ్రయించాల్సి వస్తుంది అన్నారు. ఇది టిఆర్ఎస్ హయాంలోనైనా కాంగ్రెస్ హయాంలోనైన జరిగినా తప్పు తప్పే అన్నారు. రాజకీయాలు ఏమైనా ఉంటే అవి చివరి సంవత్సరంలో చేసుకుందామన్నారు. ఐ సి యు లో బెడ్ ఇద్దరు ఉన్నారని ఇది ఇబ్బందికరమైన పరిస్థితి అన్నారు. డాక్టర్లకు నర్సులకు చేతులెత్తి మొక్కిన తప్పు లేదన్నారు. వారు సాయ శక్తుల సేవలందిస్తున్నట్లు చెప్పారు. ఆసుత్రి లో అదనపు బెడ్స్ మంజూరు చేయడం లేదని కవిత అన్నారు. జిల్లా కలెక్టర్ పట్టించుకోవాలని సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇది రాజకీయం కాదని అన్నారు జాగృతి జనం బాటలో భాగంగా సమస్యలపై పోరాటం చేస్తామని కవిత వివరించారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత వెంట జాగృతి నాయకులు పాల్గొన్నారు.

## బిజెపికి ఎల్లవేళలా ప్రవాసుల ఆదరణ

- జూబ్లీహిల్స్ ఎన్నికల్లోనూ అండగా నిలవాలి
- కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్




**హైదరాబాద్, నవంబర్8 (జనంసాక్షి) :** ఇద్దరు సభ్యుల బీజేపీ.. ఇప్పుడు దేశంలోనే ఎక్కువ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీగా నిలవడంలో ప్రవాసీల పాత్ర మరువరానిదని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో స్థిరపడిన ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యాపారులతో కలిసి భారతీయ జనతా పార్టీ ప్రత్యేకంగా ఆత్మీయ సమ్మేళనాన్ని సోమాజిగూడలోని ఓ హోటల్‌లో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలోనూ భారతీయ జనతా పార్టీ జెండా రెపరెపలాడించడంలో ప్రవాసీలు అత్యంత కీలక పాత్ర పోషించారన్నారు. ఎన్నో ఉద్యమాల తరువాత తెలంగాణ పుట్టిందన్న ఆయన పదేళ్ల పాటు కుటుంబ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందన్నారు. అప్పుడు బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ఎంఐఎంతో ఒప్పందాలు చేసుకుని తమ ప్రభుత్వాలను నడిపాయని ఆరోపించారు. నవీన్ యాదవ్ అప్పుడు ఎంఐఎం.. ఇప్పుడు కాంగ్రెస్ తరపున పోటీపడుతున్నాడని, ఈ పార్టీల ఒప్పందం ఎలా ఉందో తేటతెల్లం అవుతుందన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికలు జూబ్లీహిల్స్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. ఘనమైన బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దివాలా తీసిందన్నారు. కాంగ్రెస్ వచ్చాక పరిస్థితులు మరింత దిగజారాయన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కార్ రానుందని, అందుకు జూబ్లీహిల్స్ గెలుపు నాంది కావాలని ఆకాంక్షించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడుతూ దేశం, సమాజం కోసం బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికుల ఆందోళన

- నిలిచిపోయిన వియత్నాం ఎయిర్‌లైన్స్ విమానం

**హైదరాబాద్, నవంబర్8 (జనంసాక్షి) :** శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు శనివారం ఆందోళన చేపట్టారు. వియత్నాం ఎయిర్‌లైన్స్ కు చెందిన వీఎన్-984 విమానం శుక్రవారం రాత్రి శంషాబాద్ నుంచి వియత్నాంకు వెళ్లాల్సి ఉంది. కానీ సాంకేతిక సమస్య తలెత్తడంతో అధికారులు సర్వీసును నిలిపివేశారు. 200 మంది ప్రయాణికులు రాత్రంతా విమానాశ్రయంలోనే ఉండిపోయారు. ఈ క్రమంలో ఎయిర్‌లైన్స్ సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ప్రయాణికులు ఆందోళన చేపట్టారు. మరోవైపు భారీ మరమ్మతుల కారణంగా ఈ విమాన సర్వీసును పూర్తిగా రద్దు చేస్తున్నట్లు శనివారం ఉదయం 11 గంటలకు అధికారులు ప్రకటించారు. రీషెడ్యూల్ చేసిన విమానంలో ప్రయాణికులను పంపిస్తామని, అలా వెళ్లడానికి ఇష్టం లేని



ప్రయాణికులకు పూర్తిస్థాయిలో టికెట్ డబ్బులు రీఫండ్ చేస్తామని హామీ ఇచ్చారు. కౌలాలంపూర్ వెళ్లాల్సిన విమానంలోనూ సాంకేతిక సమస్య ఏర్పడింది. దీంతో నిర్దేశించిన సమయం కంటే 6 గంటల ఆలస్యంగా శంషాబాద్ విమానాశ్రయం నుంచి బయలుదేరింది. ఢిల్లీలో తలెత్తిన ఏటీసీ సాంకేతిక సమస్య వల్ల ఢిల్లీ, ముంబయి, శివమొగ్గ విమానాలు రద్దయ్యాయి. గోవా వెళ్లాల్సిన విమానం ఆలస్యంగా బయలుదేరింది.

## మహారాష్ట్రలో భారీ కుంభకోణం!?

మంత్రి ప్రతాప్ సర్‌నాయక్‌పై ప్రతిపక్షాల ఆరోపణలు

**భయాందర్, నవంబర్8 (జనంసాక్షి) :** మహారాష్ట్రలో రాష్ట్ర మంత్రి ప్రతాప్ సర్‌నాయక్ రూ. 200 కోట్ల విలువైన భూమిని రూ. 3 కోట్లకే దక్కించుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ కుమారుడు పార్థ్ పవార్ భూకుంభకోణం కేసు ఇప్పటికే రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతుండగా, తాజాగా రాష్ట్ర మంత్రిపై వచ్చిన ఆరోపణలు సంచలనంగా మారాయి. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు విజయ్ వడెట్టివార్ విలేకరులతో మాట్లాడుతూ, ప్రతాప్ సర్‌నాయక్ మీరా భయాందర్‌లో దాదాపు రూ. 200 కోట్ల విలువైన నాలుగు ఎకరాల భూమిని రూ. 3 కోట్లకే కొనుగోలు చేశారని ఆరోపించారు. ఆ స్థలంలోనే ఆయన ఓ విద్యా సంస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఆరోపణలపై మహారాష్ట్ర రెవెన్యూమంత్రి చంద్రశేఖర్ బవాంకులే స్పందించారు. ఈ విషయం గురించి తాను కూడా విన్నానని, కానీ దీనిపై ఎవరి దగ్గరి నుంచి ఫిర్యాదులు అందలేదని తెలిపారు. ప్రతిపక్షాలు తమకు ఫిర్యాదు చేయడం మానేసి, మీడియా ముందుకు వచ్చి ఆరోపణలు చేసేందుకే సమయం కేటాయిస్తున్నాయని విమర్శించారు. ఈ భూమికి సంబంధించి ఏదైనా ఫిర్యాదు అందితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, రూ. 18,000 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని అజిత్ పవార్ కుమారుడు పార్థ్ పవార్‌కు చెందిన సంస్థకు రూ. 300 కోట్లకే విక్రయించినట్లు కాంగ్రెస్ ఆరోపించింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపై దర్యాప్తునకు ఒక బృందాన్ని ఏర్పాటు చేసింది. దోషులుగా తేలిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో మంత్రిపై కూడా ఆరోపణలు రావడం గమనార్హం.



## బ్రెజిల్‌లో సుడిగాలుల బీభత్సం.. ఐదుగురు మృతి

**బ్రసిల్లా, నవంబర్ 8 (జనంసాక్షి) :** దక్షిణ బ్రెజిల్‌లోని ఒక పట్టణంలో కొన్ని ప్రాంతాలను సుడిగాలి తుడిచి పెట్టింది. దీంతో ఐదుగురు మృతి చెందారు. 130 మందికి గాయాలయ్యాయని అధికారులు తెలిపారు. పరానా రాష్ట్రంలోని రియో బోనిటో డో ఇగువాకు అనే మునిసిపాలిటీలో సంభవించిన సుడిగాలి వల్ల కార్లు బోల్తాపడ్డాయి. ఇళ్లు దెబ్బతిన్నాయి అని స్థానిక వాతావరణ శాఖ తెలిపింది. ఈ సుడిగాలికి ఐదుగురు మృతి చెందినట్లు నిర్ధారించినట్లు పరానా పౌర రక్షణ శాఖ ఓ ప్రకటనలో నివేదించింది. ఈ ఘటనలో 30 మందికి తీవ్రగాయాలయ్యాయని, వంద మందికి మాత్రం స్వల్పగాయాలయ్యాయని స్థానిక రెస్క్యూ ఏజెన్సీ తెలిపింది. 14 వేల జనాభా కలిగిన రియో బోనిటో డో ఇగువాకులో గంటకు 180 నుండి 250 కిలోమీటర్ల వేగంతో వీచినట్లు పరానా పర్యావరణ వాతావరణ శాఖ తెలిపింది. ఈ విపరీతమైన గాలుల వల్ల చెట్లు కూలిపోయాయి. రాతి భవనాలకు కూడా నష్ట వాటిల్లందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ ఘటనపై పరానా గవర్నర్ రతినో జూనియర్ స్పందించారు. భద్రతా బలగాలు అప్రమత్తమై ఈ తీవ్ర తుఫానుల బారినపడిన నగరాలను పర్యవేక్షిస్తున్నాయని ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో తెలిపారు. పరానాతో పాటు దక్షిణ రాష్ట్రాలైన శాంటా కాటరినా, రియో గ్రాండేడో సుల్‌లకు కూడా తుఫానులు సంభవించవచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది.

## నోబెల్ శాస్త్రవేత్త జేమ్స్ డి వాట్సన్ కన్నుమూత

వృద్ధాప్య సమస్యలతో మరణించినట్లు ప్రకటన



**న్యూయార్క్, నవంబర్8 (జనంసాక్షి) :** జీవం ఉనికికి కారణమైన జన్యు పదార్థం డీఎన్ఏ నిర్మాణాన్ని కనుగొన్న అమెరికన్ శాస్త్రవేత్త జేమ్స్ డీ వాట్సన్ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. వృద్ధాప్య సంబంధిత సమస్యలతో 97 వయసులో కన్నుమూశారు. న్యూయార్క్‌లోని కోల్డ్ స్ప్రింగ్ హార్బర్ లేబొరేటరీ ఈ విషయాన్ని ధ్రువీకరించింది మెలికలు తిరిగిన నిచ్చెన ఆకారంలో ఉన్న డీఎన్ఏ నిర్మాణాన్ని డబుల్ హెలికల్ స్ట్రక్చర్ అని పిలుస్తారు. ఈ అమరికను కనుగొన్నందుకు బ్రిటన్ శాస్త్రవేత్త ఫ్రాంసిస్ క్రిక్, మారిస్ విల్కిన్స్‌లతో కలిసి జేమ్స్ డీ వాట్సాన్ 1962లో వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందారు. డీఎన్ఏకు సంబంధించి రొసాలిండ్ ఫ్రాంక్లిన్, మారిస్ విల్కిన్స్ రూపొందించిన ఎక్స్ రే చిత్రాల ఆధారంగా వాట్సాన్, క్రిక్‌లు 1953లో డబుల్ హెలికల్ స్ట్రక్చర్‌ను వివరించారు. అయితే, 1958లోనే రోసాలిండ్ ఫ్రాంక్లిన్ కన్నుమూయడంతో ఆమెకు నోబెల్ బహుమతి దక్కలేదు. జేమ్స్ డీ వాట్సన్ 1928లో చికాగోలో జన్మించారు. యూనివర్సిటీ ఆఫ్ చికాగోలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఆయన ఆ తరువాత ఇండియానా యూనివర్సిటీలో జన్యుశాస్త్రంలో పీహెచ్‌డీ చేశారు. 1951లో కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి చెందిన కావెండిష్ లేబొరేటరీలో చేరారు. అక్కడే ఆయనకు క్రిక్ పరిచయమయ్యారు. ఆ తరువాత ఇద్దరూ కలిసి డీఎన్ఏ అమరిక గురించి తెలుసుకునేందుకు విస్తృత పరిశోధనలు చేశారు. చివరకు జీవం గురించి కీలక రహస్యాన్ని ఛేదించారు. మానవ జన్యుక్రమాన్ని తెలుసుకునేందుకు ప్రారంభించిన హ్యూమన్ జీనోమ్ ప్రాజెక్టుకు జేమ్స్ 1990లో నేతృత్వం వహించారు. అయితే ప్రభుత్వ విధానాలతో విభేదించి కొంత కాలానికే తప్పుకున్నారు. జేమ్స్ తీరు కొన్ని సార్లు వివాదాలకూ దారి తీసింది. 2007లో ఓ పత్రికా ఇంటర్వ్యూలో ఆయన కామెంట్స్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ఆఫ్రికా జాతీయులతో పోలిస్తే శ్వేతజాతీయుల మేధోసామర్థ్యం ఎక్కువని కామెంట్ చేయడంపై కలకలం రేగింది. ఇక వాట్సన్, క్రిక్‌ల ఆవిష్కరణ జీవశాస్త్రంలో అనేక మార్పులను తెచ్చింది. జెనెటిక్ ఇంజినీరింగ్, జీన్ థెరపీ, బయోటెక్నాలజీ వంటి ఆధునిక శాస్త్రాలకు పురుడు పోసింది. డీఎన్ఏ ఆవిష్కరణకు సంబంధించి తన అనుభవాలను వివరిస్తూ వాట్సన్ 1968లో ది డబుల్ హెలిక్స్ అనే పుస్తకాన్ని కూడా రాశారు.

## నర్స్ పాపానికి 10మంది పేషెంట్లు ఔట్

**బెర్లిన్, నవంబర్8 (జనంసాక్షి) :** రోగులకు సేవ చేసి వారి ప్రాణాలు కాపాడాల్సిన ఓ నర్స్ దారుణానికి ఒడిగట్టింది. ఏకంగా 10 మంది పేషెంట్లను చంపేసింది. మరో 27 మందిని చంపడానికి ప్రయత్నించింది. చివరకు పాపం పండి జైలు పాలైంది. తాజాగా, నర్సు కేసుపై విచారణ జరిపిన కోర్టు ఆమెను దోషిగా తేల్చింది. జీవిత ఖైదు విధించింది. ఈ సంఘటన జర్మనీలో చోటుచేసుకుంది. ఆ పూర్తి వివరాల్లోకి వెళితే.. జర్మనీలోని ఆచెన్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ స్థానికంగా ఉండే ఆస్పత్రిలో నర్సుగా పని చేసేది. ఆమెకు తరచుగా నైట్ డ్యూటీలు పడుతూ ఉండేవి. ఆస్పత్రిలో పేషెంట్లు ఎక్కువగా ఉండటంతో పని చేయటం ఆమెకు ఇబ్బందిగా అనిపించింది. దీంతో ఓ దారుణమైన నిర్ణయం తీసుకుంది. వృద్ధ పేషెంట్లకు ఇంజెక్షన్లు ఇచ్చి చంపేసింది.



2023 డిసెంబర్ నుంచి మే 2024 మధ్య కాలంలో 10 మంది పేషెంట్లను చంపేసింది. మరో 27 మందిని చంపటానికి ప్రయత్నించి విఫలమైంది. ఆమె నైట్ డ్యూటీలో ఉన్నప్పుడే ఎక్కువ మంది చనిపోతుండటంతో ఆస్పత్రి ఉన్నతాధికారులకు అనుమానం వచ్చి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల దర్యాప్తులో అసలు విషయం బయటపడింది. ఆమెను అరెస్ట్ చేశారు. అప్పటినుంచి కోర్టు ప్రొసీడింగ్స్ జరుగుతున్నాయి. బుధవారం ఆచెన్ కోర్టు ఈ కేసుపై విచారణ జరిపి తుది తీర్పు వెలువరించింది. ఆమెను దోషిగా తేల్చి, జీవిత ఖైదు విధించింది. దీనిపై కోర్టుకు సంబంధించిన అధికార ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ.. ఆమె 15 సంవత్సరాలకే విడుదల అయ్యే అవకాశం ఉంది. ఈ తీర్పుపై పైకోర్టును ఆశ్రయించవచ్చని తెలిపారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370